Published by Telangana

TS-25-0034017

# సత్యమేవ జయతే

తెలుగు దినపత్రిక

- ధర్మం నిలబడాలి, సత్యం గెలవాలి, సత్యం మాత్రమే గెలవాలి జైహింద్

సంపుటి : 01 సంచిక : 101 ప్రచురణ : తెలంగాణ, ఎడిటర్ : జె. భాస్కర్ బుధవారం 16-4-2025 పేజీలు :12 వెల : 2/-

**విలేకరులు కావలెను**

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా "సత్యమేవ జయతే" తెలుగు దినపత్రికలో బ్యూరో మండలాల రిపోర్టర్గా పనిచేయుటకు జిల్లాల నియోజకవర్గ స్థాయిలో ఉత్సవంతులు అయిన యువతి యువకులు కావలెను కొత్త వారికి మరియు అనుభవం ఉన్నవారికి అవకాశం ఇవ్వబడును. సంప్రదించవలసిన

ఫోన్ నెంబర్ : 9398191920.

# భూ భారతి మహా అద్భుతం



- సీఎల్పీ భేటీలో రేవంత్ రెడ్డి
- ప్రజా ప్రభుత్వంలోని పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోతుంది
- బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు
- తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరిబిక్కిరి
- ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకం కావాలి
- గ్రామాల్లో విస్తృతంగా పర్యటించాలి

**హైదరాబాద్ :**ప్రజా ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని, మనం తీసుకున్న గొప్ప నిర్ణయాలను ప్రజలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌లోని ఓ ప్రైవేటు హోటల్‌లో నేడు జరిగిన సీఎల్పీ భేటీలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. ఎన్నో ఏళ్లుగా పరిష్కారం కాని సమస్యలకు మన ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూపిందన్నారు. భూ భారతి ఓ మహాద్భుతమని కొనియాడారు. సన్నబియ్యం పథకం ఒక అద్భుతమైందన్నారు. ఆనాడు 2 కిలో బియ్యంలా ఇప్పుడు సన్నబియ్యం పథకం శాశ్వతంగా గుర్తుండిపోతుందన్నారు. మనం ఎంత మంచి చేసినా.. ప్రజల్లోకి తీసుకెళ్లకపోతే ప్రయోజనం ఉండదని, మళ్లీ గెలవాలంటే ఇప్పటి నుంచే ప్రజల్లోకి వెళ్లాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు.నిన్న మొన్నటి దాకా కేంద్ర మంత్రులు బండి సంజయ్, కిషన్ రెడ్డి మనపై విమర్శలు చేశారని, ఇప్పుడు ఏకంగా ప్రధాని మోదీనే రంగంలోకి దిగారని విమర్శించారు. తెలంగాణ పథకాలతో ప్రధాని మోదీ ఉక్కిరి, బిక్కిరి అవుతున్నారన్నారు. వర్గీకరణ మోదీకి గుదిబండగా మారిందన్నారు. కులగణన మోదీకి మరణశాసనం రాయబోతోందని, దేశంలో తెలంగాణ మోడల్ పై చర్చ జరుగుతోందన్నారు. అందుకే తెలంగాణలో కాంగ్రెస్‌ను ఇబ్బంది పెట్టాలనే బీజేపీ, బీఆరెస్ ఒక్కటయ్యాయని చెప్పారు. సన్న బియ్యం బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఎందుకు ఇవ్వడం లేదో చెప్పాలన్నారు. సన్న బియ్యం మన పథకం.. మన పేటెంట్, మన బ్రాండ్ అని సీఎం స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భూభారతి ని రైతులకు చేరువ అయ్యేలా చూడాలన్నారు. దీనిపై రైతులకు అవగాహన కల్పించాలని సూచించారు. దేశంలోనే ఇందిరమ్మ ఇండ్లు పథకం ఆదర్శంగా నిలిచిందన్నారు. క్షేత్ర స్థాయిలో నిజమైన లబ్ది దారులకు ఇందిరమ్మ ఇండ్లు అందాలన్నారు. దీన్ని క్షేత్రస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు.

సీఎం మాట్లాడుతూ కులగణన ద్వారా వందేళ్ల సమస్యను శాశ్వతంగా పకడ్బందీగా పరిష్కరించామన్నారు. విద్యా, ఉద్యోగ, రాజకీయాల్లో బలహీన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలని బిల్లులు తీసుకొచ్చామని, ఇది మన పారదర్శక పాలనకు నిదర్శనమని అన్నారు. జటిలమైన ఎస్సీ ఉపకులాల వర్గీకరణ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపామని, అందుకే వర్గీకరణ జరిగే వరకు ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ ఇవ్వలేదని గుర్తు చేశారు.ప్రతి ఎమ్మెల్యే ప్రజలతో మమేకమవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. రేపటి నుంచి జూన్ 2 వరకు ఎమ్మెల్యేలు నియోజకవర్గంలో ప్రతీ గ్రామం పర్యటించేలా కార్యాచరణ రూపొందించుకోవాలన్నారు. తాను కూడా మే 1 నుంచి జూన్ 2 వరకు ప్రజలతో మమేకం అవడానికే సమయం కేటాయిస్తానని చెప్పారు. హెచ్ సీ యూ భూములపై ప్రతిపక్షం ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్ తో ఒక అబద్ధపు ప్రచారం చేసిందన్నారు. ఈ ప్రచారాన్ని ప్రధాని మోదీ కూడా నమ్మి బుల్డోజర్లు పంపిస్తున్నారని మాట్లాడుతున్నారని, బీజేపీ, బీఆరెస్ కలిసి ప్రజా ప్రభుత్వంపై విష ప్రచారం చేస్తున్నాయన్నారు. పార్టీ, ప్రభుత్వం ప్రతిష్ఠ పెరిగితేనే భవిష్యత్ ఉంటుందన్నారు. ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి ఇవ్వాలని సీఎల్పీ నిర్ణయించినట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. శంషాబాద్ లోని నోవాటెల్

మిగతా 2లో



## రాహుల్ , సోనియా గాంధీపై

# ఈడీ ఛార్జిషీట్

- మనీలాండరింగ్ కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ
- కాంగ్రెస్ పార్టీ ఓవర్సీస్ యూనిట్ చీఫ్ శామ్ పిట్రోడా పేరును కూడా చేర్చిన ఈడీ
- ఢిల్లీ రౌస్ అవెన్యూ కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేసిన ఈడీ

నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసులో కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీ, సోనియా గాంధీ, కాంగ్రెస్ ఓవర్సీస్ చీఫ్ సామ్ పిట్రోడాపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేటి ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో ప్రాసిక్యూషన్ చార్జిషీట్ దాఖలు చేసింది. గాంధీ కుటుంబంపై తొలి ఛార్జ్‌షీట్ దాఖలైంది. సుమన్ దూబే, ఇతరుల పేర్లు ఛార్జ్ షీట్‌లో చేర్చారు. ఈడీ ఫిర్యాదుపై ఈ నెల 25న రౌస్ అవెన్యూ కోర్టులో విచారణ జరుగనున్నది. ఇప్పటికే నేషనల్ హెరాల్డ్ ఆస్తుల జప్తునకు ఈడీ నోటీసులు జారీ చేసింది. ఈ కేసులో, ఈడి ఇప్పటికే రూ.64 కోట్లకు పైగా ఆస్తులను జప్తు చేసింది. రౌస్ అవెన్యూ కోర్టులో దాఖలు చేసిన చార్జిషీట్ పై కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జైరాం రమేష్ స్పందిస్తూ, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మరికొందరిపై చార్జిషీట్ దాఖలు చేయడం ప్రధానమంత్రి, హోంమంత్రి ప్రతీకార, బెదిరింపు రాజకీయాలకు ఒక ఉదాహరణ అని అన్నారు.నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు ఏమిటి?నేషనల్ హెరాల్డ్ మనీలాండరింగ్ కేసు ఇండియన్ లిమిటెడ్, అసోసియేటెడ్ జర్నల్స్ లిమిటెడ్ నేషనల్ హెరాల్డ్

మిగతా 2లో



## ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు చంద్రబాబు కేబినేట్ ఓకే

వెలగపూడి : ఎస్సీ వర్గీకరణ ముసాయిదా ఆర్డినెన్స్కుఏపి మంత్రి మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.617 కోట్లతో అసెంబ్లీ, రూ.786 కోట్లతో హైకోర్టు భవన నిర్మాణాలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. నిర్మాణ పనులను ఎల్1 బిడ్డర్కు అప్పగించాలని నిర్ణయించింది. స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థల ఏర్పాటును ఆమోదించింది. పట్టణ ప్రాంతాల్లో వరద నిర్వహణకు ప్రత్యేక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది.

ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన నేడు నిర్వహించిన ఏపీ కేబినెట్ భేటిలో మొత్తం 24 అంశాలపై మంత్రులు చర్చించారు.. వాటిలో కొన్నింటికి ఆమోద ముద్ర లభించగా, మరికొన్నింటిపై మరోసారి చర్చించాలని నిర్ణయించారు. జాతీయ ఎస్సీ కమిషన్ నుంచి వచ్చిన ఎస్సీ వర్గీకరణ నివేదికపై మంత్రివర్గంలో కీలక చర్చ జరిపారు. రాజీవ్ రంజన్ మిశ్రా కమిషన్ నివేదికను శాసనసభలో ఆమోదించి జాతీయ ఎస్సీ కమిషన్‌కు రాష్ట్ర ప్రభుత్వం నివేదించింది. జాతీయ ఎస్సీ కమిషన్ పరిశీలన తర్వాత తిరిగి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక వచ్చింది. దీనిని సూత్రప్రాయంగా ఆమోదించింది కేబినేట్. ఇక దీనిపై ఆర్డినెన్స్ జారీ చేయాలని కేబినేట్ నిర్ణయం తీసుకుంది. అలాగే మంత్రి వర్గం సీఆర్డీఏ 46 ఆథారిటీ నిర్ణయాలకు ఆమోదం తెలిపింది. అసెంబ్లీ, హైకోర్టు శాశ్వత భవనాల టెండర్లకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థలకు లెటర్ ఆఫ్ యాక్సెప్టెన్స్ ఇచ్చేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ. 617 కోట్లతో అసెంబ్లీ బేస్ మెంట్ ం జీ ం 3 ం వ్యూయింగ్ ప్లాట్ ఫాంలు ం పనోరమిక్ వ్యూ (బిల్టప్ ఏరియా 11.22 లక్షల చదరపు అడుగులు,ఎత్తు 250 మీటర్లు) అసెంబ్లీ నిర్మాణానికి టెండర్లలో ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ

మిగతా 2లో

## కేసీఆర్ మంచివారు... నేను రౌడీ టైప్: ఎమ్మెల్సీ కవిత



బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను ఎవరైనా బెదిరింపులకు గురి చేస్తే సహించేది లేదని, వారి పేర్లను 'పింక్ బుక్'లో రాసి పెడతామని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత తీవ్ర స్వరంతో హెచ్చరించారు. కామారెడ్డి జిల్లా బాన్సువాడలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొందరు కాంగ్రెస్ నేతల తీరుపై ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు.పార్టీ 24వ వార్షికోత్సవ వేడుకల సన్నాహాల్లో భాగంగా

మిగతా 2లో

## జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరణ



- సీఎం ఒమర్ అబ్దుల్లా ఆశాభావం
- అందుకు సమయం ఆసన్నమైంది

2లో

## ఢిల్లీ, ముంబై రెడ్ జోన్‌లో ఉన్నాయి...

- ఢిల్లీలో మూడ్రోజులు ఉంటే జబ్బు ఖాయం: గడ్కరీ
- పరిస్థితి ఇలాగే ఉంటే ప్రజల ఆయుర్దాయం తగ్గుతుందన్న గడ్కరీ
- పజలు శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని సూచన



2



## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

- నోవాటెల్‌లో సీఎం ఎక్కిన లిఫ్ట్ లో స్వల్ప అంతరాయం
- 8 మంది ఎక్కాల్సిన లిఫ్ట్ లో 13 మంది ఎక్కడంతో మొరాయింపు

2లో

## వడదెబ్బతో మరణిస్తే రూ.4లక్షలు



2

# భూ భారతి మహా అద్భుతం

హోటల్ లో సిఎం రేవంత్ అధ్యక్షతన సిఎల్పీ సమావేశం జరిగింది. ఈ భేటీలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించారు. కాంగ్రెస్ పార్టీకి చెందిన ప్రతీ ఎమ్మెల్యే తన జీతం నుండి రూ.25 వేలు పార్టీకి విరాళంగా ఇవ్వాలని చెప్పారు. పార్టీని బ్లాక్ మెయిల్ చేస్తా అంటే కుదరదని, భయపడే పరిస్థితిలో పార్టీ లేదని సిఎం హెచ్చరించారు. అద్దంకి దయాకర్ లాగా ఓపికతో ఉండాలని.. దయాకర్ ఓపికగా ఉన్నాడు కాబట్టి.. ఎమ్మెల్సీ అయ్యాడని సీఎం అన్నారు.రెండోసారి ప్రభుత్వాన్ని తీసుకురావడమే మన టార్గెట్ అని చెప్పారు. సన్నబియ్యంపై ప్రభుత్వానికి మంచి పేరు వచ్చిందని.. దాన్ని పక్కదారి పట్టించడానికి బీఆర్ఎస్, బీజేపీ కుట్రలు చేస్తోందని%ా% ఆ పార్టీల కుట్రలను తిప్పి కొట్టాలని సూచించారు. త్వరలోనే ఎమ్మెల్యేలకు వ్యక్తిగతంగా అపాయింట్‌మెంట్లు ఉంటాయిన.. రెండోసారి గెలవడానికి మీ నియోజకవర్గాల్లో ప్రభావితం చేసే పనులను తీసుకురండని.. దగ్గరుండి తానే చేయిస్తానని సీఎం రేవంత్ రెడ్డి చెప్పారు. పార్టీ గీత దాటితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యేలకు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హెచ్చరించారు. పార్టీకి ఇబ్బంది కలిగిస్తే నేతలు ఇబ్బందులు ఎదుర్కొంటారని సిఎం తెలిపారు. ఆయన సిఎల్పీ సమావేశంలో మాట్లాడుతూ..పార్టీకి వ్యతిరేకంగా మాట్లాడితే లాభం కంటే నష్టమే ఎక్కువని తెలియజేశారు. మంత్రి పదవి కోరే వాళ్లు మాట్లాడితే వారికే నష్టం అని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడొద్దు అని సూచించారు.అధిష్టానం నిర్ణయమే ఫైనల్ అని అన్నారు. మంత్రివర్గ విస్తరణపై ఎవరేం మాట్లాడినా ఉపయోగం లేదని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు.

## రాహుల్ , సోనియా గాంధీపై

# ఈడీ చార్జిషీట్

వార్తాపత్రిక మధ్య లావాదేవీలకు సంబంధించినది. కాంగ్రెస్ సీనియర్ నాయకులు పార్టీ నిధులను దుర్వినియోగం చేశారని, %ూజీా% ఆస్తులను వారి ప్రైవేట్ నియంత్రణలో ఉన్న కంపెనీ 'యంగ్ ఇండియన్'కు బదిలీ చేశారని ఆరోపణలు ఉన్నాయి. పార్టీ నిధులను వ్యక్తిగత ప్రయోజనాల కోసం చట్టవిరుద్ధంగా ఉపయోగించారని ఈడి ఆరోపించింది.
ఈనెల 21న తెలంగాణ ఇంటర్ ఫలితాలు..?యంగ్ ఇండియన్‌లో కాంగ్రెస్ నాయకులు సోనియా గాంధీ, రాహుల్ గాంధీలకు 76 శాతం వాటా ఉందని దర్యాప్తులో తేలింది. నేషనల్ హెరాల్డ్ వార్తాపత్రికను 1938లో దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ, స్వాతంత్ర్య సమరయోధులు స్థాపించారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో బ్రిటిష్ ప్రభుత్వ అణచివేత విధానాలకు వ్యతిరేకంగా మాట్లాడటానికి ఈ వార్తాపత్రిక ఒక ప్రధాన వేదికగా నిలిచింది.

## సీఎం రేవంత్ రెడ్డికి తప్పిన ప్రమాదం

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రమాదం తప్పింది. హైదరాబాద్ నోవాటెల్‌లో సీఎం ఎక్కిన లిఫ్ట్ లో స్వల్ప అంతరాయం ఏర్పడింది. ఎనిమిది మంది ఎక్కాల్సిన లిఫ్ట్ లో 13 మంది ఎక్కడంతో మొరాయించింది. ఓవర్ వెయిట్ కారణంగా ఉండాల్సిన ఎత్తుకంటే లిఫ్ట్ కిందికి దిగింది.
దీంతో అధికారులు ఆందోళనకు గురయ్యారు. అటు హోటల్ సిబ్బంది, అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే లిఫ్ట్ ఓపెన్ చేసి సీఎం రేవంత్‌ను సురక్షితంగా బయటకు తీసుకువచ్చారు.
అనంతరం సీఎంను అధికారులు వేరే లిఫ్ట్ లో పంపారు. త్రుటిలో ముఖ్యమంత్రికి ప్రమాదం తప్పడంతో అక్కడ ఉన్న నేతలు, అధికారులు ఊపిరిపీల్చుకున్నారు. ఈ సంఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## వడదెబ్బతో మరణిస్తే రూ.4లక్షలు

వడదెబ్బ కారణంగా ప్రాణాలు కోల్పోతున్న సంఘటనల నేపథ్యంలో ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. వడదెబ్బను రాష్ట్ర విపత్తుగా పరిగణిస్తూ, మరణించిన వారి కుటుంబాలకు రూ. 4 లక్షల ఎక్స్‌గ్రేషియాను చెల్లించనున్నట్లు ప్రకటించింది. గతంలో వడదెబ్బతో మృతి చెందిన వారి కుటుంబాలకు రూ.50 వేల ఎక్స్‌గ్రేషియాను మాత్రమే అందించేవారు. అయితే, ఇప్పుడు రాష్ట్ర విపత్తు సహాయ నిధి కింద ఆ మొత్తాన్ని రూ.50 వేల నుంచి రూ.4 లక్షలకు పెంచుతూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఎండల తీవ్రత మరింత పెరిగే అవకాశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని సూచించింది.
వడగాల్పుల ప్రభావం నుంచి రక్షించుకోవడానికి స్థానిక అధికారులు జారీ చేసే ఆరోగ్య సూచనలను ఖచ్చితంగా పాటించాలని ప్రభుత్వం విజ్ఞప్తి చేసింది. ఎండలో ఎక్కువ సమయం గడపకుండా, తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ప్రభుత్వం కోరింది. వడదెబ్బ ప్రభావం గురించి ప్రజల్లో అవగాహన పెంచడానికి, సంబంధిత ఆరోగ్య శాఖలు, విపత్తు నిర్వహణ సంస్థలు ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టనున్నాయి. గ్రామ స్థాయి నుంచి నగరాల వరకు ఈ అవగాహన చర్యలు కొనసాగనున్నాయి. ఈ చర్యల ద్వారా ఎండల కారణంగా ప్రాణ నష్టాన్ని నివారించడమే కాక, ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడం లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.ప్రస్తుతం రోజురోజుకు ఉష్ణోగ్రతలు క్రమంగా పెరుగుతున్నాయి. ఉదయం 11 నుంచి 5 గంటల వరకు వేడిగాల్పులు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. జిల్లాల్లో పనిచేసే కార్మికులను రక్షించడానికి ప్రస్తుతం ప్రభుత్వ చర్యలు చేపట్టింది. అందులో భాగంగా వడగాల్పులను ప్రభుత్వం విపత్తుగా ప్రకటించింది. వడగాల్పుల మరణాలపై జాతీయ స్థాయిలో నష్టపరిహారం చెల్లించే పాలసీ లేదు. కొన్ని రాష్ట్రాలు మాత్రమే పరిహారం చెల్లిస్తున్నాయి. ప్రస్తుతం తెలంగాణ కూడా ఆ జాబితాలో చేరిపోయింది.జాతీయ విపత్తుల నిర్వహణ చట్టం- 2005 కింద వడదెబ్బను ప్రకృతి విపత్తుగా కేంద్రం గుర్తించకపోవడం గమనార్హం. ఒక వ్యక్తి వడ దెబ్బతో చనిపోయారో లేదో తెలుసుకునేందుకు డాక్టర్లు పోస్టుమార్టం చేస్తారు. ఆ తరువాత పీహెచ్‌సీ డాక్టర్, ఎమ్మార్వో, ఎస్ఐలతో కూడిన కమిటీ ధ్రువీకరించాల్సి ఉంటుంది. అప్పుడు మాత్రమే ప్రభుత్వం నుంచి పరిహారం అందుతుంది. పోస్ట్‌మార్టం చేయకుంటే నష్ట పరిహారం అందదు.

# ఎస్సీ వర్గీకరణ ముసాయిదాకు

# చంద్రబాబు కేబినేట్ ఓకే

%ూాూ%) ఇవ్వాలని కేబినేట్ నిర్ణయించింది.. రూ.786 కోట్లతో హైకోర్టు బేస్ మెంట్ ం జీ ం 7 అంతస్తుల్లో నిర్మాణం, బిల్డప్ ఏరియా 20.32 లక్షల చదరపు అడుగులు ఎత్తు 55 మీటర్లు%ా% ఎల్‌వన్‌గా నిలిచిన సంస్థకు ఎల్ఓఏ ఇచ్చేందుకు ఓకే చెప్పింది. అలాగే పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్పైపీబీ) 5వ సమావేశం నిర్ణయాలను ఆమోదించింది. రూ. 30, 667 కోట్ల పెట్టుబడులతో 16 సంస్థల ఏర్పాటుకు ఇటీవల ఎస్ఐపీబీలో నిర్ణయం తీసుకుంది. వీటి ద్వారా 32,133 ఉద్యోగాలు వస్తాయని ప్రభుత్వం అంచనా వేసింది. ఈ నిర్ణయానికి జెండా ఊపింది చంద్రబాబు కేబినేట్. శ్రీకాకుళం, విజయనగరం, తూర్పుగోదావరి, గుంటూరు , చిత్తూరు, కడప, అనంతపురం ఉమ్మడి జిల్లాలో సీనరేజీ ఫీజు వసూలు కాంట్రాక్టు గడువు పెంచే ప్రతిపాదనకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. విశాఖ ఐటీ హిల్స్‌లో టీసీఎస్‌కు 21.66 ఎకరాల భూమిని రూ. 99 పైసలకు లీజు ఇచ్చేందుకు కేబినేట్ సూత్రప్రాయంగా ఓకే అంది. టీసీఎస్ ఏర్పాటు ద్వారా రూ.1370 కోట్ల రూపాయల మేర పెట్టుబడులు రావటంతో పాటు 12 వేల మందికి ఉపాధి లభిస్తుందని ప్రభుత్వం అంచనా వేసింది. ఉర్సా క్లస్టర్స్ ప్రైవేట్ లిమిటెడ్‌కు విశాఖ ఐటీ హిల్‌లో 3.5 ఎకరాలు, కాపులుప్పాడలో 56 ఎకరాల కేటాయించేందుకు మంత్రివర్గం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.స్టేట్ సెంటర్ ఫర్ క్లైమేట్ ఇన్ సిటీస్ వ్యవస్థ ఏర్పాటుపై కేబినెట్ లో చర్చించారు.. 3 జిల్లాల్లో 199 వ్యవసాయ ఫీడర్ల ఏర్పాటుకు సంబంధించిన డీపీఆర్‌లకు ఆమోదం తెలిపింది. వివిధ ప్రాంతాల్లో సౌర, పవన, గ్రీన్ ఎనర్జీ ప్రాజెక్టుల ఏర్పాటుకు కేబినెట్ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గుంటూరు జిల్లా పత్తిపాడు మండలంలో 100 పడకల ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుకు 6.35 ఎకరాల భూమి కేటాయించనుంది. కుప్పంలో కేంద్రీయ విద్యాలయం ఏర్పాటుకు ప్రభుత్వ భూ మార్పిడికి ఆమోదం తెలిపింది. నెల్లూరు జిల్లా కృష్ణపట్నంలో పారిశ్రామిక పార్క్ ఏర్పాటుకు ఏపీఐఐసీకి భూ కేటాయింపులకు చంద్రబాబు కేబినెట్ ఓకే అంది..

**పవన్ కు అస్వస్థత..**

ఇవాళ ఉదయం 10.30 గంటల ప్రాంతంలో పవన్ మంత్రివర్గ సమావేశానికి వచ్చారు. అయితే, కేబినెట్ భేటీ ప్రారంభానికి ముందే ఆయన అస్వస్థతకు గురయ్యారు.. ఆయన వెన్ను నొప్పితో బాధపడుతున్నట్లు సమాచారం. అక్కడి నుంచి క్యాంపు ఆఫీస్‌కి వెళ్లిపోయారు

# ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయి:గడ్కరీ

కాలుష్యం విషయంలో ఢిల్లీ, ముంబయి రెడ్ జోన్‌లో ఉన్నాయని, దేశ రాజధానిలో మూడు రోజుల ఉంటే అనారోగ్యం పాలవడం ఖాయమని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. పరిస్థితి ఇదేవిధంగా కొనసాగితే దేశ రాజధానిలో నివసించే ప్రజల ఆయుర్దాయం పది సంవత్సరాలు తగ్గుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. ప్రజలు ఇప్పటికైనా శిలాజ ఇంధనాల వాడకాన్ని తగ్గించాలని మంత్రి సూచించారు. రాష్ట్రాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు, ఆర్థిక వ్యవస్థకిచ్చే ప్రాధాన్యాన్ని పర్యావరణానికి కూడా ఇవ్వాలనే అభిప్రాయాన్ని గడ్కరీ వ్యక్తం చేశారు. కాలుష్యానికి పెట్రోల్, డీజిల్ ప్రధాన కారణమని ఆయన అన్నారు. వాహనాల్లో ఉపయోగించే ఇంధనంలో మార్పు అవసరమని కేంద్ర మంత్రి ఉద్ఘాటించారు.భారత్ సుమారు రూ. 22 లక్షల కోట్లు విలువ చేసే శిలాజ ఇంధనాలను దిగుమతి చేసుకుంటున్నదని ఆయన గుర్తు చేశారు. వాటికి ప్రత్యామ్నాయ ఇంధనాలను వినియోగించవలసిన సమయం ఆసన్నమైందని గడ్కరీ అన్నారు. 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ లక్ష్యంగా భారత్ ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు. విద్యుత్, నీరు, కమ్యూనికేషన్ రంగాల్లో ప్రపంచ స్థాయి సదుపాయాలను కల్పించడంపై ప్రభుత్వం దృష్టి సారించిందని ఆయన తెలియజేశారు.

# జమ్మూ కాశ్మీర్‌కు అతి త్వరలో రాష్ట్ర హోదా పునరుద్ధరణ

శ్రీనగర్ : జమ్మూ కాశ్మీర్‌కు రాష్ట్ర ప్రతిపత్తి పునరుద్ధరణ అతి త్వరలో జరుగుతుందని తాను ఆశిస్తున్నట్లు ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా మంగళవారం తెలియజేశారు. పుల్వామా జిల్లాలో ఒక వంతెనను ప్రారంభించిన అనంతరం ఒమర్ అబ్దుల్లా విలేకరులతో మాట్లాడారు. 'తగిన సమయం ఆసన్నమైందని భావిస్తున్నాం, అసెంబ్లీ ఎన్నికల దరిమిలా ఆరు మాసాలు గడిచాయి. (కేంద్ర హోమ్ శాఖ మంత్రి) అమిత్ షా ఇక్కడికి వచ్చారు, ఆయనతో నేను విడిగా భేటీ అయ్యాను, సంతృప్తికరంగా సాగింది%ఒ% జెకెకు త్వరలో రాష్ట్ర హోదా లభిస్తుందని ఇప్పటికీ ఆశిస్తున్నాను' అని ఒమర్ చెప్పారు. వక్ఫ్ సవరణ చట్టంపై చర్చను అధికార పార్టీ అడ్డుకుందన్న ప్రతిపక్షాల ఆరోపణపై సిఎం స్పందిస్తూ, బిల్లును పార్లమెంట్ ఆమోదించినందున వాయిదా తీర్మానాన్ని అనుమతించజాలమని స్పష్టం చేశారు. 'చివరి రోజు స్పీకర్ సర్వ స్పష్టం చేశారు. సభ్యులు వాయిదా తీర్మానాన్ని తీసుకురావడం బహుశా పొరపాటు అయి ఉంటుంది. జెకె ప్రభుత్వ పనులపై చర్చకు మాత్రమే వాయిదా తీర్మానాన్ని తీసుకురావాలి, ప్రభుత్వం స్పందించవలసి ఉంటుంది. వక్ఫ్ బిల్లును మేము తీసుకురానందున ఆ వాయిదా తీర్మానాన్ని ఆమోదించి ఉంటే మేము ఎలా స్పందించి ఉండేవారం చెప్పండి. దానిని కేంద్రం పార్లమెంట్‌లో ఆమోదించింది' అని ఒమర్ పేర్కొన్నారు. అసెంబ్లీలో వేరే నిబంధనల కింద ఒక తీర్మానాన్ని అనుమతించి ఉండవచ్చు. అయితే, అది ఇప్పటికే ఆమోదముద్ర పొందింది. నేషనల్ కాన్ఫరెన్స్ సహా అనేక పార్టీలు సుప్రీం కోర్టును ఆశ్రయించాయి, కోర్టుకు తమ అభిప్రాయాలు నివేదించాయి. ఇప్పుడు ఎస్‌సి ఏమి చెబుతుందో చూస్తాం' అని ఆయన తెలిపారు.

# రాబర్ట్ వాద్రాను ప్రశ్నించిన ఇడి

న్యూఢిల్లీ : హర్యానా భూములకు సంబంధించిన మనీ లాండరింగ్ కేసులో వాణిజ్యవేత్త, లోక్‌సభలోని ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ బావగారు రాబర్ట్ వాద్రాను ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) మంగళవారం ప్రశ్నించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. తనను ఇడి సమన్ చేయడాన్ని 'రాజకీయ కక్షపూరితం'గా వాద్రా ఆక్షేపిస్తూ, ఇంతకుముందు ఇడి ప్రశ్నించినప్పుడు తాను గంటల తరబడి సంస్థ ముందు కూర్చున్నానని, వేలాది పేజీలు పంచుకున్నానని, కానీ ఇప్పటికీ ఆ సంస్థ తనపై కేసులు రేకెత్తిస్తోందని ఆరోపించారు. 56 ఏళ్ల వాద్రా మధ్య ఢిల్లీలో సుజన్ సింగ్ పార్క్ ప్రాంతంలోని తన నివాసం నుంచి రెండు కిలోమీటర్ల దూరంలో ఎపిజె కలామ్ రోడ్‌లోని ఇడి ప్రధాన కార్యాలయానికి నడుస్తూ వెళ్లారు. ఇడి కార్యాలయానికి వెళు తూ దారిలో విలేకరులతో వాద్రా మాట్లాడుతూ, 'ఇది రాజకీయ కక్ష తప్ప వేరేమీ కాదు. మైనారిటీల కోసం నేను మాట్లాడినప్పుడల్లా వారు నన్ను నిలువరించే ప్రయత్నం చేస్తారు, మమ్మల్ని అణగదొక్కుతారు%ఒ% వారు పార్లమెంట్‌లో రాహుల్ (గాంధీ)ని కూడా నిలువరించే ప్రయత్నం చేశారు. ఇది సంస్థలను దుర్వినియోగం చేయడమే, ఇది రాజకీయ కక్షే' అని ఆరోపించారు. 'గతంలో వలె వారికి నేను సహకరిస్తాను' అని వాద్రా చెప్పారు. వాద్రాను మొదట ఈ కేసులో ఈ నెల 8న సమన్ చేసినట్లు, కానీ ఆయన విచారణకు రాకుండా సరికొత్త తేదీని కోరినట్లు ఆ వర్గాలు తెలిపాయి. కేరళ వయనాడ్‌కు ప్రాతినిధ్యం వహిస్తున్న కాంగ్రెస్ ఎంపి ప్రియాంక గాంధీ వాద్రా భర్త అయిన రాబర్ట్ వాద్రాపై దర్యాప్తు హర్యానా శికోహ్‌పూర్‌లోని ఒక భూముల ఒప్పందంతో ముడిపడినది.
దర్యాప్తు 2008 ఫిబ్రవరిలో ఒక భూముల ఒప్పందానికి సంబంధించినది. వాద్రా ఆధ్వర్యంలోని స్కైలైట్ హాస్పిటాలిటీ ప్రైవేట్ లిమిటెడ్ రూ. 7.5 కోట్ల ధరకు ఓంకారేశ్వర్ ప్రాపర్టీస్ సంస్థ నుంచి గురుగ్రామ్‌లోని శికోహ్‌పూర్‌లో 3.5 ఎకరాల స్థలం కొనుగోలుకు సంబంధించినది ఆ ఒప్పందం. ఆ భూమి మార్పు కొన్ని గంటల్లోనే జరిగిందని ఆరోపణ వచ్చింది. హర్యానా పోలీసులు 2018లో ఆ ఒప్పందంపై ఒక కేసు దాఖలు చేశారు. ఇడి మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పిఎంఎల్ఎ) కింద ఆయన వ్యాలిన్ను నమోదు చేస్తుందని అధికార వర్గాలు తెలియజేశాయి. వేరే మనీ లాండరింగ్ కేసులో ఇడి వాద్రాను అనేక సార్లు ప్రశ్నించింది.

# వక్ఫ్ చట్టానికి వ్యతిరేకంగా అల్లర్లకు మమత ప్రేరేపణ

%కొచ్చి : వక్ఫ్ చట్టంపై నిరసనలు వ్యక్తం చేయాలని ప్రజలను కోరుతూ చేసిన వ్యాఖ్యల ద్వారా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమత బెనర్జీ 'హింసాకాండను ప్రేరేపించారని' కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు మంగళవారం ఆరోపించారు. కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు కొచ్చిలో విలేకరుల గోష్ఠిలో మాట్లాడుతూ, పార్లమెంట్ ఆమోదించిన సవరించిన వక్ఫ్ చట్టాన్ని తాను అమలు చేయబోనని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ఎలా ప్రకటిస్తారని ప్రశ్నించారు. 'ఎలా? దానిని తాను అమలు చేయబోనని ఆమె ఎలా అంటారు? ఆమె ఒక రాజ్యాంగ పదవిని నిర్వహిస్తున్నారు, ఆ చట్టాన్ని ఒక రాజ్యాంగ సంస్థ ఆమోదించింది, రాజ్యాంగబద్ధమైన అంశాన్ని తాను అనుసరించబోనని ఆమె ఎలా అంటారు' అని ఆయన నిలదీశారు.
వక్ఫ్ చట్టం పశ్చిమ బెంగాల్‌లో అమలు కాబోదన్న మమతా





బెనర్జీ ప్రకటనకు సంబంధించిన ప్రశ్నలకు రిజిజు అలా స్పందించారు. ఆ రాష్ట్రంలో వక్ఫ్ చట్టానికి సంబంధించిన దౌర్జన్య ఘటనల గురించిన ప్రశ్నలకు సమాధానంగా రిజిజు అందుకు మమతదే బాధ్యత అని నిందించారు. 'నిరసనలు వ్యక్తం చేయవలసిందిగా ప్రజలను కోరడం, పార్లమెంట్ ఆమోదించిన చట్టాన్ని తాను అమలు చేయబోనని చెప్పడం ద్వారా సిఎం దౌర్జన్యకాండను ప్రేరేపించినట్లు కనిపిస్తోంది' అని రిజిజు ఆరోపించారు.

## కేసీఆర్ మంచివారు...

## నేను రౌడీ టైప్: ఎమ్మెల్సీ కవిత

ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో కవిత మాట్లాడుతూ, బీఆర్ఎస్ కార్యకర్తలకు కొందరు ఫోన్లు చేసి బెదిరిస్తున్నారనే సమాచారం తనకు అందిందని తెలిపారు. "ఎవరైనా బెదిరిస్తున్నారో వాళ్ల పేర్లు బరాబర్ పింక్ బుక్‌లో రాస్తాం. విడిచి పెట్టేదైతే లేదు. కార్యకర్తలు ఏమీ ఆలోచించవద్దు. ధైర్యంగా ఉండండి" అని ఆమె భరోసా ఇచ్చారు.ఈ క్రమంలో బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రస్తావన తెస్తూ, "కేసీఆర్ సార్ మంచోడు కావచ్చు. నేను కొంచెం రౌడీ టైప్. ఎట్టి పరిస్థితుల్లో విడిచిపెట్టేది లేదు" అని కవిత వ్యాఖ్యానించారు. కార్యకర్తలను ఇబ్బందులకు గురిచేసిన వారిని, పోలీస్ స్టేషన్ల చుట్టూ తిప్పిన వారిని తాను క్షమించే ప్రసక్తే లేదని ఆమె స్పష్టం చేశారు. బెదిరింపులకు పాల్పడేది నాయకులైనా, అధికారులైనా ఎవరినీ వదిలిపెట్టబోమని ఆమె తేల్చి చెప్పారు.తాము అధికారంలో ఉన్నప్పుడు ఎన్నడూ అరాచకాలకు పాల్పడలేదని, కేవలం అభివృద్ధి, సంక్షేమంపైనే దృష్టి సారించామని కవిత గుర్తు చేశారు. ఇప్పుడు కొందరు పార్టీ మారినంత మాత్రాన బీఆర్ఎస్ కార్యకర్తలను భయపెట్టాలని చూడటం సరికాదన్నారు. "మీ తాత తీస్మార్ ఖాన్ అంటే భయపడేటోళ్లు ఇక్కడ ఎవరూ లేరు. మీ తాత, ముత్తాత, జేజమ్మ దిగివచ్చినా కూడా భయపడేది లేదు" అంటూ ఆమె కార్యకర్తల్లో స్థైర్యం నింపే ప్రయత్నం చేశారు.

## కరీంనగర్ లో కనువిందు చేసిన నారాయణ పక్షి



అరుదైన జాతికి చెందిన నారాయణ పక్షి కరీంనగర్ లో కనిపించింది. నలుపు, బూడిద రంగు రెక్కలు, పొడవాటి కాళ్లు, ముక్కు ఉన్న ఈ పక్షి యూరప్, ఆసియా, ఆఫ్రికా ఖండాలలో ఎక్కువగా కనిపిస్తుందని జంతుశాస్త్ర నిపుణులు పేర్కొన్నారు. సాధారణంగా ఇవి చిత్తడి నేలలు, నదులు, సరస్సుల తీర ప్రాంతాల్లో నివసిస్తాయని తెలిపారు. వృషభరంగా నారాయణ పక్షిగా పిలిచే ఈ పక్షి శాస్త్రీయనామం ఆర్డియా సినిరియా అని కరీంనగర్ ఎస్ఆర్ఆర్ డిగ్రీ, పీజీ కళాశాల జంతుశాస్త్ర విభాగాధిపతి కిర్మణయ్ వెల్లడించారు.

## కాలిఫోర్నియాలో భూకంపం... వింతగా ప్రవర్తించిన ఏనుగులు!

అమెరికాలోని దక్షిణ కాలిఫోర్నియాలో ఈ ఉదయం భూకంపం సంభవించింది. రిక్టర్ స్కేలుపై దీని తీవ్రత 5.2గా నమోదైంది. కాగా, ఈ భూకంపం సందర్భంగా శాన్ డియాగో జూలోని ఏనుగులు విచిత్రంగా ప్రవర్తించాయి. భూమి కంపించడానికి కొన్ని సెకన్ల ముందే అవి అప్రమత్తం అయ్యాయి. ప్రకంపనలు వచ్చే సమయంలో అలజడికి గురైనట్లుగా అటూ ఇటూ పరుగులు తీశాయి. తీవ్ర ఆందోళన చెందుతున్నట్లుగా ఏనుగులన్నీ ఒక చోటికి చేరి వలయాకారంలో నిలుచున్నాయి. సాధారణంగా ఏదైనా జంతువుల దాడిని ఎదుర్కోవడానికి గజరాజులు ఇలా సర్కిల్ ఫార్మేషన్ లో నిల్చుంటాయి. తమ గుంపులోని చిన్న లేదా బలహీనమైన ఏనుగును రక్షించుకోవడానికి ఇలా చేస్తుంటాయి.

సత్యమేవ జయతే




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి




సత్యమేవ జయతే/హత్నూర: ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి అన్నారు. ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కేంద్రాలను ఎమ్మెల్యే మంగళవారం నాడు నస్తీపూర్, కాసాల, దౌల్తాబాద్, రెడ్డి ఖానాపూర్, హత్నూర, తదితర గ్రామాలలో ప్రారంభించారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ప్రభుత్వం ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలకి వడ్లు తరలించాలని సూచించారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర కేంద్రాలలో లభిస్తుందన్నారు. ప్రభుత్వం రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఫర్హీన్ షేక్, మండల స్పెషల్ ఆఫీసర్ స్వప్న, ఎంపీడీవో శంకర్, మాజీ గ్రంథాలయ చైర్మన్ చంద్ర గౌడ్, పిఎసిఎస్ చైర్మన్లు దుర్గారెడ్డి, దామోదర్ రెడ్డి, మాజీ ఎంపీపీ నర్సింలు, నాయకులు పుల్లయ్య గారి రామచంద్రారెడ్డి, బైసాని వెంకటేశం గుప్తా,నర్సింహారెడ్డి, డైరెక్టర్ రావులకోరి వెంకటేష్, యూత్ ప్రెసిడెంట్ కిషోర్, పటేల్ శేఖర్ గౌడ్, మాజీ సర్పంచ్ శ్రీకాంత్, దూడి పోచయ్య, అర్జున్, శంకర్, రైతులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో భర్త మృతి. భార్యకు గాయాలు





సత్యమేవ జయతే న్యూస్/ నర్సాపూర్ మెదక్ జిల్లా: నర్సాపూర్ నియోజకవర్గ శివంపేట మండలంలో దొంతి జాతీయ రహదారిపై రోడ్డు ప్రమాదం జరిగింది. తూప్రాన్ నర్సాపూర్ ప్రధాన రహదారిపై బైకును ఆర్టీసీ బస్సు ఢీకొనడంతో బైకుపై ఉన్న భర్త అక్కడికక్కడే మృతి చెందాడు. భార్యకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుడు సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం నల్లవల్లికి చెందిన వ్యక్తిగా గుర్తించారు. ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు విచారణ చేపట్టారు.

## హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ అధ్యక్షులుగా రామచంద్రారెడ్డి ఎన్నిక.



సత్యమేవ జయతే/హత్నూర: హత్నూర మండలం మంగాపూర్ గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ నాయకుల కార్యకర్తల ముఖ్య సమావేశం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేశారు. ఈనెల ఏప్రిల్ 27న చలో వరంగల్ భారీ బహిరంగ సభకు జన సమీకరణకు కార్యకర్తలతో దిశానిర్దేశం చేశారు.బిఆర్ఎస్ పార్టీ 25 ఏళ్లు పూర్తయిన సందర్భంగా సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను ఘనంగా జరిపేందుకు నేటి నుంచి గ్రామాలలో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేయాలని నేతలకు సూచించారు. భారీ బహిరంగ సభకు జన సమీకరణ, పార్టీ ఉత్సవాలు విజయవంతం చేయాలని కోరారు. అందులో భాగంగా కొన్యాల గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకులు రామచంద్రారెడ్డిని హత్నూర మండల బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జీ అధ్యక్షులుగా ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి నియమించినట్లు ఆ పార్టీ నేతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ ఉమ్మన్న గారి దేవేందర్ రెడ్డి, మాజీ ఎంపీపీ వావిలాల నర్సింలు, దామోదర్ రెడ్డి, శివశంకర్ రావు,మాయిని శ్రీకాంత్, కృష్ణ, దూది పోచయ్య, అర్జున్, మధు, అజ్జు,సురేష్ గౌడ్, శంకర్, ఆశయ్య, రమేష్ గౌడ్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం వెంటనే స్పందించి హాస్టల్ సమస్యలు పరిష్కరించాలి.





సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లినర్సాపూర్ నియోజకవర్గ కౌడిపల్లి మండలంలోని సమీకృత హాస్టల్లో గత రెండు రోజుల క్రితం ఫుడ్ పాయిజన్ కావడంతో 30 మంది అనారోగ్యం పాలవ్వడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షులు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్ గారు, జిల్లా ఉపాధ్యక్షుడు మాజీ సర్పంచ్ రాజేందర్ ఈరోజు హాస్టల్లో తనిఖీలు చేయడం జరిగింది. వారు మాట్లాడుతూ హాస్టల్లో ఎలాంటి కనీస సౌకర్యాలు కూడా లేని పరిస్థితి అని, చాలా దీనస్థితిలో హాస్టల్ ఉందని. అక్కడ ఉన్నటువంటి వంట శాల చాలా దారుణంగా ఉందని కనీసం బాత్రూం సౌకర్యాలు కూడా సరిగ్గా లేని పరిస్థితి అని%ొా% వెంటనే ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది.

అదేవిధంగా రాజేందర్ మాట్లాడుతు కాంగ్రెస్ నాయకులు సన్న బియ్యం విషయంలో సొమ్మొకరిది సోకొకరిది అనేలా మన ప్రియతమా ప్రధాని నరేంద్ర మోడీ గారు ఇస్తున్నటువంటి సన్నబియ్యాన్ని ప్రజల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు మేమే ఇస్తున్నామని గొప్పలు చెప్పుకోవడం కాదు కనీస సౌకర్యాలు లేని ఈ హాస్టల్ యొక్క సమస్యలను పరిష్కరించడం జరిగేలా, సమస్యల పరిష్కారానికి పనిచేసేలా ఉండాలి వారు మాట్లాడడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వెల్మకన్న మాజీ సర్పంచ్ బిజెపి నాయకులు



రాజేందర్ గారు మండల పార్టీ అధ్యక్షులు రాకేష్ గారు, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు మైపాల్ గారు, జిల్లా ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శి అశోక్ గారు, మండల ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ గారు, మోమిన్ గారు కృష్ణ గారు బిజెపి నాయకులు ఉన్నారు.

# రజతోత్సవ సభని విజయవంతం చెయ్యటంలో ప్రతి ఒక్కరం భాగస్వామ్యం



## వికారాబాద్ టౌన్ బి ఆర్ ఎస్ పట్టణ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్.....

సత్య మేవ జయతే వికారాబాద్ జిల్లా...ఈ నెల 27 న వరంగల్ లో నిర్వహించనున్న రజతోత్సవ సభ ని విజయవంతం చేయడానికి గాను.. వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి ఆదేశాల మేరకు రజతోత్సవ బహిరంగ సభకు సంబంధించిన చలో వరంగల్ పోస్టర్ ని ఈరోజు వికారాబాద్ పట్టణంలో విడుదల చేసిన వికారాబాద్ పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులు.ఈ సందర్భంగా వారు వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ గారి ఆదేశానుసారం ఈనెల 27న వికారాబాద్ పట్టణం లోని అన్ని వార్డుల్లో బి ఆర్ ఎస్ పార్టీ జెండా ఎగురవేసి కలిసి కట్టుగా సమావేశానికి బయల్దేరి సభను విజయవంతం చెయ్యటంలో భాగస్వామ్యం అవుతామన్నారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ పట్టణ బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ముదిరాజ్, మాజీ అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కౌన్సిలర్లు అనంత్ రెడ్డి, కిరణ్ పటేల్, రమేష్ గౌడ్, రాములు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ విజయ్ కుమార్, పట్టణ కార్యనిర్వాహక అధ్యక్షులు సుభాన్ రెడ్డి, పట్టణ జనరల్ సెక్రటరీ గాండ్ల మల్లికార్జున్, పట్టణ మైనార్టీ విభాగం అధ్యక్షులు ముర్తుజా అలీ, సీనియర్ నాయకులు ఆర్. మల్లేశం, గంగారం వెంకట్, దేవదాసు, మంచన్పల్లి సురేష్, నాయకులు సురేష్ గౌడ్, గోపి, శివరాం నగర్ కిషోర్, నర్సింహా, దశరత్ రెడ్డి, సత్యనారాయణ, పట్టణ యువజన విభాగం ఉపాధ్యక్షులు బి ఆర్ తేజ, సోషల్ మీడియా అధ్యక్షులు మల్లేష్, తదితరులు పాల్గొన్నారు.

# జేఎల్ఎం షాపింగ్ మాల్ ముందు రోడ్ ప్రమాదం



**జేఎల్ఎం షాపింగ్ మాల్ ముందు రోడ్ ప్రమాదం**

**రోడ్డుపై పార్కింగ్ చేయడం ద్వారానే సంఘటన నెలకొందని ప్రయాణికుల ఆరోపణలు**

**ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు**

**ఇంత జరిగిన స్పందించని సంబంధిత అధికారులు...?**

**జేఎల్ఎం షాపింగ్ మాల్ కు అధికారుల అండదండలు ఉన్నట్లు ప్రచారం**

**జేఎల్ఎం షాపింగ్ మాల్ వెనుక ఉన్న అధికారులు ఎవరు?**




సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... వికారాబాద్ జిల్లా కేంద్రంలో జేఎల్ఎం షాపింగ్ మాల్ ప్రారంభమైన మొదలుకొని సమస్యల మీద సమస్యలు తలెత్తుతున్న కానీ సంబంధిత అధికారులు మాత్రం స్పందించడం లేదని తీన్మార్ మల్లన్న టీం సంబంధిత అధికారులకు సమస్యల గురించి వివరించిన కానీ అధికారులు ఎందుకు స్పందించడం లేదని పలువురు ఆరోపణలు చేస్తున్నారు. షాపింగ్ మాల్ ముందు పార్కింగ్ చేయడానికి స్థలం లేక రోడ్డుపై పార్కింగ్ చేయడంతో సోమవారం రాత్రి ఓ కారు బైకు యాక్సిడెంట్ గురికావడం జరిగిందని ప్రయాణికులు ఆరోపించారు. యాక్సిడెంట్ జరిగిన ప్రదేశంలో షాపింగ్ మాల్స్ సిబ్బంది ఎదుటి వ్యక్తులను బెదిరించడం జరిగిందని ప్రయాణికులు పేర్కొన్నారు. ఇంత జరిగిన కానీ, రోడ్డుపై పార్కింగ్ చేస్తున్న కూడా సంబంధిత అధికారులు ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో అర్థం కావడంలేదని పలువురు ప్రశ్నిస్తున్నారు. తాండూరు నుండి హైదరాబాద్ కు వెళ్లే రోడ్డు మార్గంలో ఇలాంటి ట్రాఫిక్ సమస్యలు తలెత్తిన, వాహనాలను పలువురి షాపుల ముందు పార్కింగ్ చేయడంతో మిగతా చుట్టుపక్కల షాప్ వారికి కూడా ఇబ్బంది కలిగిస్తున్నా కానీ షాపింగ్ మాల్ పై ఎలాంటి చర్యలు లేవని పలువురు ఆరోపిస్తున్నారు. చర్యలు తీసుకోకపోవడం పై వికారాబాద్ పట్టణ ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది. ఇంత జరిగినా అధికారు మౌనం ఎందుకో అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ప్రయాణికులకు ఇబ్బందికరంగా లేకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతున్నారు.

# దేశమంతా ఒక న్యాయం.. సిర్పూరుకో న్యాయమా?

**దేశమంతా ఒక న్యాయం.. సిర్పూరుకో న్యాయమా?**

**ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెచ్చి కంపెనీ తెరిపించిన పార్టీ బీఆర్ఎస్**

**కంపెనీ కార్మికుల ఆత్మీయ సమ్మేళనంలో ప్రవీణ్ కుమార్**

**సత్యమేవ జయతే - కాగజ్ నగర్, ఆసిఫాబాద్**

**కాగజ్ నగర్, ఆసిఫాబాద్ : డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్**



- బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు దేశమంతా ఒక న్యాయం జరిగితే, సిర్పూరులో ఒక న్యాయం జరుగుతుందని, స్థానికులను ఒక రకంగా, స్థానికేతరులను మరోరకంగా చూస్తున్నారని ఇది భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 14 సమానత్వపు హక్కుకు వ్యతిరేకమని డా.ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు.

ఉద్యోగులకు కనీసం క్వార్టర్స్ లలో కనీసం నీళ్లు కూడా ఇవ్వడంలేదని ఆయన తెలిపారు.ఈ రోజు సిర్పూర్ పేపర్ మిల్ కార్మికుల ఆత్మీయ సమ్మేళనం ముఖ్య అతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కార్మికుల హక్కులను యాజమాన్యం కాలరాస్తుందన్నారు. సెలవులు తగ్గించారని,ఫించన్లు ఇవ్వడం లేదని,ఇంక్రిమెంట్లు అమలు చేయడంలేదని,పంచ్ కూడా పని చేసే చోట పెట్టలేదని అన్నారు.

బీజెపి ఎమ్మెల్యే కంపెనీ క్వార్టర్ లో పార్టీ ఆఫీస్ పెట్టి నడుపుతున్నారని,ఆయన కార్మికుల తరపున మాట్లాడే ధైర్యం చేయడం లేదన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనప్ప తన కాంట్రాక్టులు,కమీషన్ల కోసం యాజమాన్యంతో కుమ్మక్కై కార్మికుల సంక్షేమం మరిచారని స్పష్టం చేశారు. మాకు లారీలు లేవని,కర్ర,నీరు,పేపర్లలో మాకు వాటా గానీ కాంట్రాక్టు గానీ అవసరం లేదని,కేవలం కార్మికుల సంతోషమే ముఖ్యమన్నారు. కంపెనీ బాగుండాలి,కార్మికులు కూడా బగుండాలన్నారు.

బీఆర్ఎస్ హయాంలో ప్రెసిడెన్షియల్ ఆర్డర్ తెచ్చి,కంపెనీ ప్రారంభించి, 95 శాతం స్థానికులకు ఉద్యోగాలు ఇవ్వాలనే ఒప్పందంతో పేపర్ మిల్ ప్రారంభమైందని గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం 60 శాతం కూడా స్థానికులు లేరన్నారు.స్థానికులకు పని రాదని,సోమరులని యాజమాన్యం అవమానపరుస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.కార్మికుల అభివృద్ధి కోసం ఎంతటి త్యాగానికైనా సిద్ధమేనని పేర్కొన్నారు.

కాంగ్రెస్ కు ఓటేసి ప్రజలంతా బాధపడుతున్నారన్నారు.

కాంగ్రెస్ పాలనలో ఎవ్వరూ సంతోషంగా లేరన్నారు. ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీ కూడా నెరవేర్చలేదన్నారు.

అలాగే కంపెనీ కార్మికులు కూడా భవిష్యత్ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలన్నారు.

అంబాల ఓదేలు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నియోజకవర్గ కన్వీనర్ లెండుగురె శ్యాంరావు,బీఆర్ఎస్ నాయకులు రాజ్ కుమార్,మోయిన్ టిఆర్ఎస్,కన్నయ్య,నాగులయ్య,తన్నీరు పోషం,కంపెనీ కార్మికులు,తదితరులు పాల్గొన్నారు.

# యువకుడి కంట్లో దిగిన స్క్రూడ్రైవర్.. సక్సెస్‌ఫుల్‌గా తొలగించిన గాంధీ వైద్యులు..!

సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : గాంధీ ఆస్పత్రి లో ఓ అరుదైన ఆపరేషన్ జరిగింది. ఆస్పత్రికి చెందిన న్యూరో సర్జన్‌లు , కంటి వైద్య నిపుణులు కలిసి ఓ యువకుడి కంట్లో దిగిన స్క్రూడ్రైవర్ ను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం పేషెంట్ కోలుకుంటున్నాడని వైద్యులు తెలిపారు. అయితే కంట్లో స్క్రూడ్రైవర్ దిగడంతో యువకుడు ముందుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి, అక్కడి నుంచి నిమ్స్‌కు వెళ్లి చివరగా గాంధీ ఆస్పత్రికి వచ్చాడని చెప్పారు. గాంధీ ఆస్పత్రి సూపరింటెండెంట్ సీహెచ్ రాజ్‌కుమారి వెల్లడించిన వివరాల ప్రకారం..

ఏప్రిల్ 8న యువకుడి కంట్లోకి స్క్రూడ్రైవర్ దూసుకెళ్లింది. దాంతో అతడు ముందుగా ఓ ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లాడు. పరిశీలించిన వైద్యులు అతడి కన్ను కింది బోన్‌కు పగులు వచ్చినట్లు గుర్తించారు. దాంతో నిమ్స్‌కు పంపించారు. నిమ్స్ వైద్యులు పరిశీలించి అతడిని గాంధీ ఆస్పత్రికి రిఫర్ చేశారు. దాంతో ఏప్రిల్ 10న అతడు గాంధీకి వచ్చాడు.

గాంధీ ఆస్పత్రిలోని కంటి వైద్యులు అతడిని పరిశీలించి స్క్రూడ్రైవర్ కనుగుడ్డుకు తగులలేదని గుర్తించారు. కుడి కంటి కింద ముందువైపు ఉన్న బోన్‌ను తాకి, కనుగుడ్డు కింది భాగంలోకి దూసుకెళ్లినట్లు గమనించారు. అనంతరం ఆస్పత్రిలోని న్యూరో




సర్జన్స్‌తో కలిసి యువకుడి కంటి నుంచి స్క్రూడ్రైవర్‌ను విజయవంతంగా తొలగించారు. ప్రస్తుతం పేషెంట్ కోలుకుంటున్నాడని, త్వరలోనే డిశ్చార్జ్ చేస్తామని రాజ్‌కుమారి తెలిపారు.

# నమ్మినందుకు రైతుల గొంతు కోస్తారా..? రేవంత్‌ను సూటిగా ప్రశ్నించిన హరీశ్ రావు

సత్యమేవ జయతే - ఖమ్మం

ఖమ్మం : ఖమ్మం జిల్లా కల్లూరు మండలం పుల్లయ్య బంజర గ్రామానికి చెందిన రైతు దంపతులు బొల్లం రామయ్య, చంద్రకళ ఆవేదన చూస్తే కడుపు తరుక్కుపోతున్నది అని మాజీ మంత్రి, సిద్దిపేట హరీశ్‌రావు ఆవేదన వ్యక్తం చేశారు. నమ్మి ఓటేసినందుకు.. రైతుల గొంతు కోస్తున్న.. కాంగ్రెస్ సర్కారు దుర్మార్గ వైఖరిని యావత్ తెలంగాణ గమనిస్తున్నది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

మొద్దు నిద్రలో ఉన్న కాంగ్రెస్ పాలకులారా రైతన్న గోస ఇకనైనా పట్టించుకోండి. వారి కన్నీటి కష్టాలు తీర్చండి. అకాల వర్షాలు, సాగు నీటి గోస, కరెంట్ కష్టాలను ఎదుర్కొని కౌలుకు తీసుకున్న 18 ఎకరాల్లో వరి సాగు చేస్తే కాంగ్రెస్ ప్రభుత్వ రూపంలో విపత్తు రైతన్నను నట్టేట ముంచింది. కొండంత సంబురంతో పంటను కొనుగోలు కేంద్రానికి తరలించి 20 రోజులు గడిచినా ప్రభుత్వం పంట కొనుగోలు చేయలేదు. దీంతో అకాల వర్షం ఆ రైతన్నను నిండా ముంచింది. కష్టపడి పండించిన ధాన్యమంతా తడిసి ముద్దయింది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ప్రభుత్వం ధాన్యం కొనకపోగా, పరిహారం కూడా చెల్లించకపోవడంతో తడిసిన ధాన్యం రాశి ముందు రైతు కన్నీరు మున్నీరుగా విలపిస్తున్నది. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను పట్టించుకోవటం లేదని చెప్పడానికి ఈ రైతుల కన్నీటి దృశ్యమే ప్రత్యక్ష సాక్ష్యం. రైతుల జీవితాల్లో కాలం తెచ్చిన విపత్తు కాదు,



కాంగ్రెస్ తెచ్చిన విపత్తు ఇది. నిన్నటిదాకా సాగునీరు ఇవ్వక సావగొట్టారు.

కరెంట్ కోతలతో పంటలను ఎండగొట్టారు. కష్టించి పండించిన ధాన్యాన్ని కొనకుండా నేడు అకాల వర్షాలపాలు చేసి ఆగం చేస్తున్నారు. ఎద్దేడ్చిన ఎవుసం, రైతేడ్చిన రాజ్యం బాగుపడదని గుర్తు పెట్టుకోండి. మీ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా తడిసిన ప్రతి గింజను కొనుగోలు చేయాలని, నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# పక్కకు ఒరిగిన స్తంభాలు.. ప్రాణనష్టం జరిగితే కానీ పట్టించుకోరా!

సత్యమేవ జయతే - ఝరాసంగం

ఝరాసంగం : గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు పక్కకు ఒరిగి ప్రమాదకరంగా మారినా అధికారులు పట్టించుకోవడం లేదు. దీనికి తోడు విద్యుత్ తీగలు కిందకు వేలాడుతూ అనేక సార్లు ప్రమాదాలు జరిగినా సంబంధించిన అధికారుల్లో చలనం రావడం లేదు. సంగారెడ్డి జిల్లా ఝరాసంగం మండలంలోని పలు గ్రామాల్లో ఈ దుస్థితి నెలకొన్నా అధికారులు మాత్రం చర్యలు తీసుకోవడం లేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. మండల కేంద్రం శివారులోని పొలాల్లో సైతం గతంలో విద్యుత్ తీగలు వేలాడుతూ ఉండి ప్రమాదాలు సంభవించినా అధికారులు వాటిని పునరుద్ధరించలేదు. విద్యుత్ స్తంభాలు సైతం ఒక పక్కకు ఒరిగిపోయి అస్తవ్యస్తంగా మారడంతో తరచూ విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతోంది.

కొన్ని పొలాల్లో విద్యుత్ తీగలు మరీ కిందకు వేలాడటంతో రైతులు పంట విత్తడం లేదు. కొందరు ధైర్యం చేసి విత్తినా కోత సమయంలో ఇబ్బందులు పడాల్సిన దుస్థితి నెలకొంది. దీంతో చేతికొచ్చిన పంటను పలువురు రైతులు వదులుకున్న సందర్భాలూ ఉన్నాయి. చేతికి అందే ఎత్తులోనే విద్యుత్ వైర్లు ఉండటంతో పొలాన్ని దున్నడానికి కూడా వీలు లేకుండా పోతోందని



ఝరాసంగానికి చెందిన రైతు కుమ్మరి హనుమంతు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో మండల కేంద్రంలో ఓ మేకల కాపరి వేలాడుతున్న తీగల కిందికు వెళ్లి ప్రమాదానికి గురై మృతి చెందాడు. పలువురు రైతులు సైతం విద్యుత్ షాక్కు గురైన సంఘటనలు ఉన్నాయి. ఒక పక్కకు ఒరిగిన స్తంభాలను సరిచేసి వేలాడుతున్న తీగల వద్ద అదనపు స్తంభాలు వేస్తే సమస్య పరిష్కారమవుతుందని పలువురు రైతులు కోరుతున్నారు. ఈ విషయమై అధికారులకు విన్నవిస్తే పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.

తీగలు చేతికందే ఎత్తులో ఉండటం వల్ల కొందరు రైతులు కర్రలను ఊతంగా పెట్టి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్త పడుతున్నారు. అయితే, గ్రామాల్లో ట్రాన్స్ఫార్మర్ల చుట్టూ ఫెన్సింగ్ వేయకపోవడం వల్ల ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఇళ్ల మధ్య ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ల వద్ద ప్రమాదాలు జరగకుండా నివారణ చర్యలు చేపట్టడం లేదు. ముఖ్యంగా ఫెన్సింగ్ వైర్ లేకపోవడం వల్ల పశువులు మృత్యువాత పడుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల రైతులు, వినియోగదారులు ఇబ్బందులు పడుతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడంలేదని సర్వత్రా విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరుతున్నారు.

## పదవీవిరమణ పొందిన హెూమ్ గార్డ్ ని ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్



సత్యమేవ జయతే- నల్గొండ జిల్లా పోలీస్ శాఖలో ఫింగర్ ప్రింట్ విభాగంలో హెూమ్ గార్డ్ గా పనిచేస్తున్న యం.డి సలీం పదవి విరమణ పొందుతున్న సందర్భంగా జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా యస్.పి ఘనంగా సత్కరించి వారు పోలీసు శాఖకు అందించిన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పోలీస్ శాఖ లో హెూమ్ గార్డ్ గా 34 సంవత్సరాల పాటు సేవలందిస్తూ పదవి విరమణ పొందడం అభినందనీయం అని అన్నారు.మీరు పోలీస్ శాఖలో అందించిన సేవలు అనుభవాలు చాలా అవసరం ఉంటాయని అన్నారు. పదవి విరమణ అనంతరం ఆయురారోగ్యాలతో సుఖంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఆర్ డీఎస్పీ శ్రీనివాస్,హెూమ్ గార్డ్ ఆర్. ఐ శ్రీనివాస్, హెూమ్ గార్డ్ కుటుంబ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు

## టైగర్ భూమోల్ల కృష్ణయ్య కు దళితరత్న అవార్డు ప్రధానం చేసిన రాష్ట్ర ప్రభుత్వం.



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా..సోమవారం సాయంత్రం హైదరాబాద్ లోని రవీంద్ర భారతి లో జరిగిన, డాక్టర్ బి. ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా దళితుల సమస్యలపై పోరాటం చేసిన, దళితుల అభివృద్ధి కోసం పనిచేసిన, కుల వివక్షకు వ్యతిరేకంగా, అంటరానితనానికి వ్యతిరేకంగా, పనిచేసిన దళిత నాయకులకు, ఎన్నిక చేసి, రాష్ట్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం దళిత రత్న అవార్డులను ప్రధానం చేస్తుంది. అందులో భాగంగానే వికారాబాద్ జిల్లాకు చెందిన సీనియర్ దళిత నాయకుడు, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టైగర్ భూమోల్ల కృష్ణయ్య ను రాష్ట్ర ప్రభుత్వం ఎన్నిక చేయడం జరిగింది ఈ అవార్డును తెలంగాణ రాష్ట్ర మహనీయుల ఉత్సవాల కమిటీ చైర్మన్ ఇటుక రాజు మాదిగ వర్కింగ్ చైర్మన్ చెరుకు, రాంచందర్ మాదిగ, కృపాకర్ మాదిగ, రాజలింగం మాదిగ, మేడి పాపయ్య మాదిగ, చేతుల మీదుగా దళిత రత్న అవార్డుని అందుకోవడం జరిగింది. ఈ సందర్భంగా టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ..అంబేద్కర్ స్ఫూర్తితో దళితుల సమస్యలపై, పోరాటం చేస్తానని , దళిత రత్న అవార్డు గ్రహీత టైగర్ కృష్ణయ్య,అన్నారు. గతంలో 2003 మే 1న అప్పటి బి ఆర్ ఎస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ గారు, కార్మికుల సమస్యలపై గత 25 సంవత్సరాలుగా పనిచేసినందుకు గాను, హైదరాబాద్ లోని రవీంద్ర భారతిలో శ్రమశక్తి అవార్డును కృష్ణయ్యకు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా టైగర్ కృష్ణయ్య మాట్లాడుతూ నాకు దళిత రత్న అవార్డు ప్రకటించిన, రాష్ట్ర ప్రభుత్వానికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి దామోదర రాజనర్సింహ గారికి, రాష్ట్ర దళిత నాయకులకు, వికారాబాద్ కు చెందిన రాజలింగం ,గారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## తాండూర్ నియోజకవర్గం కరణ్ కోట్ ఎస్బిఐ బ్యాంకులో అగ్నిప్రమాదంలో 60 లక్షల నష్టం...



సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా... తాండూర్ నియోజకవర్గం కరణ్ కోట్ ఎస్బిఐ బ్యాంకులో 60 లక్షలు ఆస్తి నష్టం జరిగిందని బ్యాంకు మేనేజర్ తెలిపారు కంప్యూటర్లు హార్డ్ డిస్కు మరిని వస్తువులు కాలిపోయి నట్లు తెలిసింది ఈ విషయం పోలీస్ ల కు పిర్యాదు చేసిన ట్లు పేర్కొన్నారు

## కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన. నర్సాపూర్ ఎమ్మెల్యే సునీతా లక్ష్మారెడ్డి.



సత్యమేవ జయతే న్యూస్/ కౌడిపల్లి నర్సాపూర్ నియోజకవర్గ : కౌడిపల్లి మండలంలో వెంకట్రావుపేట్. రాజిపేట్ రాయిలాపూర్ నాగసాన్ పల్లి . తిమ్మాపూర్ . ఎల్మకన్నె. కౌడిపల్లి వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి ప్రారంభించారు మంగళవారం ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ప్రారంభించారు. రైతులు కొనుగోలు కేంద్రాల వద్దనే అమ్ముకోవాలని సూచించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగదని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతులు నాయకులు. తదితరులు పాల్గొన్నారు.

సత్యమేవ జయతే



# డబుల్ బెడ్రూం ఇళ్లలోకి వస్తారా? రద్దు చేయమంటారా?

## మేడ్చల్ జిల్లాలో అధికారుల నోటీసులు

సత్యమేవ జయతే - మేడ్చల్

మేడ్చల్ : డబుల్ బెడ్రూం ఇండ్లు పొంది.. వాటిలో చేరకుండా ఉన్న లబ్ధిదారులపై చర్యలకు ప్రభుత్వం సిద్ధమైంది. తక్షణమే డబుల్ బెడ్రూం ఇండ్లలోకి రాకపోతే వాటిని రద్దు చేయాలని భావిస్తోంది. ఈ నేపథ్యంలోనే మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలోని డబుల్ బెడ్రూం లబ్ధిదారులకు ఇప్పటికే రెండు సార్లు నోటీసులు జారీ చేసింది. ఈ నెల 20వ తేదీలోపు మరోసారి నోటీసులు ఇచ్చి డబుల్ బెడ్రూం రద్దుకు చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరిస్తున్నారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో ఇండ్లు లేని వారిని అప్పట్లో గుర్తించిన బీఆర్ఎస్ ప్రభుత్వం వారికి గ్రేటర్ పరిధిలో డబుల్ బెడ్రూం ఇండ్లను కేటాయించింది. జిల్లాలోని బండ్లగూడ, రాంపల్లి, జవహర్‌నగర్ పరిధిలోని ఆహ్మద్‌గూడ, తూంకుంట, శామీర్‌పేట మండలం మురహరిపల్లి, ప్రతాప సింగారం, కొర్రెముల, దుండిగల్‌లో వేలాది సంఖ్యలో డబుల్‌బెడ్ రూమ్‌లను నిర్మించి అర్హులైన వారికి డబుల్ బెడ్‌రూమ్‌ల ఆక్యుపెన్సీ సర్టిఫికేట్‌లను అందించారు. అయితే లబ్ధిదారులు డబుల్ బెడ్రూం ఇండ్లలోకి చేరకపోవడంతో చాలావరకు ఖాళీగా ఉన్నాయి.

నాగారం మున్సిపాలిటీ పరిధిలోని రాంపల్లిలో 6, 203 డబుల్ బెడ్రూంలు ఉండగా.. అందులో 1500 మంది లబ్ధిదారులు మాత్రమే చేరారు. మిగతా 4500 డబుల్ బెడ్రూంలు ఖాళీగా ఉన్నాయి. ఇక ప్రతాప సింగారంలో 2 వేల మంది లబ్ధిదారులకు గానూ 1100 మంది మాత్రమే చేరారు. తూంకుంట మండలం మురహరిపల్లిలో 2,200 మంది, దుండిగల్‌లో 396 మంది, కొర్రెములలో 30 మంది లబ్ధిదారులు డబుల్‌బెడ్ రూమ్‌లలో చేరాల్సి ఉంది. డబుల్ బెడ్రూంలు ఖాళీగా ఉండటంతో తలుపులు, కిటికీలు విరిగిపోతున్నాయని, దీంతో ఇబ్బందులు వస్తున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ క్రమంలోనే కేటాయించిన డబుల్ బెడ్రూంలను ఖాళీగా ఉంచకుండా చర్యలు తీసుకుంటున్నట్లు



అధికారులు తెలిపారు. కాగా, కేటాయించిన డబుల్ బెడ్రూంల్లోకి లబ్ధిదారులు ఈ నెల 20వ తేదీలోపు వచ్చి చేరకుంటే.. వారికి ఇల్లు అవసరం లేదని భావించి, రద్దు చేయాలని అధికారులకు సిఫారసు చేస్తామని ఇప్పటికే జీహెచ్ఎంసీ బోర్డు కూడా ఏర్పాటు చేయడం గమనార్హం.

# కొట్టేశాడు.. జీహెచ్ఎంసీ పరిధిలో బయటపడ్డ ఘరానా మోసం!




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : జీహెచ్ఎంసీ పరిధిలో ఘరానా మోసం వెలుగులోకి వచ్చింది. గత ప్రభుత్వం కట్టించిన డబుల్ బెడ్రూం ఇండ్లు కొన్ని ఖాళీగా ఉన్నాయని.. వాటిని ఇప్పిస్తానని నమ్మించి పలువురి నుంచి ఓ వ్యక్తి లక్షలు వసూలు చేశాడు. బాధితులకు అనుమానం రాకుండా ఆర్డీవోల సంతకాలు ఫోర్జరీ చేసి బోగస్ పట్టాలను కూడా అందజేశాడు. అయితే ఇండ్లు వచ్చాయనే ఆనందంతో అక్కడికి వెళ్లిన తర్వాత అసలు విషయం బయటపడటంతో బాధితులు లబోదిబోమన్నారు. చివరకు జూబ్లీహిల్స్ పోలీసులను ఆశ్రయించారు. వివరాల్లోకి వెళ్తే.. సంకర్షన్ దాస్ అనే వ్యక్తి 20 ఏండ్ల క్రితం బతుకుదెరువు కోసం కుటుంబంతో సహా ఒడిశా నుంచి హైదరాబాద్‌కు వచ్చాడు. జూబ్లీహిల్స్ పీఎస్ పరిధిలోని వెంకటగిరిలో నివాసం ఉంటూ ప్లంబర్‌గా పనిచేస్తున్నాడు. గతంలో బంజారాహిల్స్‌లోని ప్రసాద్ ల్యాబ్స్‌లో పనిచేస్తున్న సమయంలో అక్కడ ఆఫీస్ బాయ్‌గా పనిచేసిన నాగరాజు రెడ్డి అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. ఇటీవల సంకర్షన్ దాస్‌ను కలిసి నాగరాజు.. గత ప్రభుత్వ హయాంలో కట్టిన కొన్ని డబుల్ బెడ్రూం ఇండ్లు ఖాళీగా ఉన్నాయని , వాటిని ఇప్పిస్తానని నమ్మబలికాడు. తనకు జీహెచ్ఎంసీ హెడాఫీస్‌లో పనిచేస్తున్న ప్రదీప్ రెడ్డి అనే వ్యక్తి తెలుసని, అతనికి ఉన్న పరిచయాలతో రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి తదితర ప్రాంతాల్లో గత ప్రభుత్వంలో నిర్మించిన డబుల్ బెడ్రూంల్లో ఖాళీగా ఉన్న వాటిని అలాట్ చేయిస్తానని చెప్పాడు. ఇందుకోసం ఒక్కో ఇంటికి రూ.4 లక్షల దాకా ఖర్చవుతుందని తెలిపారు. అడ్వాన్స్‌గా రూ.2లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశాడు. అతని మాట నమ్మిన సంకర్షన్ దాస్ గత ఏడాది ఏప్రిల్‌లో రూ.1.5లక్షలు చెల్లించాడు.

అనంతరం తనతో పాటు మరో 10 మందికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పించాలని నాగరాజును సంకర్షన్ దాస్ కోరాడు. వారందరికీ డబుల్ బెడ్‌రూం ఇండ్లు ఇప్పిస్తానని నాగరాజు హామీ ఇచ్చాడు. గత ఏడాది సెప్టెంబర్‌లో వారికి ప్రదీప్ రెడ్డిని పరిచయం చేయడంతో పాటు.. ఒక్కొక్కరి నుంచి రూ.2లక్షల చొప్పున 20 లక్షల దాకా వసూలు చేశాడు. ఆ తర్వాత వారికి రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి మండలాల పరిధిలో ఇండ్లు వచ్చాయని నాగరాజు చెప్పాడు. అంతేకాకుండా డబుల్ బెడ్రూం కేటాయించినట్లుగా ఆర్డీవో సంతకాలు ఫోర్జరీ చేసి ఇళ్ల పట్టాలు కూడా అందజేశాడు. ఆ పత్రాలు చూసి తమకు డబుల్ బెడ్రూం ఇండ్లు వచ్చాయని ఎంతో సంతోషించారు. వెంటనే తమకు కేటాయించిన ఇండ్లను చూసేందుకు వెళ్లారు. ఇటీవల ఆయా ప్రాంతాలకు వెళ్లి చూడగా.. అదంతా బోగస్ అని తేలింది. దీనిపై రాజేంద్రనగర్, మల్కాజ్‌గిరి ఆర్డీవోలను కలవగా తాము ఎలాంటి పట్టాలు జారీ చేయలేదని స్పష్టం చేశారు. దీంతో మోసపోయామని గ్రహించిన బాధితులు సీపీఎం జూబ్లీహిల్స్ నియోజకవర్గ కార్యదర్శి సాయి శేషగిరిరావుతో కలిసి జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# బీఆర్ఎస్ సభకు భారీగా తరలిరావాలి..

## కార్యకర్తలు, ప్రజలకు పటోళ్ల కార్తీక్ రెడ్డి పిలుపు




సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : బీఆర్ఎస్ రజతోత్సవం సందర్భంగా ఈ నెల 27వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న బహిరంగ సభకు బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ నుంచి భారీ ఎత్తున తరలిరావాలని రాజేంద్రనగర్ నియోజకవర్గ బీఆర్ఎస్ ఇన్‌చార్జి పటోళ్ల కార్తీక్ రెడ్డి సూచించారు. రావులకోళ్ల నాగరాజు అధ్యక్షతన బీఆర్ఎస్ రజోత్సవ సన్నాహక సభను బండ్లగూడలో మంగళవారం నిర్వహించారు. ఈ సమావేశానికి కార్తీక్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు.

రాష్ట్రంలో బీఆర్ఎస్ అధికారంలో ఉన్నన్ని రోజులు ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉన్నారని పటోళ్ల కార్తీక్ రెడ్డి అన్నారు. రాజేంద్రనగర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ ప్రజల సమస్యలను గాలికి వదిలేశారని ఆరోపించారు. మంచినీళ్లు లేక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే ఆయన మాత్రం అదిగో ఇదిగో అంటూ దాటవేస్తున్నారు తప్ప సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం లేదని తెలిపారు.

హిమాయత్ సాగర్ నుంచి మంచి నీళ్లు అందిస్తామని కోట్ల రూపాయలు వెచ్చించి మంచినీటి శుద్ధి కేంద్రాలను ఏర్పాటు చేసినప్పటికీ కలుషిత నీరే వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

కార్పొరేషన్ పరిధిలో మంచినీళ్లు లేక ప్రజలు అల్లాడిపోతున్నారని అన్నారు. దీనిపై ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ స్పందించి.. తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

%ళి9:24రావీ, 4/15/2025రి% ం91 91213 73951:
ఎండ్

### : ఇంగ్లీష్ టీచర్ వేధిస్తోంది..

## మండుటెండలో కేజీబీవీ విద్యార్థినుల ధర్నా



సత్యమేవ జయతే - నాగర్ కర్నూల్

నాగర్ కర్నూల్ : నాగర్ కర్నూల్ జిల్లా నాగనూలులో పది రోజుల క్రితం ఇంగ్లీష్ టీచర్ కళ్యాణి వేధింపులు భరించలేక 9వ తరగతి విద్యార్థిని తన చేయి కోసుకొని ఆత్మహత్యాయత్నం చేసిన సంగతి తెలిసిందే. పది రోజులైనా టీచర్‌పై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. ఇంగ్లీష్ టీచర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో అధికారుల తీరును నిరసిస్తూ.. విద్యార్థినులు మరోసారి మండుటెండలో ధర్నా చేశారు. మేడమ్ మమ్మల్ని టార్చర్ చేస్తుంది, స్నానం చేస్తుంటే ఫోటోలు తీసి ఎవరెవరికో పెడుతుంది, చదవకపోతే గొంతు పట్టుకొని పైకి లేపుతుంది అంటూ విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేశారు. దాదాపు మూడు గంటల నుంచి విద్యార్థినులు తరగతులను బహిష్కరించారు. ఇంగ్లీష్ టీచర్ కళ్యాణినీ సస్పెండ్ చేసే వరకు తాము ఎట్టి పరిస్థితుల్లో క్లాసుల్లోకి వెళ్ళమని, భోజనం ముట్టుకోమని విద్యార్థినులు తేల్చిచెప్పారు.

## అప్పులు తీర్చలేక అన్నదాత బలవన్మరణం..



సత్యమేవ జయతే - జయశంకర్ భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి : అప్పుల బాధతో మరో రైతు మృతిచెందారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గోరి కొత్తపల్లి మండలం జగ్గయ్యపేట గ్రామానికి చెందిన బుల్లవేణి రాజయ్య (59) అనే రైతు చేసిన అప్పులు తీర్చే దారిలేక ఆదివారం సాయంత్రం ఆత్మహత్యయత్నం చేశారు. గమనించిన కుటుంబ సభ్యులు ఆయనను దవాఖానకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మంగళవారం ఉదయం మరణించారు. వేసిన పంటలు ఎండిపోవడంతోపాటు సరైన గిట్టుబాటు ధర లేక అప్పులు పెరిగిపోయయని, ఎలా తీర్చాలనే మనోవేదనతో పురుగుల మందు తాగాడని రాజయ్య బంధువులు వెల్లడించారు. మృతునికి భార్యా, కొడుకు, కూతురు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కోనోకార్పస్ చెట్లపై అపోహలు వీడాలి..

## సీసీఎంబీ మాజీ డైరెక్టర్ కీలక వ్యాఖ్యలు



సత్యమేవ జయతే - హైదరాబాద్

హైదరాబాద్ : కోనోకార్పస్ చెట్లపై వస్తున్న అపోహలను నమ్మొద్దని.. అవి బహుజన ప్రయోజనకారిగా నిలుస్తాయని వక్తలు అభిప్రాయపడ్డారు. హైదరాబాద్ సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో జన చైతన్య వేదిక ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సీసీఎంబీ మాజీ డైరెక్టర్ డాక్టర్ సీహెచ్ మోహన్‌రావు మాట్లాడుతూ.. ప్రకృతిలో ఉన్న ఏ వృక్షం, జీవజాలం చెడు చేయవని తెలిపారు. కోనోకార్పస్ వృక్షాల వేర్లు విస్తరించి పైపులైన్లు, గోడలను దెబ్బతీస్తాయని, విష వాయువులను విడుదల చేస్తాయని పలు అపోహలు ఉన్నాయని చెప్పారు. ఏ చెట్ల వేర్లయినా విస్తరిస్తే అలాంటి ఫలితాలే ఉంటాయని వివరించారు.

కోనోకార్పస్ వృక్షాల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నట్లు పరిశోధన పత్రాలు పేర్కొన్నాయని సీహెచ్ మోహన్ రావు అన్నారు. ఈ చెట్లు జంతువులుకు మేలు చేస్తుందని, హైవేలపై విషపూరితమైన వాయుకాలుష్యాన్ని తగ్గిస్తాయని చెప్పారు. ఈ చెట్ల ద్వారా సమకూరే నూనె సైతం ఔషధపరంగా ఎంతో ప్రయోజనకారిగా ఉంటాయని అన్నారు. ఈ నూనె యాంటీ ఆక్సిడెంట్‌గా పనిచేస్తుందని, మధుమేహం, వివిధ రకాల ఇన్‌ఫెక్షను తగ్గిస్తుందని అన్నారు.

జన చైతన్య వేదిక అధ్యక్షులు ప్రొఫెసర్ వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి మాట్లాడుతూ.. కోనోకార్పస్ చెట్లు ఆక్సిజన్‌ను పీల్చుకుని కార్బన్ డయాక్సైడ్‌ను విడుదల చేస్తుందని గౌరవప్రదమైన స్పీకర్ పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ అశాస్త్రీయమైన వ్యాఖ్యలు చేశారని అన్నారు. కోనోకార్పస్ చెట్లు అత్యధికంగా కార్బన్ డయాక్సైడ్‌ను పీల్చుకుని ఆక్సిజన్‌ను సైతం అధికంగా విడుదల చేస్తుందని పరిశోధనలో తేలిందని చెప్పారు. నీటి లభ్యత లేకున్నా ఈ చెట్లు పెరుగుతాయని, దుబాయి లాంటి దేశాల్లో వీటిని పెంచుతున్నారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఇప్పటికైనా ఆ చెట్లను నరకడం మానుకోవాలని లేనిపక్షంలో సుప్రీంకోర్టులో ప్రజావ్యాజ్యం వేస్తామని తెలిపారు. కోనోకార్పస్ చెట్లను రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని అన్నారు.

ప్రపంచంలో సగటున ఒక మనిషికి 421 మొక్కలు ఉండగా, బ్రెజిల్‌లో 500, అమెరికాలో 470 ఉన్నాయని, కానీ భారతదేశానికి కేవలం 28 మాత్రమే ఉన్నాయని వల్లంరెడ్డి లక్ష్మణ రెడ్డి తెలిపారు. వాల్టా చట్టం ఉన్నా చెట్లు, మొక్కలను నరికిన వారిపై చర్యలు తీసుకున్న సందర్భాలు లేవని అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో ఈ మొక్కలను నరికే చర్యలు యథేచ్ఛగా కొనసాగుతున్నాయని తెలిపారు.

యోగి వేమన యూనివర్సిటీ మాజీ వీసీ ప్రొఫెసర్ ఏ ఆర్ రెడ్డి పవర్ పాయింట్ ప్రజంటేషన్‌లో వాతావరణంలో మార్పులు, వృక్షాల వల్ల మానవాళికి ఉపయోగాలు తదితర అంశాలను వివరించారు. 50 సంవత్సరాల క్రితం 350పీపీఎం ఉన్న కార్బన్ డయాక్సైడ్ ప్రస్తుతం 410కి చేరుకుందని, 2100 నాటికి 700కు చేరుకుంటుందని తెలిపారు. ఇది మానవాళికి అత్యంత ప్రమాకరమని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా హైదరాబాద్‌లో దీని ఫలితం విపరీతంగా ఉంటుందని తెలిపారు. 2050 నాటికి సాధారణ ఉష్ణోగ్రతలు 49కి చేరుకుంటాయని తెలిపారు. వృక్షాలు ఎంత పెంచితే కార్బన్ డయాక్సైడ్‌ను అంత తగ్గించవచ్చని, ఇందులో కోనోకార్పస్ చెట్టు ముఖ్యమైందని అన్నారు. ఈ సమావేశంలో ఈ సమావేశంలో ప్రొఫెసర్ బీఎన్ రెడ్డి, విశ్రాంత అధ్యాపకులు గోపాలకృష్ణ, వీఎన్ ప్రసాద్ పాల్గొన్నారు.

# రైతులకు గుడ్‌న్యూస్ చెప్పిన వాతావరణశాఖ..



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ
న్యూఢిల్లీ : దేశ రైతులు, ప్రజలకు భారత వాతావరణ శాఖ తీపికబురు చెప్పింది. ఈ ఏడాది వర్షాలు విస్తారంగా కురుస్తాయని తెలిపింది. నైరుతి రుతుపవనాల సీజన్‌లో వర్షాలు విస్తారంగా కురుస్తాయని చెప్పింది. జూన్ నుంచి సెప్టెంబర్ వరకు సాధారణం కంటే ఎక్కువగానే వర్షాపాతం నమోదవుతుందని మంగళవారం అంచనా వేసింది. మొత్తం సీజన్‌లో ఎల్ నినో పరిస్థితుల అవకాశాన్ని తోసి పుచ్చింది. నాలుగు నెలల్లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. మొత్తం దీర్ఘకాల సగటు వర్షాపాతం 105శాతంగా ఉంటుందని ఐఎండీ చీఫ్ మృత్యుంజయ్ మోహపాత్ర వెల్లడించారు. న్యూఢిల్లీలో ఆయన విలేకరుల సమావేశం నిర్వహించారు. దేశంలో 1971-2020 మధ్యకాలంలో దీర్ఘకాల సగటు 87 సెంటీమీటర్లు మాత్రమే ఉండాదని పేర్కొన్నారు. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాపాతంతో సంబంధం ఉన్న ఎల్ నినో పరిస్థితులు ఈ సారి అభివృద్ధి చెందే అవకాశం లేదన్నారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మహారాష్ట్ర, ఒడిశా, ఛత్తీస్‌గఢ్, కర్నాటకలోనూ సాధారణం కంటే ఎక్కువగానే ఉంటాయని చెప్పింది. వాతావరణ శాఖ ఇచ్చిన అప్‌డేట్ దేశ రైతులకు ఎంతో ఉపశమనం కలిగించనున్నది.

నైరుతి రుతుపవనాలు భారత దేశ వ్యవసాయరంగానికి ఎంతో కీలకమైనవి. వ్యవసాయం దేశ జనాభాలో దాదాపు 42.3 శాతం మందికి జీవనోపాధి అందిస్తున్నది. అదే సమయంలో దేశ ఆర్థిక వ్యవస్థకు 18.2శాతం దోహదపడుతున్నది. ఇటీవల కాలంలో వర్షం కురిసే రోజులు తగ్గుతుండగా.. స్వల్ప వ్యవధిలో భారీ వర్షాలు పెరుగుతోంది. దాంతో తరచూ కరువులు, వరదలు సంభవిస్తున్నాయని వాతావరణశాఖ శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. దేశంలోని కొన్ని ప్రాంతాలు ఇప్పటికే తీవ్రమైన వేడితో అల్లాడుతున్నాయి. ఏప్రిల్ నుంచి జూన్ వరకు గణనీయంగా ఎక్కువ సంఖ్యలో వేడిగాలులు వీచే అవకాశం ఉందని శాస్త్రవేత్తలు అంచనా వేస్తున్నారు. వాతావరణ మార్పుల కారణంగా వైవిధ్యం మరింత పెరిగిందని పేర్కొంటున్నారు.

# రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?



రోజూ ఒక గ్లాస్ మజ్జిగను సేవిస్తే ఇన్ని లాభాలు కలుగుతాయా..?
సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
సాధారణంగా చాలా మంది పెరుగును ఇష్టంగా తింటుంటారు. కానీ మజ్జిగను మాత్రం తీసుకోరు. అందులో నీటి శాతం అధికంగా ఉంటుందని చెప్పి మజ్జిగను సేవించేందుకు అంతగా ఇష్టపడరు. అయితే పెరుగు కన్నా మజ్జిగనే ఎక్కువ ఆరోగ్యకరమైందని పోషకాహార నిపుణులు చెబుతున్నారు. మన శరీరంలోని వేడిని తగ్గించేందుకు రెండూ ఉపయోగకరమైనవే. కానీ మజ్జిగలో కొవ్వు శాతం చాలా తక్కువగా ఉంటుంది. కనుక ఇది మనకు ఇంకా ఎక్కువ మేలు చేస్తుందని అంటున్నారు. ఇక వేసవి కాలంలో రోజూ ఒక గ్లాస్ మజ్జిగను మధ్యాహ్నం సమయంలో తాగితే ఎంతో మేలు జరుగుతుంది. మజ్జిగ మనకు అనేక ఆరోగ్య ప్రయోజనాలను అందిస్తుంది. మజ్జిగను రోజూ సేవించడం వల్ల అనేక పోషకాలు ల బి . ని ా ్ ం ి ి .

జీర్ణ వ్యవస్థ పనితీరుకు..

మజ్జిగ ప్రొ బయోటిక్ ఆహారాల జాబితాకు చెందినది. అందువల్ల మజ్జిగను రోజూ తాగితే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియా పెరుగుతుంది. ఇది జీర్ణక్రియను మెరుగు పరుస్తుంది. తిన్న ఆహారం సరిగ్గా జీర్ణం అయ్యేలా చేస్తుంది. కడుపు ఉబ్బరం, అసిడిటీ, గ్యాస్ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. మలబద్దకం తగ్గుతుంది. మజ్జిగలో క్యాల్షియం సమృద్ధిగా ఉంటుంది. అందువల్ల మజ్జిగను రోజూ సేవిస్తే ఎముకలు, దంతాలు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. మజ్జిగలో లాక్టిక్ యాసిడ్ ఉంటుంది. ఇది శరీర రోగ నిరోధక శక్తిని పెంచుతుంది. దీంతో శరీరం రోగాలు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. వ్యాధుల నుంచి రక్షణను అందిస్తుంది.

బరువు తగ్గేందుకు..

అధిక బరువు తగ్గాలని చూస్తున్నవారికి మజ్జిగ మంచి ఆహారం అని చెప్పవచ్చు. మజ్జిగలో ప్రోటీన్లు ఎక్కువగా, కొవ్వు తక్కువగా ఉంటాయి. పెరుగుతో పోలిస్తే మజ్జిగలో కొవ్వు చాలా తక్కువగా ఉంటుంది. అందువల్ల బరువు తగ్గాలనుకునే వారికి మంచి ఆహారం అని చెప్పవచ్చు. దీన్ని తాగితే ఎక్కువ సేపు ఉన్నా కడుపు నిండిన భావనతో ఉంటారు. ఆకలి వేయదు. దీంతో ఆహార్ తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. మజ్జిగను తాగడం వల్ల వేసవిలో శరీరం కోల్పోయిన ఎలక్ట్రోలైట్స్‌ను తిరిగి పొందవచ్చు. దీంతో వేసవి తాపం నుంచి ఉపశమనం లభిస్తుంది. శరీరం డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటుంది. ఎండ దెబ్బ నుంచి సురక్షితంగా ఉండవచ్చు.

గుండె ఆరోగ్యానికి..

మజ్జిగలో అనేక ప్రోటీన్లు, యాంటీ ఆక్సిడెంట్లు ఉంటాయి. ఇవి కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తాయి. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. మజ్జిగలో ఉండే బయో యాక్టివ్ సమ్మేళనాలు శరీరంలో రక్త సరఫరాను మెరుగు పరుస్తాయి. దీంతో బీపీ తగ్గుతుంది. హైబీపీ ఉన్నవారు మజ్జిగను సేవిస్తుంటే ప్రయోజనం ఉంటుంది. దీంతో గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది. గుండె పోటు రాకుండా నివారించవచ్చు. మజ్జిగలో ఉండే రైబోఫ్లేవిన్ లివర్ పనితీరును మెరుగు పరుస్తుంది. దీంతో లివర్‌లో ఉండు వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోతాయి. లివర్ ఆరోగ్యంగా ఉంటుంది. ఫ్యాటీ లివర్ సమస్య ఉన్నవారు రోజూ మజ్జిగను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. చర్మ సంరక్షణకు కూడా మజ్జిగ మేలు చేస్తుంది. మజ్జిగను సేవిస్తుంటే డ్యామేజ్ అయిన చర్మ కణాలు మరమ్మత్తులకు గురవుతాయి. దీంతో చర్మం కాంతివంతంగా మారి మృదువుగా ఉంటుంది. ఇలా మజ్జిగను రోజూ సేవిస్తే అనేక ప్రయోజనాలను పొందవచ్చు. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

# రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి...



రాష్ట్ర%శీ% లో ఇందిరమ్మ ఇండ్లకు మొదటి విడతగా లక్ష రూపాయల చెక్కును ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి... సత్యమేవ జయతే వికారాబాద్ జిల్లా.... రాష్ట్రంలో ఇందిరమ్మ ఇండ్లు పథకం కింద బేస్‌మెంట్ వరకు ఇండ్ల నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్దిదారులకు మొదటి విడతగా లక్ష రూపాయలు చెల్లించే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి గారు లాంఛనంగా ప్రారంభించారు. వికారాబాద్, ఖమ్మం, రంగారెడ్డి, సూర్యాపేట, మహబూబ్ నగర్, సిద్దిపేట జిల్లాలకు చెందిన పలువురు లబ్దిదారులకు లక్ష రూపాయల విలువైన చెక్కులను ముఖ్యమంత్రి గారు అందజేశారు.
ఈ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క గారు, రెవెన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి గారు, పలువురు ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, గృహ నిర్మాణ శాఖ అధికారులు పాల్గొన్నారు. 2019 మంది బేస్‌మెంట్ వరకు ఇండ్లను పూర్తి చేసుకోగా వారికి 20.19 కోట్ల రూపాయలను వారి ఖాతాల్లో జమ చేయడం జరిగిందని మంత్రి పొంగులేటి గారు చెప్పారు.

# : డంపింగ్‌యార్డు అనుమతులు వెంటనే రద్దు చేయాలి: జేఏసీ నాయకులు



సత్యమేవ జయతే - గుమ్మడిదల
గుమ్మడిదల : ప్యారానగర్ డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులు వెంటనే రద్దు చేయాలని అన్నారం గ్రామస్తులు డిమాండ్ చేశారు. మంగళవారం గుమ్మడిదల మున్సిపాలిటీ కేంద్రంలో కొనసాగుతున్న రిలే నిరాహారదీక్ష 70వ రోజుకు చేరుకుంది. ఈదీక్షలో అనంతారం యాదవ సంఘం సభ్యులు పాల్గొన్నారు. వీరికి రైతు జేఏసీ నాయకులు సంఘీభావంతెలిపారు. అలాగే నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాల్లో రిలే నిరాహారదీక్షలో రైతులు, మహిళలు పాల్గొన్నారు. ఈసందర్భంగా రైతు జేఏసీ నాయకులు మాట్లాడుతూ డంపింగ్‌యార్డు(ఎంఎస్‌డబ్ల్యూ)కు వ్యతిరేకంగా 70 రోజుల నుంచి రిలే నిరాహారదీక్షలు చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం స్పందించక పోవడం అన్యాయమన్నారు. ఇక్కడి గ్రామాల ప్రజల బాధలు తెలుకుని సర్కారు డంపింగ్‌యార్డుకు ఇచ్చిన అనుమతులను వెంటనే ఉపసంహరించుకోవాలి డిమాండ్ చేశారు. ఈదీక్షలో అనంతారం, నల్లవల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన రైతు జేఏసీ నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# అలహాబాద్ హైకోర్టు తీర్పులపై సుప్రీంకోర్టు అభ్యంతరం



సత్యమేవ జయతే - న్యూఢిల్లీ
న్యూఢిల్లీ : అలహాబాద్ హైకోర్టు ఇస్తున్న తీర్పులపై .. అత్యున్నత న్యాయస్థానం అభ్యంతరం వ్యక్తం చేసింది. ఆ హైకోర్టు నుంచి ఇటీవల వెలుబడిన కొన్ని తీర్పులను సుప్రీంకోర్టు తప్పుపట్టింది. తన సమస్యను తానే కొని తెచ్చుకున్నట్లు ఇటీవల ఓ కేసు తీర్పు సమయంలో రేప్ బాధితురాలని అలహాబాద్ హైకోర్టు తప్పుపట్టిన విషయం తెలిసిందే. ఈ కేసులో హైకోర్టు చేసిన వ్యాఖ్యలను ఇవాళ సుప్రీంకోర్టు ప్రశ్నించింది. మహిళలపై లైంగిక దాడి జరుగుతున్న కేసుల్లో.. తీర్పులు ఇస్తున్న జడ్జీలు అనుచిత వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీంకోర్టు తెలిపింది.
జస్టిస్ బీఆర్ గవాయి, జస్టిస్ అగస్టిన్ జార్జ్ మాషిలతో కూడిన ధర్మాసనం.. ఇటీవల అలహాబాద్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తీవ్రంగా తప్పుపట్టింది. కేసు విషయంలో బెయిల్ ఇచ్చే అధికారం పూర్తిగా జడ్జి ఆధీనంలోనే ఉంటుందని, ఆ కేసుకు చెందిన సాక్ష్యాల ఆధారంగా బెయిల్ ఇవ్వవచ్చు అని, కానీ బాధితులపై అనవసరమైన వ్యాఖ్యలు చేయరాదు అని సుప్రీంకోర్టు చెప్పింది. వ్యాఖ్యలు చేస్తున్నప్పుడు జడ్జీలు చాలా జాగ్రత్తగా ఉండాలని జస్టిస్ గవాయి తెలిపారు.
వీ ద వుమెన్ ఆఫ్ ఇండియా సంస్థ దాఖలు చేసిన సుమోటో కేసుపై విచారణ చేపడుతూ సుప్రీంకోర్టు ఈ వ్యాఖ్యలు చేసింది. చేతులతో మైనర్‌ను వేధించడం, పైజామా విప్పడం లాంటి చర్యలు అత్యాచారం యత్నం కిందకు రావు అని ఓ కేసులో హైకోర్టు ధర్మాసనం చెప్పడాన్ని కూడా సుప్రీంకోర్టు తప్పుపట్టింది.

# యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగండి.. రెండు పూటలా ఇలా చేస్తే ఎంతో మేలు జరుగుతుంది..

సత్యమేవ జయతే - ఆరోగ్య చిట్కాలు
యాలకులని మనం ఎంతో పూర్వకాలం నుంచే వంట ఇంటి మసాలా దినుసుగా ఉపయోగిస్తున్నాం. యాలకులను వేస్తే వంటకాలకు చక్కని రుచి, వాసన వస్తాయి. ఎక్కువగా మసాలా వంటల్లో యాలకులను వేస్తుంటారు. అయితే ఆయుర్వేద ప్రకారం యాలకులు ఎన్నో అద్భుతమైన ఔషధ గుణాలను కలిగి ఉంటాయి. యాలకుల్లో అనేక సమ్మేళనాలు ఉంటాయి. ఇవి మనల్ని ఆరోగ్యంగా ఉంచుతాయి. రోగాల నుంచి రక్షిస్తాయి. యాలకులను ఆహారంలో భాగం చేసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. యాలకుల్లో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. కనుక యాలకులను రోజూ తింటుంటే వాపులు, నొప్పులు తగ్గుతాయి. ముఖ్యంగా ఆర్థరైటిస్ నొప్పుల నుంచి ఉపశమనం లభిస్తుంది. కీళ్లు, మోకాళ్ల నొప్పులు ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది.

జీర్ణ సమస్యలకు..

రోజూ భోజనం చేసిన అనంతరం రెండు పూటలా ఒక యాలక్కాయను తిని ఒక గ్లాస్ గోరు వెచ్చని నీళ్లను తాగుతుండాలి. దీంతో జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. జీర్ణ క్రియ సాఫీగా జరుగుతుంది. పొట్టలో గ్యాస్ ఏర్పడదు. కడుపు ఉబ్బరం, అసిడిటీ నుంచి ఉపశమనం లభిస్తుంది. అలాగే మలబద్దకం కూడా తగ్గుతుంది. పేగుల్లో ఉండే వ్యర్థాలు సులభంగా బయటకు పోతాయి. జీర్ణ వ్యవస్థ శుభ్రంగా మారుతుంది. యాలకులను తిని గోరు వెచ్చని నీళ్లను తాగితే గొంతు, ఊపిరితిత్తుల్లో ఉండే కఫం పోతుంది. దగ్గు, జలుబు, ఆస్తమా వంటి శ్వాసకోశ సమస్యల నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస మార్గాల్లో ఉండే అడ్డంకులు పోతాయి. శ్వాస సరిగ్గా ఆడుతుంది.

గాఢ నిద్రకు..

యాలకుల్లో ఒత్తిడిని తగ్గించే సమ్మేళనాలు ఉంటాయి. యాలకులను రోజూ తింటే ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. మానసిక ప్రశాంతత లభిస్తుంది. రాత్రి పూట చక్కగా నిద్ర పడుతుంది. పడుకున్న వెంటనే గాఢ నిద్రలోకి జారుకుంటారు. నిద్రలేమి నుంచి బయట పడవచ్చు. యాలకుల్లో డై యురెటిక్ గుణాలు ఉంటాయి. అందువల్ల యాలకులను తింటే శరీరంలోని వ్యర్థాలు, టాక్సిన్లు బయటకు పోయి శరీరం అంతర్గతంగా శుభ్రంగా మారుతుంది. శరీరం డిటాక్స్ అవుతుంది. రోగాల నుంచి రక్షణ లభిస్తుంది. యాలకుల్లో యాంటీ మైక్రోబియల్ గుణాలు ఉంటాయి. ఇవి నోట్లో ఉండే బ్యాక్టీరియాను నిర్మూలిస్తాయి. దీంతో నోటి దుర్వాసన తగ్గుతుంది. దంతాలు, చిగుళ్లు దృఢంగా, ఆరోగ్యంగా ఉంటాయి. చిగుళ్ల నుంచి రక్తం కారే సమస్య తగ్గుతుంది.

క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు..

యాలకుల్లో యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఫ్రీ ర్యాడికల్స్ వల్ల మన శరీరానికి కలిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో కణాలు సురక్షితంగా ఉంటాయి. ఫలితంగా క్యాన్సర్ రాకుండా అడ్డుకోవచ్చు. గుండె పోటు రాకుండా రక్షిస్తాయి. అధిక బరువు ఉన్నవారు రోజూ యాలకులను తిని నీళ్లను సేవిస్తుంటే ఫలితం ఉంటుంది. శరీర మెటబాలిజం పెరుగుతుంది. క్యాలరీలు ఖర్చయి కొవ్వు కరుగుతుంది. బరువు నియంత్రణలో ఉంటుంది. గుండె ఆరోగ్యానికి యాలకులు ఎంతో మేలు చేస్తాయి. వీటిని రోజూ తింటే రక్త సరఫరా మెరుగు పడుతుంది. ఇది బీపీని తగ్గిస్తుంది. హైబీపీ ఉన్నవారికి ఎంతో మేలు జరుగుతుంది. ఇలా యాలకులను తినడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. రోజూ ఉదయం, సాయంత్రం తింటే ఎక్కువ ఫలితం ఉంటుంది. (నోట్ : ఇంటర్నెట్‌లో మరియు పుస్తకాల ఆధారంగా సేకరించిన సమాచారం ఆధారంగా ఈ వివరాలు మీకు అందించటం జరిగింది. ఇందులోని అంశాలు కేవలం అవగాహన కోసం మాత్రమే. తదుపరి జరిగే ఎలాంటి పరిణామాలకు 'సత్యమేవ జయతే' బాధ్యత వహించదు.)

సత్యమేవ జయతే



# అప్పుడు టమాటలు పండిస్తే కూలీ డబ్బులు కూడా రాలేదు.. ఇప్పుడు కోటీశ్వరులు అవుతున్న టమాట రైతులు

**కూరగాయలు సాగు చేసే రైతులకు ఎప్పుడు చూసినా ధరలు లేక అరకొర ఆదాయం వచ్చేది. గతంలో రూపాయికి కిలో టమాటలు విక్రయించిన సందర్భాలు అనేకం ఉన్నాయి. కొన్నిసార్లు కూలి డబ్బులు కూడా రాకపోతే.. రోడ్లపై పారబోసిన సంఘటనలు ఎన్నో జరిగాయి. అలాంటిది ఈసారి టమాటలకు మంచి ధర రావడంతో ఓ రైతు కోటీశ్వరుడు కాబోతున్నాడు. వికారాబాద్ జిల్లా పరిగి మండలం సయ్యద్‌పల్లి గ్రామానికి చెందిన ఏ నర్సింహారెడ్డి స్వంత పొలం 4 ఎకరాలు, దోమ మండలం పాలేపల్లిలో 6 ఎకరాలు కౌలుకు తీసుకొని ఏటా కూరగాయలు సాగు చేస్తారు.**

**ఈసారి కూడా 10 ఎకరాలలో టమాట పంట సాగు చేశాడు.**

మల్చింగ్ విధానంతోపాటు డ్రిప్ సిస్టమ్‌లో పంట సాగు చేయడంతో మంచి దిగుబడి వచ్చింది. నెల రోజుల నుంచి టమాట పంట చేతికి అందడంతోపాటు క్రమంగా ధర పెరగడం వల్ల రైతు నర్సింహారెడ్డి పంట పండింది. ఇప్పటివరకు సుమారు 2,500 పైచిలుకు బాక్సుల టమాటాలు విక్రయించానని, ప్రస్తుతం ఒక బాక్సు టమాట ధర రూ.2,000 నుంచి రూ.2,500 వరకు పలుకుతున్నదని రైతు తెలిపాడు. ఇలా టమాటాల విక్రయం ద్వారా సుమారు రూ.30 లక్షలు పైగానే ఆదాయం వచ్చినట్టు నర్సింహారెడ్డి పేర్కొంటున్నాడు. ఇప్పటికి 30 శాతం పంటను విక్రయించగా 70 శాతం పంట పొలంలోనే ఉన్నది. మరో నెల రోజులలో మిగతా పంటను సైతం విక్రయించనున్నట్టు తెలిపాడు. టమాటా ధర ఇలాగే కొనసాగితే.. పంట పూర్తయ్యే వరకు రైతు నర్సింహారెడ్డికి సుమారు కోటి రూపాయల వరకు ఆదాయం వచ్చే అవకాశం ఉన్నది. ఉత్తమ రైతుగా ఎంపికైన నర్సింహారెడ్డిని రాజేంద్రనగర్ వ్యవసాయ యూనివర్సిటీలో జరిగిన సమావేశంలో సీఎం కేసీఆర్ అభినందించారు.

**పంట దిగుబడి, మంచి ధరతో ఆదాయం**



ఏటా నా పొలంలో కూరగాయలు సాగు చేస్తాను. ఈసారి 10 ఎకరాలలో టమాట సాగు చేయగా చక్కటి దిగుబడి, మంచి ధర రావడంతో ఆదాయం పెరిగింది. ఇప్పటికే సుమారు 2,500 పైగా బాక్సుల టమాటలు విక్రయించాను. సుమారు రూ.30 లక్షల ఆదాయం వచ్చింది. 70 శాతం పంట చేతికి అందాల్సి ఉన్నది. ధరలు ఇలాగే కొనసాగితే టమాటల విక్రయం ద్వారా చక్కటి ఆదాయం వస్తుంది.

# ఆస్టర్ పూలకు మంచి డిమాండ్.!





బొకేలు, ఫంక్షన్లలో డెకరేషన్ కోసం ఉపయోగిస్తున్న సువాసనలు వెదజల్లే పూలకు ప్రస్తుతం మంచి డిమాండ్ ఉంది. ఒకప్పుడు కేవలం లిల్లీ, గులాబీ పూలను మాత్రమే డెకరేషన్లో వాడేవారు. ప్రస్తుతం అందంతో పాటు సువాసనలు వెదజల్లుతూ అందరినీ ఆకట్టుకుంటున్న పూలు జాబితాలోకి ఆస్టర్ పూలు కూడా వచ్చి చేరాయి. మార్కెట్లో ప్రస్తుతం వీటికి మంచి డిమాండ్ ఉండటంతో రైతులు ఆరు బయట, పాలీ, గ్రీన్ హౌజ్ లు ఏర్పాటు చేసి సాగు చేసేందుకు ముందుకు వస్తున్నారు. సాధారణంగా చల్లని వాతావరణంలో మాత్రమే పండే ఈ పంట తెలుగు రాష్ట్రాల్లో కూడా సాగు చేస్తూ లాభాలు అర్జిస్తున్న రైతులు ఎందరో ఉన్నారు. ఈ మొక్క వేర్లు కూడా నేలపైనే ఉంటాయి. కాబట్టి.. నీటి ఎద్దడిని, అధిక వర్షాలను తట్టుకోలేదు. అయినప్పటికీ కొంతవరకు ఉష్ణోగ్రతను తట్టుకొని దిగుబడినిస్తుంది. ఈ పంట సాగు చేస్తున్న నేల ఎప్పటికీ తేమగా ఉండేటట్లు చర్యలు తీసుకోవాలి. ఈ మొక్క రకం ఆధారంగా నాటిన 70-80 రోజులకే దిగుబడి మొదలవుతుంది.అధిక ఉష్ణోగ్రతను కొంత వరకు తట్టుకుంటుంది. నీటి సౌకర్యం ఉంటే వేసవిలో కూడా సాగు చేయవచ్చు. ఆస్టర్లో పింక్, ఊదా, తెలుపు రంగు రకాల్లో పూలు ఉన్నాయి. అధిక దిగుబడితో పాటు ఆకర్షణీయంగా కనిపించే ముద్ద, పలుచని రకాల పూలకు మంచి డిమాండ్ ఉంది. కాబట్టి మార్కెటింగ్ ఇబ్బంది లేకుండా.. రైతు లాభాలు పొందవచ్చు. సారవంతమైన అన్ని రకాల నేలల్లో ఈ సాగు చేపట్టవచ్చు. ప్రధానంగా నీరు ఇంకే ఎర్ర గరప నేలలు సాగుకు అనువుగా ఉంటాయి. ఈ సాగు చేపట్టాలనుకుంటే సెప్టెంబర్, అక్టోబర్ నెలల్లో నారు పోసుకోవాలి. జనవరి నుంచి ఫిబ్రవరి వరకు దిగుబడి వస్తుంది. మొక్క నాణ్యతతో ఉండాలంటే నారు దశలోనే జాగ్రత్తలు వహించాలి. ఎకరా చేనులో సాగు చేయాలంటే దాదాపు 1-1.5 కిలోల విత్తనం సరిపోతుంది. మొక్కలు-వరుసల మధ్య 30 సెంటీమీటర్ల దూరం పాటించి విత్తుకోవాలి. ఈ సాగులో చీడల సమస్య కూడా పెద్దగా ఉండదు. ఈ పంట కాలం 4 నెలలు. దిగుబడి వస్తున్న కొద్దీ కోతలు చేపడుతుంటారు. ఒక పంటలో దాదాపు 10-15 కోతలు చేపట్టే అవకాశం ఉంటుంది. మేలైన సస్యరక్షణ చర్యలు చేపడితే దాదాపు ఎకరాకు 4-5 టన్నుల దిగుబడి సాధించవచ్చు.

# కాసుల పంట డ్రాగన్ ఫ్రూట్

## సాగు వివరాలు - ప్రభుత్వ ప్రోత్సాహం



కొత్త పంటలు సాగు చేస్తూ అధిక దిగుడులు సాధించడం కోసం తెలుగు రైతులు ప్రత్యామ్నాయ పంటలపై ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ప్రధానంగా డ్రాగన్ ఫ్రూట్ ఒకటి. మొదట్లో అధిక పెట్టుబడి అవుతున్నప్పటికీ రైతులకు అధిక లాభాలు తెచ్చిపెడుతోన్న పంట ఇది. ఒక్కసారి నాటితే దాదాపు 15-20 ఏళ్లపాటు దిగుబడినివ్వడం, ఆశించిన దానికంటే ఎక్కువే ఆదాయం వస్తుండటంతో రైతులు సాగుకు ఆసక్తి చూపిస్తున్నారు. ఇందులో ఉన్న పెద్ద సమస్యల్లా.. అధిక పెట్టుబడి. మొక్కలు, ఎరువులు, పోల్స్, ప్రధాన పొలం తయారీ, ట్రాన్స్పోర్ట్ ఛార్జీలు, డ్రిప్, కూలీ ఖర్చులన్నీ కలిపి ఎకరాకు దాదాపు రూ.6 లక్షలకు పైనే ఖర్చవుతుంది. ఈ ఫ్రూట్లో అధిక రోగనిరోధక శక్తి ఉండటం, ఔషధాల తయారీలో ఉపయోగించడంతో ప్రస్తుతం మార్కెట్లో భారీ డిమాండ్ ఏర్పడింది. విదేశాల్లో పండించే ఈ పంటకు అనుకూలమైన నేలలు మన దేశంలో ఉండటం విశేషం. దీంతో పాటు విత్తిన ఏడాది లోపే దిగుబడి మొదలై ఎక్కువ రోజులు రైతు లాభపడవచ్చు. 20-30 డిగ్రీల సెల్సియస్ ఉష్ణోగ్రత, నేల %జూం% 5.5 నుంచి 7 వరకు ఉన్న నేలల్లో ఈ మొక్క బాగా పెరుగుతుంది.

**ఎకరాకు 4 టన్నుల దిగుబడి:**

రసాయన ఎరువులతో సేద్యం చేయడం కంటే, సేంద్రియ విధానంలో సాగు చేస్తే అధిక లాభాలు, నాణ్యమైన దిగుబడులు పొందవచ్చని అనుభవమున్న రైతులు అంటున్నారు. కేవలం మొదటి ఏడాది పెట్టుబడి పెడితే మళ్లీ మీకు పెద్దగా ఖర్చేమీ ఉండదు. ఈ మొక్కలు, పండ్లను జంతువులు తినవు. చీడపీడల బెడద తక్కువే. మార్కెట్లో ప్రస్తుతం కిలోకు ధర రూ.150-200 వరకు పలుకుతోంది. మేలైన సేద్యం చేపడితే ఒక్కసారి పంట కోసినప్పుడు ఎకరాకు 2-4- టన్నులకు పైనే దిగుబడి వస్తుంది. టన్నుకు దాదాపు రూ.1.5లక్షల పైనే ఆదాయం ఉంటుంది. నాటుకున్న రెండో సంవత్సరం నుంచి రూ.9 లక్షల నికర దిగుబడి తీసుకోవచ్చు.

**సాగు వివరాలు:**

ఇది తీగ మాదిరిగా పాకుతూ పెరుగుతుంది. కాబట్టి కొమ్మలు వాలిపోకుండా ఎకరాకు దాదాపు 500 సిమెంట్ పోల్స్ను 10ఐ7 ఫీట్ల దూరంతో నాటుకోవాలి. పోల్ పై ఓ రౌండ్ సిమెంట్ బిళ్లను అమర్చాలి. కొందరు రైతులు టైర్లను అమరుస్తున్నారు. దీని ద్వారా మొక్కకు వేడి ఎక్కువ తాకి, కాయ, కాండం కుళ్లే అవకాశాలు ఉన్నాయి. ఒక్కో పోల్కు 4 మొక్కలు నాటుకోవాలి. అవి కిందికి వాలిపోకుండా.. తీగలు, ట్యూబ్లో గట్టిగా కట్టాలి.

**ప్రభుత్వ ప్రోత్సాహం:**

నీరు నిలువని సారవంతమైన అన్ని రకాల నేలలు, ప్రధానంగా ఇసుక నేలలు అనుకూలంగా ఉంటాయి. ఎంచుకున్న మొక్క రకాన్ని బట్టి ప్రతీ 15 రోజులకు ఒకసారి నీటిని అందించాలి. డ్రిప్ విధానం ద్వారా నీటిని అందిస్తే మొక్కలకు సమృద్ధిగా నీరు అంది, ఏకరీతిన పెరుగుతాయి. ఎకరం భూమిలో దాదాపు 1,800-2వేల వరకు మొక్కలు నాటుకోవాలి. ఒక చెట్టు దాదాపు 40-50 పండ్లనిస్తుంది. ఒక్కో పండు 400-500 గ్రాములు ఉంటుంది. సాధారణంగా రకాన్ని బట్టి, జూన్ నుండి డిసెంబర్ వరకు నెలకు ఒక పంట చొప్పున వస్తుంది. ఇందులో తెలుపు, ఎరుపు రకాలుంటాయి. చాలా వరకు కొనుగోలుదారులు ఎరుపు రకాన్ని ఇష్టపడుతుంటారు. రుచికి తియ్యగా, అధిక ఔషధ గుణాలుండటంతో కొనుగోళ్లు ఎక్కువ జరుగుతున్నాయి.

కాబట్టి మీ నేల స్వభావం, మార్కెటింగ్ చూసుకున్న తర్వాతే సాగు మొదలుపెట్టండి. ప్రస్తుతం దీని సాగుకు ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో రైతుకు కొంత వరకు ఆసరా అవుతోంది. నర్సరీల నుంచి మొక్కలు తెప్పించడం, గుంతలు తీయించడం, డ్రిప్ సౌకర్యం కల్పించడం వంటివి ప్రభుత్వమే చేస్తుంది. సాగుకు అధిక ఖర్చులు ఉండటంతో అర ఎకరానికి మాత్రమే రాయితీ ఇస్తుంది.

# పెటునియా పూల సాగు.!





పెటునియా ఎండాకాలంలో మాత్రమే పూసే వార్షిక మొక్క. కొన్ని రకాల పెటునియాలు బహు వార్షిక మొక్కలు. ఇది సొలనేసియా కుటుంబంలో చెందిన మొక్క. పెటునియా పూలు గరాటు ఆకారంలో ఉంటాయి. సంకరణ పద్ధతి ద్వారా వివిధ రకాల పూలు తయారు చేస్తారు. పెటునియా మొక్కలు బోర్డర్ మొక్కగా, కుండీలలో పెంచటానికి, వేలాడే పూల కుండీలలో వివిధ రకాలుగా పెంచవచ్చును. ట్రంపెట్ ఆకారంలో ఉన్న పెటునియా పూలు ఎండాకాలంలో ఫ్లవర్ బెడ్‌లలో, కిటికీలలో అలంకరణకు పెట్టి కుండీలలో పెంచుకోవచ్చు.

**రకాలు :** ల్కెమ్ ల్కెట్, రోజ్ స్టార్, షుగర్ డాడీ, కార్పెట్ సిరీస్, వేవ్ బ్లూ, ఫాంటసీ, మొదలగు రకాలు వివిధ రంగులలో, ఆకృతులలో పూలు వస్తాయి.

**వాతావరణం :** పెటూనియా మొక్కలు సూర్యకాంతి చానా అవసరం, సుమారుగా 5-6 గంటలు సూర్యకాంతి పడితే ఈ మొక్కలు బాగా పెరుగుతాయి. నీడ ప్రాంతంలో పెంచితే తక్కువుగా పూలు వస్తాయి.

**నేలలు :** మంచి సారవంతమైన ఎర్ర నేలలు, ఇసుక నేలలు సాగుకు అనుకూలం, నేల ఉదజని సూచిక 6-7 ఉంటే మొక్క బాగా పెరుగుతుంది. ఉదజని సూచిక 7 కన్నా తక్కువుగా ఉంటే మొక్కలో ఇనుము లోపం తలెత్తుతుంది.

**ప్రవర్ధనము :** విత్తనం ద్వారా ప్రవర్ధనము : గ్రాండిఫ్లోర్ రకానికి చెందిన పెటూనియా మొక్కలను విత్తనం ద్వారా సాగుచేయవచ్చు. విత్తనం నాటడానికి ముందు నేలను బాగా దున్ను కోవాలి. దానికి కుళ్ళిన పశువుల ఎరువును కలుపుకొని నాటడానికి ఒక రోజు ముందు బాగా నీరు పెట్టాలి. 20-22% ఉష్ణోగ్రత వద్ద విత్తనం బాగా మొలకెత్తుతుంది. మొక్క వారం రోజుల వయసులో వేరు కుళు ళ్ళ సోకకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.

లేత కాండం మొక్కల ద్వారా ప్రవర్ధనము : సుమారు 3 ఇంచెస్ పొడవుగల లేత కాండం మొక్కలు కాండం చివర కొన నుండి తీసుకోవాలి. సగం పొడవున వరకు ఆకులను తీసివేయాలి. ముందుగా సిద్ధం చేసి పెట్టుకున్న మట్టి మిశ్రమంలో నాటుకోవాలి.

**నాటడం :** ఎప్పుడు అయితే కొమ్మకు 3 - 4 వరుసల ఆకులు వస్తాయో అప్పుడు వాటిని తీసి కుండీలలో నాటుకోవాలి. నాటడానికి ముందు కుండీలోని మట్టి మిశ్రమాన్ని పూర్తిగా తడిచేయాలి లేదా వివిధ ప్రదేశాలలో అలంకారం కోసం బెడ్డింగ్స్‌గా, బోర్డర్స్‌గా, గుంపులుగా ఈ మొక్కలను నాటుకోవచ్చు. ఎరువులు నాటడానికి ముందు నేలలో కుళ్ళిన పశువుల ఎరువును వేసుకోవాలి. నాటిన తరువాత 450 గ్రా. 10-10-10 ఎరువును చదరపు మీటరు వైశాల్యంలో ఉన్న నేలకి వేయాలి.

**నీటియాజమాన్యం :** పెటూనియా మొక్క కొంత వరకు ఎండను తట్టుకుంటుంది. కానీ నేల రకాన్ని బట్టి, నేలలోని తేమ శాతాన్ని బట్టి వారానికి ఒక్క సారి కానీ, రెండు సార్లు కానీ నీటిని ఇవ్వాలి.

**తలలు తుంచడం :** మొక్క 15 సెంటీ మీటరు పొడవు పెరిగిన తరువాత తలలు తుంచడం చేయాలి. పెటునియాలలో తలలు తీయడం వల్ల శాఖీదు పెరుగుదల తగ్గి, పక్క కొమ్మలు ఎక్కువుగా వచ్చి పూలు ఎక్కువుగా వస్తాయి. ఎండిపోయిన పూలను తుంచివేయడం వలన కూడా కొత్త పూలు ఎక్కువుగా వచ్చే అవకాశం ఉంది.

**ప్రూనింగ్ :** ఎండాకాలం బాగా ముదిరిన తరువాత పెటునియా మొక్క కాండం బాగా పెరిగి వాటి చివరన పూలు వస్తాయి. ఇలాంటి సందర్భం లో కాండను ప్రూనింగ్ చేయడం ద్వారా ఎ క్కువుగా పక్క కొమ్మలు వచ్చి ఎక్కువ పూలు పూస్తాయి.

# తోటకూర.. అన్ని రుచుల కలిపిన ఆకు కూరని ఎలా సాగు చేయాలి?



మన రాష్ట్రంలో ఆకు కూరలన్నీ కలిపి ప్రస్తుతం సుమారుగా 16,740 ఎకరాలలో సాగుచేయబడి, 36,823 టన్నుల దిగుబడినిస్తున్నాయి. ఆకు కూరలు సమీకృత పోషకాహారంలో చాలా ముఖ్యమైన భాగం. ఇందులో ఎక్కువ లవణాలు, విటమిన్లు, ప్రోటీన్లు ఉన్నాయి.మనం పండించే ఆకుకూరల్లో తోటకూర ముఖ్యమైనది. ఎలాంటి పరిస్థితుల్లో పెంచటానికి అనువైనది. శీతాకాలంలో ఉష్ణోగ్రత 15 సెల్సియస్ కంటే తక్కువ ఉంటే పెరుగుదల సరిగా ఉండదు.ఇసుకతో కూడిన గరప నేలలు అనుకూలం. ఉదజని సూచి 6.0 - 7.0 ఉన్న నేలలు అనుకూలం.

నీరు నిలిచే బంకమట్టి నేలలు, ఇసుక నేలలు పనికిరావు. నేలను 4 - 5 సార్లు బాగా దుక్కిదున్నాలి. ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువును వేయాలి. మళ్ళను బాగా చదునుగా చేసుకోవాలి.తోటకూరని ఎక్కువగా వర్షాకాలం అయితే జూన్ నుండి అక్టోబరు నేలలో సాగు చేస్తారు. వేసవికాలంలో మే నేలలో సాగు చేస్తే మంచి దిగుబడి వస్తుంది. ఎకరాకు 800 గ్రాముల విత్తనం అవసరమవుతుంది. విత్తనం వేసేటప్పుడు 10 రెట్లు సన్నటి ఇసుకతో కలిపి వేయాలి. నారుమడిలో పోసుకొని కూడా 20 సెం.మీ. దూరంలో నాటుకోవచ్చు. ఈ విధంగా చేస్తే 1 కిలో విత్తనం సరిపోతుంది. విత్తనం వెదజల్లితే ఎకరాకు 2 కిలోల విత్తనం కావాలి.

**తోటకూర రకాలు:**

ఆర్.ఎన్.ఎ. 1: ఆకులు, కాండం లేత ఆకుపచ్చ రంగులో ఉంటాయి. ఈ రకంలో విటమిన్ 'ఎ','సి'లు అధికంగా ఉండటంతో పాటు కాండం కూడా పీచు లేకుండా చాలా మృదువుగా ఉండి, రుచికరంగా ఉంటుంది. నెలరోజుల్లో ఒక ఎకరాకు 6-7 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. మొదటి కోత విత్తిన 15-20 రోజులకు వస్తుంది. కోత తరువాత బాగా శాఖలు విస్తరిస్తాయి. నీటి ఎద్దడి, తెల్ల ఆకుమచ్చ తెగులును తట్టుకొని అధిక దిగుబడి నిస్తుంది. ఆంధ్రప్రదేశ్ లోని అన్ని ప్రాంతాల్లో ఖరీఫ్, వేసవి కాలంలో పండించేందుకు అనువైనది.

ఆకులు,కాండం లావుగా ఉండి కండ కలిగి ఉంటాయి. ఒక ఎకరానికి 3-3.5 టన్నుల దిగుబడిని 25 రోజులలో ఇస్తుంది. ఆకులు వెడల్పుగా ముదురు ఆకుపచ్చ రంగుతో ఉంటాయి. విత్తనాలు చిన్నవిగా, నల్లగా ఉంటాయి.

ఆకులు కోలగ, ముదురు ఆకుపచ్చ రంగులో పొడవుగా ఉంటాయి. కాండం లేతగ, మృదువుగా ఉంటుంది. విత్తిన 30 రోజులకు కోతకు వస్తుంది. కాండం కూడ కూరగా పనికి వస్తుంది. ఎకరాకు 4-5 టన్నుల వరకు దిగుబడినిస్తుంది. విత్తనాలు పెద్దవిగా, నల్లగా ఉంటాయి.

మొక్కలు పొట్టిగా, ఆకులు చిన్నవిగా ఉంటాయి.

**సిరికూర :**

మొక్కలు పొట్టిగ, ఆకులు చిన్నవిగ ఉంటాయి. కాండం, వేరు కలిసే చోట గులాబిరంగులో ఉంటుంది. నాటిన 25 రోజులకు లేత మొక్కలను కాండంతో సహా కూరగా వాడుకొనవచ్చు. ఈ రకాలే కాకుండా పూసాకీర్తి, పూసాకిరణ్, పూసాలాల్ చౌలై, అక్క అర్క అరుణ రకాలను కూడా రైతులు సాగు చేస్తున్నారు. ఎకరాకు 20 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం, 20 కిలోల పొటాష్ ల నిచ్చే ఎరువులను వేసి బాగా కలియదున్నాలి. కత్తిరింపులు తీసుకునే రకాలకు ఎకరాకు 30 కిలోల నత్రజనిని మూడు భాగాలుగా చేసి ప్రతి కత్తిరింపు తర్వాత నత్రజనిని వేసి నీరు పెట్టాలి.విత్తిన 15 %--% 20 రోజుల తర్వాత 20గ్రా యూరియా, ఒక లీటరు నీటికి, 20 పి.పి.యమ్ జిబ్బరెల్లిక్ ఆసిడ్ , ఒక లీటర్ నీటికి కలిపిన ద్రావణం పిచికారి చేస్తే అధిక లాభాలు వస్తాయి. అంతేకాక 25% నత్రజని ఆదా అవుతుంది. కలుపు నివారణకు ఎకరాకు డ్యుయల్ మందును తేలిక నేలలకు ఒక లీటరు లేదా బరువు నేలలకు 1.5 లీ. చొప్పున 200 లీటర్ల నీటిలో కలుపుకొని విత్తినలు నాటిన 24 - 48 గంటలలో భూమిపై పిచికారి చేయాలి. భూమిలో తేమను బట్టి 7 - 10 రోజుల వ్యవధితో నీరు కట్టాలి. వేసవిలో ప్రతి 5 - 6 రోజులకు ఒక తడిని ఇవ్వాలి.

ఆకుల అడుగు భాగాన తెల్లటి బుడిపెల వంటివి ఏర్పడతాయి. ఆకు పైభాగాన లేత పసుపు రంగు మచ్చలు ఏర్పడి, పండుబారి ఎండిపోతాయి. దీని నివారణకు లీటరు నీటికి 3గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా 2.5 గ్రా. మాంకోజెబ్ మందును కలిపి పిచికారి చేయాలి. ఆకుల అడుగు భాగం బాగా తడిచేలా చూడాలి.

చిన్న, పెద్ద పురుగులు ఆకులను కొరికి వేయడం వలన ఆకులు పనికి రాకుండా పోవడమేగాక, మార్కెట్ లో సరైన రేటురాదు. వీటి నివారణకు మలాథియాన్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. పిచికారి చేసిన తర్వాత కనీసం 10 రోజుల వ్యవధి ఇచ్చి ఆకుకోయాలి.

కోత రకాలలో విత్తిన 25 రోజులకు మొదటి సారిగా తరువాత ప్రతి వారం నుండి 10 రోజులకు ఒక కోత చొప్పున 90 రోజులలో 4 %--% 5 టన్నుల వరకు దిగుబడి వస్తుంది. మొక్కను వేర్లతో సహా పీకి కట్టలు కట్టే రకాలలో 3 టన్నుల వరకు దిగుబడి వస్తుంది.

# ఈ కోడి మాంసం కిలో 1200 రూపాయలు.!






కరోనా తర్వాత అందరూ ఉద్యోగం కన్నా వ్యాపార చేసుకోవడమే మేలు అన్ని అనుకుంటున్నారు. సొంత గ్రామంలో ఉండి అక్కడే వ్యాపారం చేసుకోవడానికి అందరూ ఇష్ట పడుతున్నారు. గ్రామంలోనే ఉంటూ లక్షల్లో లాభాలిచ్చే బిజినెస్ ఐడియాలతో వ్యాపారం చేయాలి అనుకున్న వారికి కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారం మార్కెట్లో ఈ మధ్య కాలంలో బాగా సందడి చేస్తుంది. కడక్‌నాథ్ కోళ్లు నలుపు రంగులో ఉండి, వాటి రక్త మాంసాలు కూడా నల్లగానే ఉంటాయి.కడక్‌నాథ్ కోళ్ళలో కొలెస్టరాల్ తక్కువగా ఉండటం వల్ల హార్ట్, షుగర్ పేషెంట్ల ఈ కోళ్లను తిన్నడం ఆరోగ్యానికి మంచిది. ఈ కడక్‌నాథ్ కోళ్ళలో ఐరన్, ప్రొటీన్లు ఎక్కువగా ఉంటాయి. కడక్‌నాథ్ కోళ్లను తిన్నడం వల్ల శరీరానికి చాలా పోషకాలు లభిస్తాయి. అందువల్ల మార్కెట్లో ఈ కోళ్ళకి మంచి డిమాండ్ ఉంది.మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాల్లో కడక్‌నాథ్ కోళ్లను ఎక్కువగా పెంచుతున్నారు. ఈ ప్రాంతాల్లో కోడక్‌నాథ్ కోళ్లను కాలీమాసీ అని అంటారు. ఈ రాష్ట్రాల్లో కోడక్‌నాథ్ కోళ్ళకి మంచి డిమాండ్ ఉండటంతో కృషి విజ్ఞాన కేంద్రాలు కడక్‌నాథ్ కోడి పిల్లలను అందిస్తుంది. ఈ కడక్‌నాథ్ కోళ్లు మధ్యప్రదేశ్‌లోని ఝుబువా జిల్లాలో పుట్టడం వల్ల ఆ కడక్‌నాథ్ కోళ్లుకు జిఐ ట్యాగ్ కూడా ఇచ్చారు.

ఈ కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారాన్ని మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్ ప్రభుత్వాలు సబ్సిడీలు, పథకాలు ఇస్తున్నారు. ఛత్తీస్‌గఢ్‌లో కడక్‌నాథ్ కోళ్ల వ్యాపారానికి 53,000 పెట్టుబడి అవుతుంది. ఈ 53,000 పెట్టుబడిని ప్రభుత్వ అకౌంట్లో డిపాజిట్ చేస్తే, ప్రభుత్వమే 1000 కోడిపిల్లలు, 30 కోళ్ల జాలీ, 6 నెలల పాటు ఉచిత దాణాను ఇచ్చి టీకా, ఆరోగ్య సంరక్షణ బాధ్యతను కూడా ప్రభుత్వమే తీసుకుంటుంది. ఈ కోళ్ల మార్కెటింగ్ కూడా ప్రభుత్వం సహాయం చేస్తుంది.

ఒక్క కడక్‌నాథ్ కోడిపిల్ల 70-100 రూపాయలు ఉంటుంది. ఈ కడక్‌నాథ్ కోడి గుడ్డు 20-30 అమ్ముతున్నారు.ఇతర రాష్ట్రలో 1000 కడక్‌నాథ్ కోడిపిల్లలతో వ్యాపారికి షెడ్ నిర్మించడానికి, కేజ్‌లల్లో పెంచడానికి, దాణా, ఇతర ఖర్చులు 4 లక్షలు వరకి పెట్టుబడి అవుతుంది. ఈ కడక్‌నాథ్ కోడిపిల్లలలు మూడు నాలుగు నెలల్లో అమ్ముకోవచ్చు.ఒక్క కడక్‌నాథ్ కోడి రెండు కిలోల వరకి పెరుగుతుంది. ఒక కిలో కడక్‌నాథ్ కోడి 1000-1200 వరకు మార్కెట్లో అమ్ముతున్నారు. ఈ కోళ్ల వ్యాపారం ఆన్లైన్ ద్వారా కూడా చేస్తున్నారు. ఆన్లైన్లో ఒక కోడి 800 వరకి అమ్ముతున్నారు. 1000 కోడి పిల్లలతో వ్యాపారం చేస్తే 9 లక్షల వరకి లాభాలు వస్తాయి.

# బీర సాగులో అద్భుతాలు.. లక్షల ఆదాయం.!



కూరగాయల సాగు, ఉత్పత్తిలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్. మన రైతులు ఎప్పటికప్పుడు అధునాతన పద్దతులు, సంకరజాతి విత్తనాలు ఉపయోగిస్తూ కూరగాయల సాగులో అధిక దిగుబడులు సాధిస్తున్నారు. పూర్వ బీర సాగు చేసిన రైతులు నేలపై పాటించేవారు. ఆ విధానంలో పెద్దగా దిగుబడులు వచ్చేవి కావు. నేడు కొందరు రైతులు అడ్డ పందిరి విధానంలో బీర సాగు చేస్తూ లక్షల్లో సంపాదిస్తున్నారు. శ్రీకాకుళం జిల్లా సోంపేట సమీపంలో మండపిల్లి గ్రామ రైతు పార్వతీశం బీర సాగులో అపార అనుభవం గడించారు. ఏటా మూడు పంటల బీర సాగు చేస్తూ ఆదర్శ రైతుగా నిలిచారు.

అడ్డు పందిరి విధానంలో అధిక దిగుబడులు

నెల రోజులు పాకిన మొక్కలను అడ్డు పందికి పాకిస్తారు. ముందుగా అవు కర్రలు వాటిని అల్లుతూ లంగరు వైరు చుట్టి వాటికి బీర మొక్కలను పాకిస్తున్నారు. తీవ్రమైన గాలులు వచ్చినా అడ్డు పందిరి పడిపోకుండా కట్ట కర్రలు ఉపయోగిస్తున్నారు. లంగరు తీగ కేజీ రూ.300 ఉంటుంది. 25 సెంట్ల భూమికి 5 కేజీలు అవసరం అవుతుంది. అంటే 25 సెంట్లకు రూ. 1500 ఖర్చవుతోంది. లావు తాడు మరో 5 కేజీలు అవసరం ఉంటుంది. నెల రోజులు నేలపైన పాకిన మొక్కలను లంగరు వైరుకు పాకిస్తున్నారు. దీని వల్ల దిగుబడులు బాగా పెరుగుతున్నాయి. కాయ కోయడం కూడా చాలా తేలిక. 75 రోజులకే బీర లో మంచి దిగుబడులు తీయవచ్చని పార్వతీశం తెలిపారు. పంట వేసిన రెండున్నర నెలల నుంచి ఆ తరవాత మూడు నెలల వరకు దిగుబడి వస్తుంది. ఇలా 105 రోజుల పాటు రోజు విడిచి రోజు బీర కాయల దిగుబడులు వస్తున్నట్టు రైతు పార్వతీసం వారి అనుభవాలను పంచుకున్నారు.

ఈస్ట్ కోస్ట్ కంపెనీకి చెందిన రామా అనే వెరైటీ బీరను సాగు చేసి ఎకరాకు రూ.2 లక్షల ఆదాయం తీస్తున్నారు. 25 సెంట్లలో రోజు మార్చి రోజు వంద కేజీల దిగుబడి వచ్చిందని రైతు తెలిపారు. కిలో రూ.40కి విక్రయించారు. 25 సెంట్లలో 30 క్వింటాళ్ల దిగుబడి సాధిస్తున్నారు. ఇలా సగటున కిలో రూ.30 ధర అనుకున్నా 25 సెంట్లలో రూ.90 వేల ఆదాయం సంపాదిస్తున్నారు.

సొరసాగులో రైతు దిట్ట

సొర, బెండ సాగుతో ఏటా రూ.2 లక్షలు సంపాదిస్తున్నారు.కేవలం 90 సెంట్ల భూమిలో మూడు రకాల కూరగాయలు సాగు చేస్తూ సంవత్సరం పొడవునా దిగుబడులు సాధిస్తున్నారు. ఏటా మూడు పంటలు, మూడు రకాల కూరగాయల సాగుతో ప్రతి రోజూ ఆదాయం వస్తోందని రైతు పార్వతీశం చెబుతున్నారు. పొలం వద్దకే వచ్చి వ్యాపారులు కొనుగోలు చేసి తీసుకెళుతున్నారని ఆయన చెప్పారు.

# సేంద్రియ వ్యవసాయంలో చెరుకు సాగు చేయడం ఎలా ?

నీటి సదుపాయం ఉన్న మెరక భూములు లేదా తోట భూములు అనువైనవి. తేమను పోషకాలను ఎక్కువగా నిలుపుకోలేని తెలికనేలలను సేంద్రియ పదార్థాలువేసి అభివృధి పరచి చెఱకు నాటు కోవాలి . సారహీనమైన, లోతు తక్కువ కలిగి నేల పైపోరా గట్టి పడే భూము లను లోతైన దుక్కిచేసి ఎకరాకు 1 టన్ను పొడిగా చేసిన వేరుసెనగ తొక్కలను లేక వారి ఊక వేసి అభివృద్ధి పరచుకోవాలి . పాల చౌడభూముల్లో చెఱకు నాటేటపుడు, ముందుగా లవణాలను మురుగు నీటి కలవ ద్వారా తిసివేయాలి. లవణ పరిమితి నేలలో సెంటి మీటరుకు 2 మీలీ మోస్ లకన్నా ఎక్కువ ఉండకూడదు. క్షారభుములకు జిప్సం వేసి అభివృధి పరచి నాటుకోవాలి రేగుర్ నేలలో నిజామాబాదు, చల్క భూముల్లో 45 సెం.మీ. వరకు లోతు దుక్కి చేస్తే వేళ్ళ వ్యాప్తి బాగా ఉంటుంది.

పూత పూయని చెరుక చిగురు భాగంగాని, 7-8 నెలల వయస్సు గల లేవడి తోటల చెరుకును గాని మూడు కళ్ళ ముచ్చెలుగా కొట్టి విత్తనంగా వాడాలి . లేవడి తోటలను పెంచేందుకు ముదురు తోగుల నుంచి సేకరించిన గడలను మొదలు, చివర 1/3 భాగాలకు తీసివేసి మూడు కళ్ళ ముచ్చెలుగా చేసి, వేడి నీటిలో 52 సెల్సియస్ వద్ద 30 నిముషాలు లేదా తేమతో మిళితమైన వేడి గాలి 54 సెల్సియస్ వద్ద 4 గంటలు విత్తన శుద్ధి చేయాలి . వేడి నీటి విత్తన శుద్ధి ద్వారా కాటుక, గడ్డిదుబ్బ, ఆకుమాడు తేగుళ్ళను అరికట్టవచ్చు.

%కోస్తా ఆంధ్రాలో జనవరి %--% మార్చి మాసాల్లో, తెలంగాణాలోని ఎక్సాలి పంటను డిసంబర్ జనవరిలో ఆడాల్సి ఆగష్టు, సెప్టెంబర్లోను, రాయలసీమ ప్రాంతంలో జనవరి, ఫెబ్రవరిలోను నాటుకోవచ్చు. ముందుగా ఆడుటకు నవంబరు, జనవరి , మధ్యకాలంలో ఆడుటకు ఫెబ్రవరి %--% మార్చి, ఆలస్యంగా ఆడుటకు మార్చి లో అనువైన రకా నేలను 25-30 సెం .మీ లోతు వరకు ఇనుప నాగలితో దున్ని మెత్తటి దుక్కి చేయాలి 4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. చదును చేసిన తరవాత కాలువలను, బోదెలను రిడ్జర్ లేదా రెక్కల నాగలితో వేసుకోవాలి. కాలువ వెడల్పు 30 సెం .మీ లోతు 20 సెం మీ వుండాలి . చాళ్ళ మద్య స్వల్పకాలిక 80 సెం .మీ మద్యకాలిక రకాలకు 90 సెం .మీ ఆలస్యంగా వర్షాధారంగా నాటే చెఱకు కు 60 సెం.మీ ఎడం ఉండాలి.

పచ్చిరొట్ట ఎరువులు:

పొలంలో పైరు లేనపుడు పచ్చిరొట్ట పైర్లు జనుము, జీలుగ, పిల్లి పెసర పెంచుకొని 50 శాతము పుత దసలో ఉన్నపుడు భూమిలో కలియ దున్నాలి.

సేంద్రియ ఎరువులు:



4-6 వారాలకు ముందు ఎకరాకు 10 టన్నుల పశువుల ఎరువు లేదా 5 టన్నుల బాగా ఆరిన పొడి ఫిల్టర్ మడ్డి వేసి కలియ దున్నాలి. నత్రజని నందించే జీవన ఎరువులైన అజటోబాక్టర్ 2 కిలోలు ఎకరాకు లేదా అజోస్పైరిల్లం 4 కిలోలు ఎకరాకు 500 కిలోల పశువుల ఎరువులో కలిపి 2 దఫాలుగా నాటిన మూడవ రోజున సగభాగం నాటిన 45 వ రోజున మిగిలిన సగభాగాన్ని వేసుకోన్నట్లితే నత్రజని ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు తగ్గించుకోవచ్చు. అలాగే ఎకరాకు 4 కిలోల ఫాస్ఫో బాక్టీరియా ముచ్చెలు నాటిన తరువాత ఆరవ రోజున జివ తడి ఇచ్చేముందు వేసుకుంటే భాస్వరపు ఎరువుల్లో షుమారు 25 శాతం వరకు ఆదా చేయవచ్చు.

పంట మొదటి నాలుగు నెలల్లో బాల్యదశ ఆరు రోజులకొకసారి, పక్వదశలో నవంబరు నుండి చెఱకు నరికే వరకు మూడు వారాలకొకసారి నీరు పెట్టాలి. బిందు సేద్యపద్ధతి అవలంభించడం వలన పరిమిత నీటి వనరులను పొదుపుగా వాడుకోవచ్చును జంట పాళ్ళ పద్దతిలో 2.5లి3.5 చెరుకు సాగు చేసినప్పుడు, బిందు సేద్యపద్ధతి లో ఖర్చును తగిన్చుకోవచ్చును. నీటి ఎద్దడి పరిస్థితుల్లో చెరుకు నాటిన 3 వ రోజు ఎకరాకు 1.25 టన్నుల చొప్పున చెత్త కప్పటం ద్వారా భూమిలోని తేమ త్వరగా కోల్పోకుండా నివారించడంలో బాటు కలుపు, పీక పురుగుల ఉదృతి తగ్గించవచ్చు . ఈ యూరియా, మ్యురేట్ ఆఫ్ పోటాష్ 2.5 శాతాన్ని పైరు మీద పిచికారి చేయాలి . చెరువుల క్రింద వర్షాధారంగా సాగుచేసినపుడు, చెఱకు తోటకు బాల్య దశలో మొదటి తడిపెట్టిన 30 రోజులకు రెండవ తడిని పెట్టడం మంచిది వర్షాకాలంలో తోటల్లో నీరు నిల్వకుండా చూడాలి. మురుగునీటి కాల్వల ద్వారా గాని, నత్తగుల్ల లేదా ఆర్కిమెడిస్ సు ద్వారా నీటిని త్వరగా తీసివేయాలి. సాగునిటిలో లవణాల సాంద్రత అధికంగా ఉన్నపుడు 2 మి.ల్లీ మోస్లు సెం.మీ.కు, సోడియం కార్బోనేట్ అవశేషం లీటరు కు 5 మి.ల్లీ ఈక్వివలెంట్ల కన్నా అధికంగా ఉన్నపుడు పంచదార దిగుబడులు రసనాణ్యత తగ్గుతాయి.

## ఎడిటోరియల్

# పాతాళానికి దీదీ ప్రతిష్ఠ

పశ్చిమ బెంగాల్‌లో 25,753 మంది ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది నియామకాలను రద్దు చేస్తూ కోల్ కతా హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను సమర్థిస్తూ భారత సుప్రీం కోర్టు 2025 ఏప్రిల్‌లో ఇచ్చిన రూలింగ్ రాష్ట్రంలో రాజకీయంగా, సామాజికంగా తీవ్రమైన గందరగోళానికి దారితీసింది. 2016లో పశ్చిమ బెంగాల్ స్కూల్ సర్వీస్ కమిషన్ ఈ నియామకాలు జరిపింది. ఈ ప్రక్రియలో తీవ్రంగా అవకతవకలు జరగడంతో ఈ తీర్పు వచ్చింది. నియామకాల ప్రక్రి య పూర్తిగా మోసపూరితంగా ఉందని కోర్టు నిర్ధారణకు వచ్చింది. పశ్చిమ బెంగాల్ ప్రభుత్వంపై అశనిపాతం సుప్రీం కోర్టు తీర్పు ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తృణమూల్ కాంగ్రెస్ ప్రభుత్వానికి పెద్ద ఎదురుదెబ్బ. ప్రభుత్వం అవినీతి ఆరోపణల్లో కూరుకుపోయిందనితేల్చిచెప్పినట్లయింది. ప్రస్తుతం నిర్బంధంలో ఉన్న మాజీ విద్యాశాఖ మంత్రి పార్థ చటర్జీ, టిఎంసిలో ఉన్నత స్థాయి నాయకుల ప్రమేయంతో ఈ కుంభకోణం జరగడం రాజకీయంగా తీవ్రనష్టం చేకూర్చింది. ముఖ్యంగా ప్రతిపక్ష భారతీయ జనతా పార్టీ, సిపిఎం వంటి పార్టీలు ఈ తీర్పును తమకు అనుకూలంగా ఉపయోగించుకుని, టిఎంసి పూర్తిగా అవినీతిమయం అని ఆరోపిస్తున్నాయి. దీంతో భవిష్యత్‌లో ఎన్నికలకు ముందే మమత పార్టీ ప్రతిష్ఠ మరింత దిగజారే అవకాశం ఉంది. సుప్రీం కోర్టు తీర్పుతో ప్రతిపక్షాలకు బ్రహ్మాస్త్రం దొరికినట్లయింది. అమిత్ మాల్వియ, సంబిత్ పాత్ర వంటి నాయకులు దీనిని నగదు కొట్టు –జాబ్ పట్టు అన్న కుంభకోణంగా చిత్రీకరించడమే కాక, టిఎంసి అధికార దుర్వినియోగానికి నిదర్శనంగా చూపుతున్నారు. బెంగాల్‌లో విద్యాబోధన గొప్ప గౌరవంగా భావిస్తారు. పట్టణ, సెమీ అర్బన్ ప్రాంతాలలో ప్రతిపక్షాల ప్రచారం ప్రభుత్వానికి దెబ్బే. ఇటీవల కాలంలో రాష్ట్రంలో సిపిఎం ప్రభావం క్షీణించింది, అయినా ఆ పార్టీ టిఎంసి విద్యా వ్యవస్థను నిర్వహిస్తున్న తీరును తూర్పారబడుతోంది. పారదర్శకత లోపించిందని ఆరోపిస్తోంది. బెంగాల్‌లోని గ్రామీణ ప్రాంతాలలో టిఎంసి బలమైనదే. అయినా ప్రతిపక్షాల విస్తృత ప్రచారం వల్ల ప్రభుత్వపాలనపై వ్యతిరేకత పెరగవచ్చు. సిఎం మమతా బెనర్జీ తీర్పును బహిరంగంగా తిరస్కరించినా, దానిని అమలు చేస్తామని హామీ ఇవ్వడం తీర్పును రాజకీయంగా ప్రేరేపించబడినదిగా చిత్రీకరించడం ఆమె వ్యూహాన్ని సూచిస్తోంది. బిజెపి, సిపిఎంలను ఆమె దుమ్మెత్తిపోస్తూ బెంగాల్‌లో విద్యా వ్యవస్థను అణగదొక్కడానికి కుట్ర జరుగుతోందని ఆరోపిస్తూ, ఆ పార్టీల నిందలను తిప్పికొట్ట లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. అయితే, ఆమె వ్యాఖ్యలు–న్యాయవ్యవస్థ నిష్పాక్షికతను ప్రశ్నించడం వల్ల న్యాయ వ్యవస్థలో ఉద్రిక్తతలు పెరిగే ప్రమాదం –మున్ముందు ఆమె పాలనపై మరింత స్క్రూటినీ జరిగే అవకాశం ఉంది. టిఎంసి సర్కార్‌కు సవాళ్లే మూడు నెలలలోపు కొత్త నియామక ప్రక్రియ చేపట్టాలని కోర్టు ఇచ్చిన ఆదేశం రాష్ట్ర ప్రభుత్వానికి పెను సవాల్‌గా నిలుస్తోంది. కొత్త ప్రక్రియలో పారదర్శకతను నిర్ధారించడం, మరింత పకడ్బందీగా నిర్వహించడంతోపాటు ప్రజల్లో విశ్వాసాన్ని పునరుద్ధరించుకోవడం చాలా కీలకం. మళ్లీ ఏదైనా తప్పు జరిగితే సంక్షోభం మరింత జటిలమవుతుంది.

ఈ తీర్పు ఒక్క రోజులో వేలాది మందిని నిరుద్యోగులుగా మార్చేసింది. నిరుద్యోగ సమస్యను పరిష్కరించవలసిందిగా టిఎంసిపై రాష్ట్ర వ్యాప్తంగా ఒత్తిడి పెరగవచ్చు. అలాగే ఇది తిరిగి ప్రజాదరణ పొందేందుకు పలు ప్రజాకర్షణ చర్యలకు దారి తీసే అవకాశం ఉంది. ఒక్కసారిగా 25 వేల మందికి పైగా ఉద్యోగుల తొలగింపు బాధిత టీచర్లు, బోధనేతర సిబ్బందికి తీవ్ర మనస్తాపాన్ని మిగిల్చింది. వీరిలో న్యాయబద్ధంగా నియమింపబడినవారు ఎందరో. ప్రతాప్ రాయ్ చౌదరి, తంపి ఆలం వంటి వారు తమ వ్యాసాలలో ఉపాధి కోల్పోయిన వారి ఆర్థిక, భావోద్వేగాలు, ఎదుర్కొనే నష్టాలు, ఇఎంఐలు, కుటుంబాలపై ఆధారపడిన వారి అనిశ్చిత భవిష్యత్‌ను వివరించారు. సామూహిక తొలగింపు ప్రజల్లో నిరాశా నిస్పృహలు కలిగించే ప్రమాదం ఉంది. వీరిలో సమస్యపై ప్రభుత్వం దృష్టి పెట్టని పక్షంలో నిరసనలకు, సామాజిక అశాంతికి దారితీసే అవకాశం ఉంది.పశ్చిమ బెంగాల్‌లో మహిళలు విద్యాబోధన పట్ల మక్కువ చూపుతారు. ఈ వృత్తికే వారి ప్రథమ ప్రాధాన్యం. మహిళా సాధికారతకు, ముఖ్యంగా సామాజికంగా గౌరవం కలిగించే వృత్తిగా భావిస్తారు. ఈ తీర్పు మహిళా టీచర్లలో తీవ్రమైన అశాంతిని రగిల్చింది.

# చేనేతల్లో బహుముఖ ప్రజ్ఞ



%గంటల తరబడి శ్రమిస్తేనే నోట్లోకి ఒక ముద్ద. సృజనాత్మక కళాకృతులను ప్రపంచానికి అందించాలనే ఒక దృఢ సంకల్పం. మగ్గాల నుంచి ఆధునిక మరమగ్గాల వరకు ఏ మిషనరీని ఉపయోగించినా నేతన్న చేయి లేకుంటే వస్త్రంగా ఆకృతి దాల్చదు. నాటి నుండి విభిన్న పరిణామాల అనంతరం రకరకాల వస్త్రాలుగా రూపుదిద్దుకొని, అద్దకంతో సొబగులు అద్దుకొని మార్కెట్లో ఆవిష్కరించబడుతున్నాయి. ఆ క్రమంలో అనేక సృజనాత్మక మేధస్సుతో కళలు చోటుచేసుకోవడం ఒక గొప్ప విషయం. చేతి రుమాల నుంచి మొదలుకొని పట్టువస్త్రాల వరకు అనేక విభాగాలలో ఒక్కో ఆవిష్కరణలో ఒక్కో ప్రత్యేకతను సంతరించుకుంటాయి. తెలంగాణ రాష్ట్రంలో అత్యధికంగా మరమగ్గాలు ఉన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో పద్మశాలి వర్గం నేతవృత్తిని నమ్ముకొని పరిశ్రమలతో జీవనోపాధి పొందుతున్నాయి. కష్టపడి పని చేసి చేనేత కార్మికులు కొందరు యజమానుల వరకు ఎదిగారు. ఆ క్రమంలో అనుకూల, ప్రతికూల పరిస్థితుల కారణంతో అనేక మార్పులు సంభవించడం సిరిసిల్ల పరిశ్రమ వర్గాలలో సహజంగా ఉన్నాయి.ఇతర వృత్తులలో కంటే చేనేత వృత్తిలో కార్మికుడు ఏకధాటిగా గంటల పాటు శ్రమను వెచ్చిస్తేనే గాని ఒక ఆకృతి ముందుకు రాదు. సునిశితమైనటువంటి డిజైన్లు, అనేక సాంకేతిక విభాగాలను మిషనరీల ద్వారా అనుబంధ పరిశ్రమల కూర్పుతో ప్రత్యేకమైనది. స్పెండల్ మిషన్లు, వార్పిండ్లు, డయింగులు, లూమ్స్, ట్విస్టింగ్ మిషన్లు, సైజింగ్‌లు, ప్రాసెసింగ్ యూనిట్లు, ఫినిషింగ్ విభాగాలు ఇలా అనేకమైనటువంటివి వస్త్ర పరిశ్రమలో ఉత్పత్తికి ప్రత్యేక మూలాలు. ఒక్కొక్క విభాగంలో పలు రకాల నైపుణ్యత కలిగిన కార్మికుల శ్రమ ప్రత్యేకంగా ఉంటుంది. చేనేతలు ప్రత్యేక అనుభవంతో కూడిన చేనేత కార్మికుని సృజనాత్మక ప్రత్యేకత. కాలక్రమేణా సాంకేతిక మిషనరీ విభాగాలలో ప్రత్యేకతలు ఎన్ని వచ్చినప్పటికీ చేనేత వస్త్ర ఉత్పత్తిలో నిబద్ధతతో కూడిన కార్మికశక్తి ఎక్కువ శాతంగా కేంద్రీకృతమైంది. సిరిసిల్ల ప్రాంతంలో తయారైన వస్త్రాలు దేశం నలుమూలల్లోకి వెళ్లి బహుళజాతి కంపెనీల ఉత్పత్తుల పోటీకి సరసన నిలిచి 'అగ్గిపెట్టలో చీర'ను సృష్టించిన ఘన చరిత్ర సిరిసిల్లకే దక్కింది.యజమాని నుండి కార్మికుని వరకు మధ్యలో కలిగిన అనేక విభాగాలలో వ్యవస్థ సమ్మేళితంగా మనుగడ సాగుతున్న క్రమంలో.. కార్మికులు, ఆసాములు, యజమానులు మూడు దశల్లో పరిశ్రమ విరాజిల్లుతుంది. మొదటగా కొన్ని ఏళ్ల శ్రమతో కార్మికుడిగా మొదలై ఆసాములుగా, యజమానులుగా ఎదిగిన వారు ఉన్నారు. కుటీర పరిశ్రమలోని అనేక మూలాలలో వారి మధ్య అనుబంధం కనిపిస్తుంది. నేతవృత్తిని నమ్ముకున్న కుటుంబాలలో ఇంటిల్లిపాది శ్రమించి వస్త్రోత్పత్తిలో భాగమవడం సిరిసిల్ల నేత పరిశ్రమలో ఒక ప్రత్యేకం. పద్మశాలి సామాజిక వర్గానికి చెందిన సిరిసిల్ల నేత వర్గంలో అనేక ఏళ్లుగా ఉత్పత్తిలో మాంద్యంను అనేక సార్లు ఎదుర్కొన్నారు. అయినా వాళ్లు నమ్ముకున్న వృత్తిని వీడలేదు. చేనేత బతుకు జీవన పోరాటంలో నిత్యం ఒక ఆవిష్కరణ కోసం అన్వేషణ జరుగుతూనే ఉంటుంది.ఆనాడు చేనేత మగ్గం ద్వారా ఉత్పత్తి గావించి అనేక అద్భుతాలు సృష్టించారు. నేడు ఆధునిక రేపర్ లూమ్స్‌పై కూడా వారి మార్కును చాటుకున్నారు. కాలక్రమేణా అనేక కొత్త ఉత్పత్తి యంత్రాలు రూపుదాల్చుకున్ననూ మార్కెట్ ఎగుడు దిగుడు పరిస్థితులను ఎదుర్కోవడం వారికి తప్పలేదు. అందుకు ప్రత్యేక కారణంగా ఒకసారి పరిశీలిస్తే దేశంలో బొంబై, సూరత్, సోలాపూర్, అహ్మదాబాద్, గుజరాత్, భీవండిలలో వస్త్ర ఉత్పత్తి కేంద్రీకృతమైన విషయం అందరికీ తెలిసిందే. సిరిసిల్ల వస్త్ర ఉత్పత్తి పరిశ్రమతో దేశంలో ప్రసిద్ధి చెందిన వస్త్ర ఉత్పత్తి కేంద్రాలను పోల్చి చూస్తే అనేక వ్యాపార ఉత్పత్తి విభాగాలు భిన్నంగా ఉంటాయి. అందుకు ప్రత్యేక కారణంగా చెప్పాలంటే సిరిసిల్లకు రవాణా సదుపాయాలలో రైలు మార్గం లేకపోవడం, పెద్ద మార్కెట్లకు అనుసంధానంగా లేకపోవడం ఇది ఒక వెనుకబాటు అని చెప్పవచ్చు.ముడిసరుకులు గానీ, తయారైన ఉత్పత్తులు గానీ ఎగుమతి దిగుమతి విషయంలో నేరుగా సంబంధాలు పెద్ద మార్కెట్లతో లేకపోవడం జరుగుతుంది. తయారైన వస్త్రాన్ని ఇతర రాష్ట్రాల మార్కెట్లలోకి నేరుగా గతంలో ప్రస్తుతం ఎగుమతి చేస్తున్నప్పటికీ ఆశించిన ఫలితాలు దక్కకపోవడం గమనార్హం. సిరిసిల్లలో టెక్స్‌టైల్ పార్క్, అపెరల్ పార్కు కలవు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్‌విఎం, చీరల తయారీ, మ్యాక్స్ సొసైటీలు, నూలు డిపో ఇలా సిరిసిల్ల నేత వర్గాలకు ఇచ్చి ఊరట కలిగించాయి. మరిన్ని పథకాలను కూడా ప్రభుత్వాలు ఎప్పటికప్పుడు కొత్త విధానాలను కూడా సిరిసిల్ల నేత వర్గానికి అందివ్వడం ప్రభుత్వాలు చేస్తున్న కృషికి నిదర్శనం. నైపుణ్యత, కళాత్మకతలతో పాటు వృత్తిపై బాధ్యతతో శ్రమించి పని చేసే తత్వం కలిగిన నేత వర్గానికి ఆదరించే అవకాశాలు, పథకాలు పెద్దపీట వేస్తున్నాయి.

# మహమ్మారి వ్యాధిలో మరో రకం!



%మధుమేహం అనేది ఇవాళ కొత్తగా వెలుగు చూసిన వ్యాధి కాదు. దశాబ్దాల తరబడి ప్రపంచవ్యాప్తంగా కోరలు చాస్తూ, వేల సంఖ్యలో ప్రాణాలు కబళిస్తోంది ఈ మహమ్మారి. హిందూ, ఈజిప్టు ప్రాచీన గ్రంథాలలో సైతం ఈ వ్యాధి ప్రస్తావన ఉందంటే ఇది ఎంత పురాతనమైనదో అర్థం చేసుకోవచ్చు. ఇప్పుడు గోరుచుట్టుపై రోకటి పోటులా ఈ వ్యాధిలోనే మరో రకం బయటపడటం, అది ప్రాణాంతకమని వైద్యనిపుణులు పదేపదే హెచ్చరికలు జారీ చేస్తూ ఉండటం ఆందోళన కలిగిస్తోంది. మధుమేహంలో టైప్ 1, టైప్ 2 అనే రకాలు ఉన్నాయని మాత్రమే అందరికీ తెలుసు. కానీ, కొత్తగా టైప్ 5 రకం బయటపడినట్లు ఇంటర్నేషనల్ డయాబెటిస్ ఫెడరేషన్ (ఐడిఎఫ్) ఇటీవల అధికారికంగా ప్రకటించింది. బ్యాంకాక్‌లో జరిగిన సదస్సులో ఐడిఎఫ్ ప్రతినిధులు టైప్ 5 లక్షణాల గురించి వివరిస్తూ, పోషకాహార లోపంతో ఈ వ్యాధి పొడసూపుతోందనడం ఆశ్చర్యం కలిగిస్తోంది.

అమితాహారం తీసుకోవడం మధుమేహ కారకాల్లో ఒకటి కాగా, పోషకాలు లోపించడమూ మధుమేహానికి దారితీస్తుందనడం ఆశ్చర్యం కాక మరేమిటి? సాధారణంగా 40 ఏళ్ల పైబడినవారిలోనే మధుమేహ లక్షణాలు బయటపడటం కద్దు కాగా, టైప్ 5 రకానికి 19 ఏళ్ల లోపు యువత ఎక్కువగా లోనవుతున్నట్లు ఐడిఎఫ్ స్పష్టం చేస్తోంది. టైప్ 1, టైప్ 2 రకాలను మందులు లేదా ఇంజెక్షన్లతో అదుపు చేసే అవకాశం ఉండగా, టైప్ 5 మధుమేహాన్ని గుర్తించడమూ, నయం చేయడమూ కూడా కష్టమేనన్నది వైద్యనిపుణుల అభిప్రాయం. ఆహారపు అలవాట్లు, శారీరక వ్యాయామ లేమి, జన్యుపరమైన కారణాల వల్ల ఎక్కువగా సంక్రమించే మధుమేహ వ్యాధికి ఆసియా దేశాలే చిరునామాగా మారాయి. అందులోనూ చైనా, ఇండియా, పాకిస్తాన్‌లదే అగ్రస్థానం. ప్రపంచవ్యాప్తంగా 50 కోట్ల మంది మధుమేహ వ్యాధిగ్రస్థులు ఉండగా, ఒక్క మన దేశంలోనే ఆ సంఖ్య ఏడున్నర కోట్లకు పైగా ఉన్నట్లు అంచనా. అంతెందుకు, పాతికేళ్లలోపు వయసున్న ప్రతి నలుగురిలోనూ ఒకరికి టైప్ 2 డయాబెటిస్ ఉన్నట్లు ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసిఎంఆర్) లెక్కగట్టడం కలవరం కలిగించే విషయమే.1980లో ప్రపంచవ్యాప్తంగా 10.8 కోట్ల మంది మధుమేహ రోగులు ఉండగా, 2014 నాటికి ఈ సంఖ్య 40 కోట్లకు పెరిగిందంటే ఈ వ్యాధి విస్తరణ ఎంత ప్రమాదకరంగా ఉన్నదో అర్థం చేసుకోవచ్చు. ఇక తెలుగు రాష్ట్రాలలోనూ మధుమేహ విస్తృతి అంతకంతకూ ఎక్కువవుతోంది. మధుమేహ వ్యాధిగ్రస్థుల సంఖ్యలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే మూడో స్థానంలో ఉందన్న సంగతి విస్మరించరాని విషయం. టైప్ 5 డయాబెటిస్ ను 1955లో తొలిసారిగా జమైకాలో గుర్తించినట్లు చెబుతున్నారు. దీనిని ఒక విభిన్నమైన మధుమేహంగా 1985లో ప్రపంచ ఆరోగ్య సంస్థ వర్గీకరించింది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా టైప్ 5 డయాబెటిస్ బారినపడిన వారి సంఖ్య రెండున్నర కోట్లకు పైమాటేనని వైద్యులు చెబుతున్నారు.

పోషకాహార లేమి కారణంగా ఈ వ్యాధి సంక్రమిస్తున్నట్లు వైద్యుల పరిశోధనలలో తేలిన నేపథ్యంలో పేదలే ఎక్కువగా దీనిబారిన పడే ప్రమాదం ఉంటుంది.వైద్య నిపుణులు చెబుతున్న దానిని బట్టి టైప్ 5 రకం మధుమేహాన్ని గుర్తించేందుకు, నిర్ధారించేందుకు అవసరమైన విధానాలపై విస్తృత పరిశోధనలు జరగవలసిన అవసరం ఉంది. మొదటి రెండు రకాలకు ఈ కొత్త రకం తోడై, ప్రజల ప్రాణాలను కబళించక ముందే ప్రభుత్వాలు మేలుకొనడం మంచిది. వైద్య పరిశోధనలకు నిధులు కేటాయించడంతోపాటు ఈ సరికొత్త రకం వ్యాధి గురించి ప్రజలలో విస్తృత అవగాహన కల్పించడం అత్యంత అవసరం. ఇటీవల చెన్నైలో ఏర్పడిన డయాబెటిస్ బయో బ్యాంకుల వంటివి దేశవ్యాప్తంగా విస్తరించాలి. జీవనమూనాలను సేకరించి ప్రాసెస్ చేయడం, నిల్వ చేయడంతోపాటు ఐసిఎంఆర్ తోడ్పాటుతో పరిశోధనలు సాగించే బయో బ్యాంకులు మధుమేహంపై యుద్ధం చేయడంలో భవిష్యత్తులో కీలక పాత్ర పోషిస్తాయడంలో సందేహం లేదు. చిన్నపామునైనా పెద్ద కర్రతో కొట్టాలంటారు. నియంత్రణే గానీ నివారణ లేని మధుమేహం ముప్పునుంచి భావిభారతాన్ని తప్పించేందుకు పటుతరమైన కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం ప్రభుత్వాల ప్రథమ కర్తవ్యం.

# మూతపడ్డ ఢిల్లీ విమానాశ్రయం

ప్రయాణికులకు విజ్ఞప్తి. ఇవాళ్టి నుంచి ఢిల్లీ ఇందిరాగాంధీ అంతర్జాతీయ ఎయిర్‌పోర్టు టెర్మినల్ 2ను మూసివేశారు. నిర్వహణ పనుల కారణంగా టెర్మినల్ 2 వద్ద కార్యకలాపాలను నిలిపివేస్తారు. విమానాశ్రయంలోని టెర్మినల్ 1, టెర్మినల్ 3 నుండి మాత్రమే నడుస్తాయి. సరికొత్త సౌకర్యాలతో టెర్మినల్ 2 రూపుదిద్దుకోనుంది. దీనిపై ప్రయాణికులను ముందుగా అప్రమత్తం చేశారు. కొత్తగా ఆధునిక సౌకర్యాలతో టెర్మినల్ 2ను పునర్నిర్మించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నారు%దేశరాజధాని ఢిల్లీ ఎయిర్‌పోర్టులో టెర్మినల్ 2 మూతపడింది.. టెర్మినల్ 2%ొ%. ఇతర రెండు టెర్మినల్స్ (టీ1, టీ3) తో పోలిస్తే నాణ్యత ప్రమాణాల్లో వెనుకబడి ఉందని ప్రయాణీకుల నుంచి విమర్శలు వస్తున్న నేపథ్యంలో విమానాశ్రయ అభివృద్ధిపై దృష్టి పెట్టింది జీఎంఆర్ సంస్థ. ప్రస్తుతం టెర్మినల్-2 ఆధునీకరణ, నిర్మాణ పనుల కారణంగా టెర్మినల్ 2 ఆపరేషన్స్ నిలిపివేశారు అధికారులు. మూడున్నర నెలల పాటు జులై 31 వరకు %ు%2 టెర్మినల్ మూసి ఉండనుంది. ఈ టెర్మినల్‌ను మరింత అధునాతనంగా మార్చేందుకు విస్తృతమైన పునరుద్ధరణ పనులు చేపట్టాలని విమానాశ్రయాన్ని నిర్మించి, నిర్వహిస్తున్న సంస్థ జీఎంఆర్ గ్రూపు భావించింది. ప్రస్తుతం అభివృద్ధి పనుల్లో సెల్ఫ్ సర్వీస్ బ్యాగేజీ కియోస్క్‌లు, బ్యాగేజీ నిర్వహణ వ్యవస్థలు, సెల్ఫ్-చెక్-ఇన్ సౌకర్యాలు వంటివి ఉన్నాయి. ఈ మార్పుల తర్వాత టెర్మినల్-2ను అంతర్జాతీయ కార్యకలాపాలు నిర్వహించే టెర్మినల్-3 (%ు%3)కు కొనసాగింపుగా.. లేదా గతంలో మాదిరి డొమెస్టిక్ సేవల కోసం వినియోగించే అవకాశం ఉంది. ప్రస్తుతం ప్రతిరోజూ %ు%2 నుంచి 270 విమానాలు ఆపరేషన్స్ నిర్వహిస్తాయి..ఇప్పుడు ఇవన్నీ %ు%1 నుంచి సేవలను కొనసాగించనున్నాయి. %ు%1 టెర్మినల్ లో ప్రయాణికుల రద్దీ పెరగకుండా విమాన సర్వీసులకు అంతరాయం కలగకుండా ఏర్పాట్లు చేశారు ఎయిర్‌పోర్ట్ అధికారులు. ఇందిరా గాంధీ ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టుగా ప్రసిద్ధి చెందిన ఢిల్లీ విమానాశ్రయంలో మొత్తం మూడు టెర్మినళ్లు ఉన్నాయి. ఇందులో టెర్మినల్-1, టెర్మినల్-2 నుంచి దేశీయ విమాన సర్వీసులు నడుస్తుండగా.. టెర్మినల్-3లో డొమెస్టిక్‌తో పాటు ఇంటర్నేషనల్ విమాన సర్వీసులు నడుస్తున్నాయి. ఈ మూడు టెర్మినళ్లలో 2, 3 టెర్మినళ్లు ఒకదానికి ఆనుకుని మరొకటి పక్కపక్కనే ఉన్నాయి. రెండింటికీ ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్ మెట్రో రైల్ సదుపాయం కూడా ఉంది.ఢిల్లీ విమానాశ్రయంలో ప్రపంచంలోని అగ్రశ్రేణి విమానాశ్రయాల్లో ఒకటిగా.. వరుసగా ప్రపంచ ర్యాంకింగ్‌లోనూ అగ్రస్థానంలో కొనసాగుతూ వస్తోంది. అంతర్జాతీయ ప్రమాణాలతో ఆధునిక హంగులతో ఉండే ఈ విమానాశ్రయంలో సేవల్లో నాణ్యత, సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించుకుని ప్రయాణికులకు సులభతరమైన చెక్ ఇన్ సేవలు అందించడం వంటివి ఎన్నో ఇక్కడ లభ్యమవుతాయి. చేతిలో ఎలాంటి ధృవపత్రాలను చూపించాల్సిన అవసరం లేకుండా డిజియాత్ర వంటి టెక్నాలజీతో ప్రయాణికుడి మొబైల్ ఫోన్, ముఖం స్కాన్ చేయడం ద్వారా అతడి గుర్తింపును నిర్ధారించుకుని గేట్లు తెరుచుకునే సదుపాయం కూడా ఇక్కడ ఉంది. అయితే ఇవ్వన్ని %ు3,ు%1 టెర్మినల్ వద్ద మాత్రమే అందుబాటులో ఉన్నాయిటీ-2 మూసివేతతో, ఈ టెర్మినల్ నుంచి నడిచే 122 ఇండిగో విమానాలు టెర్మినల్ 1 (టీ1) కి మారనున్నాయి. ఈ మధ్యనే టెర్మినల్-1ను విస్తరించడంతో పాటు మరింత ఆధునీకరించిన విషయం తెలిసిందే. తద్వారా టెర్మినల్-1 నిర్వహణ సామర్థ్యం కూడా పెరిగింది. అంటే టెర్మినల్-2 మూసివేత కారణంగా ఇతర రెండు టెర్మినళ్లపై ఎలాంటి అదనపు భారం ఉండదు. కాకపోతే టెర్మినల్-2 ద్వారా ఇన్నాళ్లుగా ప్రయాణం చేస్తున్న ప్రయాణికులకు మెట్రో రైల్



సదుపాయం ఉండదు. టెర్మినల్-1 ను కూడా మెట్రో రైల్‌కు అనుసంధానం చేస్తున్నప్పటికీ.. మిగతా రెండు టెర్మినళ్ల మాదిరిగా నేరుగా ప్రత్యేక ఎయిర్‌పోర్ట్ లైన్‌తో కనెక్టివిటీ లేదు. దీంతో ఈ టెర్మినల్‌కు చేరుకోవాలంటే రోడ్డు మార్గంపైనే ఎక్కువగా ఆధారపడాల్సి వస్తోంది. అయితే టెర్మినల్-1 ఆధునీకరణ తర్వాత ఏటా 40 మిలియన్ల మంది ప్రయాణీకులను నిర్వహించే సామర్థ్యాన్ని కలిగి ఉంది. టీ2 నుంచి టీ1 కి విమానాల మార్పు కారణంగా, ప్రయాణీకులు తమ ఎయిర్‌లైన్స్‌తో ముందుగానే సంప్రదించి, విమాన షెడ్యూల్, టెర్మినల్ సమాచారాన్ని ధృవీకరించుకోవాల్సి ఉంటుంది. లేదంటే చివరి నిమిషంలో ఉరుకులు పరుగులతో తమ విమానాలను మిస్సయ్యే ప్రమాదం ఉంది.

ఢిల్లీ విమానాశ్రయాన్ని నిర్వహిస్తున్న జీఎంఆర్ గ్రూప్, బహుళ దశల్లో అభివృద్ధి పనులను చేపడుతోంది. కామన్వెల్త్ గేమ్స్ ముందు టీ-3 నిర్మాణం, 4వ రన్‌వే, భారతదేశంలో మొట్టమొదటి ఎలివేటెడ్ క్రాస్ టాక్సీవే వంటి అనేక ప్రాజెక్టులను పూర్తి చేసింది. తాజాగా టీ-2 పునరుద్ధరణ ద్వారా విమానాశ్రయాన్ని ప్రపంచ స్థాయి హబ్‌గా మార్చే దిశలో ముందడుగు వేస్తోంది.

# ఈ 55 లక్షల వాహనాలకు నో పెట్రోల్, డీజిల్..

ఈ 55 లక్షల వాహనాలకు నో పెట్రోల్, డీజిల్.. రోడ్డెక్కితే సీజ్.. ఆ ప్రభుత్వం కొత్త రూల్!
%చీవష ఎవఫ్ట్రఅఙ్రీవ ౯ాశీశ్రీఅఎఎ%: ఈ రోజుల్లో ట్రాఫిక్ రూల్స్ ఎప్పటికప్పుడు మారుతున్నాయి. రోడ్డు ప్రమాదాలను తగ్గించడం నుంచి కాలుష్య నివారణ వరకు వాహనాలపై చర్యలు చేపడుతున్నాయి ప్రభుత్వాలు. ఈ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో 55 లక్షల వాహనాల పై ప్రభావం పడనుంది..
మీరు ఢిల్లీలో నివసిస్తుంటే, మీకు 10 సంవత్సరాల పాత వాహనం ఉంటే, మీరు ఈ వార్త తెలుసుకోవడం చాలా ముఖ్యం. కాలుష్యాన్ని నియంత్రించడానికి ఢిల్లీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. కొత్త విధానాన్ని అందుబాటులోకి తీసుకువచ్చింది. మీ వాహనం పాతదైతే, పెట్రోల్ పంప్ నుండి పెట్రోల్ వేసుకోలేరని గుర్తించుకోండి. కొత్త నియమాలు, మార్గదర్శకాలు ఏమిటో తెలుసుకుందాం.
పాత వాహనాలకు సంబంధించి ఢిల్లీ ప్రభుత్వం ఒక కీలక నిర్ణయం తీసుకుంది. 2024 నుండి ఢిల్లీలో 10 సంవత్సరాల కంటే పాత డీజిల్ వాహనాలు, 15 సంవత్సరాల కంటే పాత పెట్రోల్/%జచీ+% వాహనాల రిజిస్ట్రేషన్ రద్దు చేసినట్లు రవాణా శాఖ మార్గదర్శకాలను జారీ చేసింది. ఈ నిబంధనల పరిధిలోకి వచ్చే వాహనాల సంఖ్య 55 లక్షలకు పైగా ఉంది. అంతేకాకుండా అటువంటి వాహనాలను బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ చేయడం పూర్తిగా నిషేధించింది.ఇప్పుడు కారు యజమానులు ఆశ్రయించగల కొన్ని ఎంపికలు ఉన్నాయి. బహిరంగ ప్రదేశాల్లో పార్కింగ్ నిషేధం తర్వాత, యజమానులు ప్రైవేట్ పార్కింగ్ స్థలాలను మాత్రమే ఉపయోగించుకోవచ్చు. మీ వాహనం 10 సంవత్సరాలు (డీజిల్) లేదా 15 సంవత్సరాలు (పెట్రోల్, %జచీ+%) పూర్తి చేసి ఉంటే, దానిని %చీజ=% నుండి బయటకు రావాలంటే ఒక సంవత్సరం లోపు %చీూజ% పొందడం తప్పనిసరి.
ఇది కాకుండా, స్క్రాపింగ్ కూడా చివరి ఎంపికగా అందుబాటులో ఉంది. మీరు స్వచ్ఛంద వాహన స్క్రాపింగ్ అప్లికేషన్ ద్వారా మీ వాహనాన్ని స్క్రాప్ చేస్తే కొత్త వాహనం కొనుగోలుపై మీకు మోటారు వాహన పన్ను మినహాయింపు లభిస్తుంది.
పెట్రోల్ వేయించుకోలేరు..
ఢిల్లీలో పాత వాహనాలను నడిపినా లేదా బహిరంగ ప్రదేశాల్లో పార్క్ చేసినా, మీకు రూ.5,000 నుంచి రూ.10,000 వరకు జరిమానా విధించవచ్చు. అలాగే, మీ వాహనాన్ని కూడా జప్తు చేయవచ్చు. ఢిల్లీ ప్రభుత్వం 477 పెట్రోల్ పంపులలో కొత్త వ్యవస్థను ఏర్పాటు చేయబోతోంది. ఈ వ్యవస్థ సహాయంతో వాహనాల వయస్సుకు సంబంధించిన డేటా అందుబాటులో ఉంటుంది. మీ వాహనం నిర్దేశించిన పరిమితి కంటే పాతదైతే, దానికి పెట్రోల్/డీజిల్‌ను వేయించుకోలేరని గుర్తించుకోండి.



# ఒక్క అడుగు..15 బావులకు జీవం పోసింది.


ఆమె ఓ ఆర్కిటెక్ట్..ఆర్కిటెక్ట్ అనగానే మనకు గుర్తొచ్చేది భవనాలు, పెద్ద పెద్ద బిల్డింగ్స్, ఫామ్‌హౌజ్‌లు.. కానీ ఇక్కడ ఓ ఆర్కిటెక్ట్‌కు వచ్చిన ఆలోచన భూగర్భంలో కూరుకుపోయిన బావులకు ప్రాణాలు పోసింది..మూగ జీవాల గొంతు తడిపింది. నీటి కోసం కోసం కిలోమీటర్లు నడిచివెళ్లే మహిళల భారాన్ని తగ్గించింది. ఆమె వేసిన ఈ ఒక్క అడుగు 15 బావులకు జీవం పోసింది.
%తమిళనాడు దిండుక్కల్ జిల్లాలోని చిన్నాళంపట్టి గ్రామానికి చెందిన మధు మంజరి ఓ ఆర్కిటెక్ట్..ఆమె కూడా అందరిలానే సిటీలో జాబ్ చేస్తూ పెద్ద పెద్ద బంగ్లాలు, ఫామ్‌హౌజ్‌లను డిజైన్ చేసేది. మూడేళ్లపాటు ఓ ఆర్కిటెక్టర్ సంస్థలో ఉంద్యోగం చేసింది. మంచి జీతం, సిటీ కల్చర్ ఇలా మంచి లైఫ్ లీడ్ చేసింది.అంతా బాగానే ఉన్న ఎక్కడో ఏదో ఓ అసంతృప్తి. అప్పుడే ఆమె మనస్సు అక్కడ లేదని గ్రహించింది. ఆర్కిటెక్చర్ సంస్థలో పనిచేస్తున్నప్పుడు వాళ్లకు ఓ ప్రాజెక్టు వచ్చింది. అదే హైదరాబాద్‌లోని మెట్లబావిని పునరుద్ధరించడం. ఎన్నో ఏళ్లనుంచి పాడుపడిపోయిన ఈ మెట్లబావిని వీళ్లు అద్భుతంగా పునరుద్ధరించారు.అప్పుడే ఆమె పనిచేస్తున్న సంస్థ తమిళనాడులోని కుక్కూ సంస్థతలో భాగమని తెలుసుకుంది. తిరువణ్ణామలై సమీపంలోని సింగరపేటై ఉన్న ఈ సంస్థను సందర్శించింది. ఈ సంస్థ ఇక్కడి స్థానిక పిల్లలకు విద్య నేర్పేందుకు కృషి చేస్తోంది. దీంతో ఆమె తను చేస్తున్న ఉద్యోగాన్ని వదిలి ఆ సంస్థలో చేరింది. అక్కడి ప్రాంతాల్లో నీళ్లు లేక జనాలు ఇబ్బందులు పడుతున్న పరిస్థితిని చూసింది. బిందెడు నీళ్ల కోసం కిలోమీటర్లు నడిచివెళ్లే స్త్రీల భారాన్ని తగ్గించాలనుకుంది. అప్పుడే పాత బావుల్ని పునరుద్ధరిస్తే నీటి సమస్యను తగ్గించొచ్చనే నిర్ణయానికి వచ్చింది. కుక్కూ సంస్థకు చెందిన 15 మంది వాలంటీర్లతో కలిసి పురాతన బావులను పునరుద్ధరించే కార్యక్రమం చేపట్టింది.కానీ ఈమె చేయాలనుకున్న పని అంత సులువుగా కాలేదు..దానికి ఎంతో కష్టపడాల్సి వచ్చింది. పూడుకుపోయిన బావులను పునరుద్ధరిద్దామని వెళ్లిన వీళ్లకు ఎన్నో సమస్యలు ఎదురయ్యాయి. కొన్ని గ్రామాల్లో మూడనమ్మకాల కారణంగా ఎన్నో బావులు నిర్లక్ష్యానికి గురయ్యాయి. అందువల్లే ఆ బావులను బాగు చేద్దామని వెళ్లిన వీళ్లకు కొన్ని గ్రామాల్లో తీవ్రమైన వ్యతిరేకత వచ్చింది. వారికి సాయం చేయడానికి కూడా ఎవరూ ముందుకు రాలేదు. కొన్ని ప్రాంతాల్లో బావులను పునరుద్ధరించడానికి రెండు, మూడు నెలల సమయం పట్టింది. కానీ కొన్ని గ్రామాల్లోని గ్రామస్థులు వాళ్ల ప్రయత్నాన్ని అర్థం చేసుకుని పనుల్లో తలో చేయి వేసేవారు. అలా సహాయం చేసిన వారికి కూలీ డబ్బులిచ్చేవాళ్లు. ఇలా బావులకు అయ్యే ఖర్చు కోసం కుక్కూ సంస్థ తరపున వీరు క్రౌడ్ ఫండింగ్ చేసేవారు. వీళ్లు పునరుద్ధరించే ఒక్కో బావికి సుమారుగా రూ.3లక్షల దాకా ఖర్చు అయ్యేది. ఇలా వీరు రెండేళ్లలో 15కుపైగా బావులను పునరుద్ధరించినట్టు తెలుస్తోంది.అయితే వీరు ఈరోడ్ జిల్లాలో ఉన్న ఒక బావిని పునరుద్ధరించినప్పుడూ ఓ ఆసక్తికరణ సంఘటన చోటుచేసుకుంది. ఈబావి అడవికి దగ్గరగా ఉండడంతో పశువులు, అడవి





జంతువులు ఇక్కడిని నీరు తాగడానికి వస్తుంటాయి. అయితే వాటికి నీళ్లు తాగేందుకు వీలుగా ఉండేలా బావిని నిర్మించాలని అక్కడి గ్రామస్తులు కోరారు. దీంతో వాళ్లు అర్చి లాంటి నిర్మాణంతో బావిని పునరుద్ధరించారు. అయితే వీళ్లు ఆ బావిని ప్రారంభించడానికి ముందురోజు ఓ ఏనుగుల గుంపు వచ్చి అక్కడ నీళ్లు తాగి వెళ్లింది. దీంతో ఏనుగులే ఈ బావిని ప్రారంభించినట్టు అయ్యింది.

# కోల్‌కతాపై పంజాబ్ థ్రిల్లింగ్ విజయం














లక్నో: ఐపీఎల్‌లో చెన్నై సూపర్‌కింగ్స్ వరుస ఓటములకు ఫుల్‌స్టాప్ పడింది. ప్లేఆఫ్స్ రేసులో నిలువాలంటే తప్పక గెలువాల్సిన మ్యాచ్‌లో సత్తాచాటింది. సోమవారం ఉత్కంఠగా సాగిన మ్యాచ్‌లో చెన్నై 5 వికెట్ల తేడాతో లక్నో సూపర్‌జెయింట్స్‌పై విజయం సాధించింది. లక్నో నిర్దేశించిన 167 పరుగుల లక్ష్యాన్ని చెన్నై 5 వికెట్లు కోల్పోయి 19.3 ఓవర్లలో 168 స్కోరు చేసింది. శివమ్ దూబె(37 బంతుల్లో 43 నాటౌట్, 3 ఫోర్లు, 2సిక్సులు), ధోనీ(11బంతుల్లో 26 నాటౌట్, 4ఫోర్లు, సిక్స్) జట్టు విజయంలో కీలకమయ్యారు.బిష్ణోయ్ (2/18) రెండు వికెట్లు తీశాడు. తొలుత టాస్ ఓడి మొదట బ్యాటింగ్ చేసిన లక్నో.. 20 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 166 పరుగులకే పరిమితమైంది. రిషభ్ పంత్ (49 బంతుల్లో 63, 4 ఫోర్లు, 4 సిక్సర్లు) ఈ సీజన్‌తో తొలి అర్ధ సెంచరీతో రాణించగా మిచెల్ మార్ష్ (30) ఫర్వాలేదనిపించాడు. చెన్నై బౌలర్లలో జడేజా (2/24), పతిరాన (2/45) తలా రెండు వికెట్లు తీశారు. వికెట్లు పడకపోయినా నూర్ అహ్మద్.. 4 ఓవర్లలో 13 పరుగులే ఇచ్చి లక్నోను కట్టడి చేశాడు.

చెన్నై పడుతూ లేస్తూ:

స్వల్ప ఛేదనలో లక్నో మాదిరిగానే చెన్నై కూడా తడబడింది. సీఎస్‌కేకు తొలి మ్యాచ్ ఆడిన ఆంధ్ర కుర్రాడు షేక్ రషీద్ (19 బంతుల్లో 27, 6 ఫోర్లు) సాధికారికంగా బ్యాటింగ్ చేశాడు. రచిన్‌తో కలిసి అతడు తొలి వికెట్‌కు 4.5 ఓవర్లలోనే 52 పరుగులు జతచేశాడు. ఈ సీజన్ పవర్ ప్లేలో ఫిఫ్టీ ప్లస్ స్కోరు చేయడం చెన్నైకి ఇది రెండోసారి మాత్రమే. అయితే అవేశ్ ఖాన్ రాకతో చెన్నై వికెట్ల పతనం మొదలైంది.

అతడి 5వ ఓవర్లో రషీద్.. పూరన్‌కు క్యాచ్ ఇవ్వడంతో చెన్నై ఇన్నింగ్స్ తడబడింది. క్రీజులో కుదురుకున్న రచిన్.. మార్క్రమ్ బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగాడు. బిష్ణోయ్ రంగప్రవేశంతో సీఎస్‌కే కష్టాలు రెట్టింపయ్యాయి. బిష్ణోయ్ 13వ ఓవర్‌లో జడేజా(7) పెవిలియన్ చేరగా, ఓవర్ తేడాతో దిగ్వేశ్ బౌలింగ్‌లో విజయ్ శంకర్(9) పెవిలియన్ చేరాడు. దీంతో 111 పరుగులకే చెన్నై 5 వికెట్లు కోల్పోయింది. ఈ దశలో శివమ్ దూబే, కెప్టెన్ ధోనీ..లక్నో బౌలర్లకు ఎదురొడ్డి నిలుస్తూ చెన్నైకి కీలక విజయాన్ని అందించారు.

పంత్ ఆడినా..

స్పిన్నర్లకు సహకరించే ఏకనా పిచ్‌పై లక్నో ఇన్నింగ్స్ పడుతూ లేస్తూ సాగింది. టాపార్డర్ వైఫల్యంతో ఆ జట్టు ఈ సీజన్‌లో అత్యల్ప స్కోరు నమోదు చేసింది. బంతి దొరికితే స్టాండ్స్‌లోకి పంపిస్తూ పవర్ ప్లేలో వీరవిహారం చేసే బ్యాటింగ్ ద్వయం మిచెల్ మార్ష్, నికోలస్ పూరన్ (9 బంతుల్లో 8) సైతం చెన్నై బౌలర్ల ధాటికి నిలువలేకపోయారు. మొదటి ఓవర్‌లోనే ఖలీల్ (1/38).. మార్క్రమ్‌ను ఔట్ చేసి చెన్నైకి తొలి బ్రేక్‌నిచ్చాడు. భీకర ఫామ్‌లో ఉన్న పూరన్‌ను అన్షుల్.. 4వ ఓవర్లో వికెట్ల ముందు దొరకబుచ్చుకున్నాడు. తొలి 6 ఓవర్లలో లక్నో స్కోరు 42/2 మాత్రమే. పూరన్ స్థానంలో బ్యాటింగ్‌కు వచ్చిన పంత్.. ఓవర్టన్ బౌలింగ్‌లో సిక్సర్‌తో జట్టు స్కోరును 50 పరుగుల మార్కును దాటించాడు. క్రీజులో నిలదొక్కుకునేందుకు తంటాలు పడ్డ మార్ష్‌ను.. 10వ ఓవర్లో జడ్డూ క్లీన్‌బౌల్డ్ చేశాడు. ఓ బౌండరీ, రెండు సిక్సర్లతో ధాటిగా ఆడిన బదోని (22).. జడేజా బౌలింగ్‌లో ముందుకొచ్చి ఆడేందుకు యత్నించగా ధోనీ స్టంపౌట్‌తో అతడి ఇన్నింగ్స్ ముగిసింది. స్పిన్నర్ల రాకతో లక్నోకు పరుగుల రాక మందగించింది. ముఖ్యంగా నూర్ అహ్మద్ బౌలింగ్‌లో పంత్ తంటాలు పడ్డాడు. 39 బంతుల్లో 40 పరుగులు చేసిన పంత్.. ఆ తర్వాత పతిరాన బౌలింగ్‌లో గేర్ మార్చి 2 సిక్సర్లు బాది ఈ సీజన్‌లో తొలి అర్ధ శతకాన్ని నమోదుచేశాడు. ఆఖర్లో సమద్ (20) రెండు భారీ సిక్సర్లు కొట్టాడు. పతిరాన వేసిన ఆఖరి ఓవర్లో మూడు వికెట్లు పడటంతో లక్నో తక్కువ స్కోరుకే పరిమితమైంది.

1 .ఐపీఎల్‌లో అత్యధిక(201) ఔట్లలో భాగమైనవారిలో చెన్నై వికెట్‌కీపర్ ధోనీ అగ్రస్థానంలో ఉన్నాడు. కార్తీక్(182), డివిలీర్స్(126), ఉతప్ప(124) ఆ తర్వాత ఉన్నారు.

సంక్షిప్త స్కోర్లు

లక్నో: 20 ఓవర్లలో 166/7 (పంత్ 63, మార్ష్ 30, జడేజా 2/24, పతిరాన 2/45)

చెన్నై: 19.3 ఓవర్లలో 168/5(దూబే 43 నాటౌట్, రవీంద్ర 37, బిష్ణోయ్ 2/18, దిగ్వేశ్ 1/23)

నోట్: జ- జట్టు, మ్యా. మ్యాచ్, గె-గెలుపు, ఓ-ఓటమి, పా-పాయింట్లు, ర.రే-రన్‌రేట్

## పాయింట్ల పట్టిక

| జ | మ్యా | గె | ఓ | పా | ర.రే |
|---|---|---|---|---|---|
| గుజరాత్ | 6 | 4 | 2 | 8 | 1.08 |
| ఢిల్లీ | 5 | 4 | 1 | 8 | 0.89 |
| బెంగళూరు | 6 | 4 | 2 | 8 | 0.67 |
| లక్నో | 7 | 4 | 3 | 8 | 0.08 |
| కోల్‌కతా | 6 | 3 | 3 | 6 | 0.80 |
| కోల్‌కతా | 6 | 3 | 3 | 6 | 0.80 |
| పంజాబ్ | 5 | 3 | 2 | 6 | 0.06 |
| ముంబై | 6 | 2 | 4 | 4 | 0.10 |
| రాజస్థాన్ | 6 | 2 | 4 | 4 | -0.83 |
| హైదరాబాద్ | 6 | 2 | 4 | 4 | -1.24 |
| చెన్నై | 7 | 2 | 5 | 4 | -1.27 |

సత్యమేవ జయతే


# ప్రపంచంలో అతి పెద్ద శరణార్థి శిబిరంపై ట్రంప్ నిర్ణయాల ప్రభావం ఎలా ఉందంటే...











"ఆ రోజు, మా ఊరి మీద విపరీతంగా బాంబులు వేశారు. బాంబు శకలం ఒకటి నా మూడేళ్ల కొడుకు తొడలో గుచ్చుకుంది. స్పృహ కోల్పోయాడు. వాడిని డాక్టర్ దగ్గరికి తీసుకెళ్లలేకపోయాము. గాయాలను ఆకులతో కప్పి, చుట్టూ బట్ట చుట్టాము. ఆ తర్వాత సరిహద్దుల్ని దాటి బంగ్లాదేశ్‌లోకి వచ్చాం. ఇక్కడే వైద్యం అందింది"మాటలలో నిస్సహాయత, ఆవేదనను వ్యక్త పరుస్తూ, తన కుమారుడికి ప్రాణాంతకంగా మారిన బాంబు శకలం ఫోటోను బీబీసీకి చూపించారు ఇస్మత్ అరా.ఆమెతో పాటు లక్షల మంది శరణార్థులు బంగ్లాదేశ్‌లోని కాక్సస్ బజార్‌లో వెదురు బొంగులు, టార్పాలిన్ పట్టాలతో వేసిన తాత్కాలిక టెంట్లలో జీవిస్తున్నారు.ఏడు నెలల కిందట, మియన్మార్‌లోని మౌంగ్డా ప్రాంతంలో ఉన్న సొంత ఇంటిని వదిలేసి ఇస్మత్ అరా తన కుటుంబంతో సహా బంగ్లాదేశ్‌కు పారిపోవాల్సి వచ్చింది.ప్రపంచంలో ఎక్కువగా హింసను ఎదుర్కొంటున్నారని ఐక్యరాజ్య సమితి చెబుతున్న రోహింజ్యా కమ్యూనిటీకి చెందినవారు ఇస్మత్ అరా. ఈ కమ్యూనిటీలో ఎక్కువమంది ముస్లింలు.ఆమె ప్రస్తుతం కాక్సస్ బజారులో ఏర్పాటు చేసిన 34 క్యాంపుల్లోని ఓ క్యాంపులో ఉంటున్నారు.బంగ్లాదేశ్‌లోని ఈ ప్రాంతం పది లక్షల మందికి పైగా శరణార్థులకు ఆశ్రయం ఇస్తోంది. ఇది ప్రపంచంలోనే అతి పెద్ద శరణార్థి శిబిరమని ఐక్యరాజ్యసమితి చెబుతోంది.2021లో సైన్యం మియన్మార్‌లో అధికారాన్ని చేపట్టింది. ఆ తర్వాత దేశంలో అంతర్యుద్ధం మొదలైంది. వాస్తవానికి రఖైన్ రాష్ట్రంలోని రోహింజ్యాలు కొన్ని దశాబ్దాలుగా అణచివేత, హింసను ఎదుర్కొంటున్నారు.2016 అక్టోబర్‌లో 'అరాకన్ రోహింజ్యా సాల్వేషన్ ఆర్మీ' పేరుతో ఏర్పాటైన ఒక టెర్రరిస్టు గ్రూపు, ఈ ప్రాంతంలోని కొన్ని పోలీస్ కేంద్రాల మీద దాడి చేసింది. 9 మంది అధికారులను చంపేసింది.దీనికి స్పందించిన సైన్యం ప్రతీకార చర్యలకు దిగింది. ఈ సమయంలో మియన్మార్ సైన్యం హత్యలు, అత్యాచారాలు, చిత్రహింసలకు పాల్పడిందనే ఆరోపణలు వచ్చాయి. తాము తీవ్రవాదుల్ని లక్ష్యంగా చేసుకున్నామని, పౌరులను కాదని సైన్యం వివరణ ఇచ్చింది.

దీని ఫలితంగా 2017 ఆగస్టులో మియన్మార్‌లో దాదాపు 700 మంది రోహింజ్యా ముస్లింలు తీవ్ర హింసను ఎదుర్కొన్నారు. దీనిని భరించలేని పరిస్థితుల్లో బంగ్లాదేశ్‌కు పారిపోయారు. ఆ వలస ఇప్పటికీ కొనసాగుతోంది.సరిహద్దుల్లో ఉన్న మియన్మార్ రాష్ట్రం రఖైన్ నుంచి ఇప్పటికీ వేలమంది బోర్డర్ దాటి బంగ్లాదేశ్‌లోకి వస్తున్నారు. రెండు దేశాల మధ్య ఉన్న నఫ్ నది, కొన్నిసార్లు సముద్ర మార్గాల్లో చిన్న పడవల మీద ప్రయాణిస్తూ, మరి కొందరు అడవుల్లో ప్రమాదకరమైన మార్గాల గుండా ప్రయాణిస్తూ బంగ్లాదేశ్ చేరుకుంటున్నారు.మీద దాడి 'జాతి హననం' అని ఐక్యరాజ్య సమితి అభివర్ణించింది.

ఈ సంఘటనలపై విచారణ తర్వాత, మియన్మార్ సైనిక జనరల్, అప్పటి అధ్యక్షుడు మిన్ ఆంగ్ హ్లైయింగ్ మీద అరెస్ట్ వారెంట్ జారీ చేయాలని అంతర్జాతీయ నేర న్యాయ స్థానం ప్రాసిక్యూషన్ కోరింది. రోహింజ్యాల మీద జరిగిన దాడులకు ఆయనే బాధ్యుడని విచారణలో తేలింది.

గతేడాది కూడా 60వేల మంది రోహింజ్యాలు బంగ్లాదేశ్‌లో ఆశ్రయం పొందారని బంగ్లాదేశ్ ప్రభుత్వ అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.ఈ క్యాంపుల్లో ప్రతీ ఏటా 30వేల మంది పుడుతున్నారని, కాక్సస్ బజారులో శరణార్థుల సంఖ్య ఏటేటా పెరుగుతోందని నిపుణులు చెబుతున్నారు.రోహింజ్యా శరణార్థులు బంగ్లాదేశ్‌లో పని లేదా ఉద్యోగం చేసేందుకు స్థానిక చట్టాలు అంగీకరించవు. అంతే కాకుండా వాళ్లు విద్య, వైద్యం కోసం క్యాంపుల్ని వదిలి వెళ్లడానికి అవకాశం లేదు.

ఆహారం, దుస్తులు, భవన నిర్మాణ సామగ్రి, వైద్య సేవలు, స్కూళ్లు ఇలా అన్నింటికీ స్వచ్ఛంద సంస్థలు ఇచ్చే విరాళాల మీదనే శరణార్థులు ఆధారపడాలి.డోనల్డ్ ట్రంప్ రెండోసారి అమెరికా అధ్యక్షుడైన తర్వాత యూఎస్ ఎయిడ్ ద్వారా ఇస్తున్న నిధులను నిలిపేశారు. దీంతో శరణార్థుల పరిస్థితి మరింత క్షీణించింది. 2017 నుంచి కాక్సస్ బజారులో పిల్లల్లో పోషకాహార లోపం చాలా తీవ్రంగా ఉందని ఐక్యరాజ్య సమితి బాలల నిధి సంస్థ తెలిపింది.తమకు నిధులు అందడం లేదని, అందుకే రోహింజ్యా క్యాంపులకు ఇస్తున్న ఆహార సరఫరాలను సగానికి తగ్గించామని, శరణార్థులకు ఆహారం అందించేందుకు ఐక్యరాజ్యసమితి ఏర్పాటు చేసిన వరల్డ్ ఫుడ్ ప్రోగ్రామ్ వెల్లడించింది.శరణార్థుల కనీస అవసరాలకు సరిపడా వస్తువుల్ని సరఫరా చేస్తున్న అనేక సంస్థల కార్యక్రమాలు ఆగిపోవడాన్ని బీబీసీ గుర్తించింది.మూత పడ్డ వైద్య కేంద్రాలు, దూరం వెళ్లాలంటే డబ్బుల్లేవుకాక్సస్ బజారుకు దక్షిణంవైపు 80 కిలోమీటర్ల అవతల ఉన్న టెక్నాఫ్ ప్రాంతంలో 12 ఏళ్ల అన్వర్ సదేఖ్‌ను ది.ఆ బాలుడు నడవడానికి చాలా ఇబ్బంది పడుతున్నారు. అంతేకాదు. మాట్లాడలేడు. వినపడదు కూడా.2017లో 9 మంది సభ్యులున్న ఆయన కుటుంబం మియన్మార్ నుంచి బంగ్లాదేశ్ వచ్చింది.వాళ్లందరూ గుడారాల్లోనే నివసిస్తున్నారు. అందులో కేవలం బల్బులు మాత్రమే ఉన్నాయి. ఫ్యాన్లుగానీ, మరుగుదొడ్డి వసతిగానీ లేదు. అక్కడ నాలుగు కుటుంబాలు ఒకే మరుగుదొడ్డిని వాడుకుంటున్నాయి." ఇంతకు ముందు ఇక్కడ మా పరిస్థితి కొంత మెరుగ్గా ఉండేది. మా అబ్బాయికి వైద్యం అందేది. కొన్ని రోజుల కిందట మా పిల్లాడిని డాక్టర్ దగ్గరకు తీసుకెళ్లినప్పుడు క్లినిక్ మూసేసి ఉంది. నెల రోజులైంది, ఇంకా తెరవలేదు. ఏం చేయాలో అర్థం కావడం లేదు." అని అన్వర్ తల్లి ఫాతిమా అక్తర్ చెప్పారు.హ్యాండీకాప్ ఇంటర్నేషనల్ నిర్వహిస్తున్న ఈ క్లినిక్‌కు తాళం వేసి ఉండటాన్ని బీబీసీ గుర్తించింది. అమెరికా ప్రభుత్వం నిధులు నిలిపివేయడం వల్ల తాము సర్వీసులను అందించలేకపోతున్నామని క్లినిక్ తలుపు మీద ఒక నోటీసు అంటించారు.

"స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధి ఒకరు క్యాంపులో ఉన్న నాలాంటి గర్భవతుల్ని తరచుగా వచ్చి చూసేవారు. మమ్మల్ని వైద్య కేంద్రానికి తీసుకెళ్లేవారు. అయితే నెల రోజుల నుంచి ఎవరూ రాలేదు. ఇప్పుడు వైద్యం కోసం మేము చాలా దూరం వెళ్లాల్సి వస్తోంది. మా దగ్గర డబ్బుల్లేవు. ఈ దేశం గురించి మాకు ఏమీ తెలియదు." అని సిన్వర్ అనే మహిళ చెప్పారు.ఆహార సరఫరాతో పాటు ఇతర సేవల్లోనూ కోత పడిందని క్యాంప్ నాయకుడు మొహమ్మద్ నూర్ అన్నారు."ప్రతి శీతాకాలంలో మాకు వేడినిచ్చే దుస్తులు అందేవి. రంజాన్ పండక్కి ఆహారం వచ్చేది. ఈసారి ఏమీ రాలేదు. అంతకు ముందు కూడా ఆహారం పరిమితంగానే అందేది. అదిప్పుడు ఇంకా తగ్గింది. మాకు మాస్కులు, శానిటైజర్లు, మందులు వచ్చేవి. క్యాంపుల్లో డయేరియా కేసులు ఎక్కువగా నమోదవుతుంటాయి. ఈ ఏడాది మాకు ఏమీ రాలేదు" అని ఆయన చెప్పారు.ఫొటో క్యాప్షన్,రోహింజ్యాల మీద దాడి 'జాతి హననం' అని ఐక్యరాజ్య సమితి అభివర్ణించింది.దీనికి పరిష్కారం ఉందా?ఈ విషయం తెలుసుకునేందుకు, బీబీసీ డేవిడ్ బుగ్డెన్‌ను కలిసింది. ఆయన కాక్సస్ బజార్‌లోని క్యాంపులు, వందకు పైగా ఎన్జీవో ప్రోగ్రామ్‌లకు సమన్వయకర్త. రోహింజ్యా రెఫ్యూజీ రెస్పాన్స్ బంగ్లాదేశ్ అనే సంస్థను నడుపుతున్నారు.ఇక్కడ అనేక సమస్యలు ఉన్నాయని ఆయన అంగీకరించారు."నిధులు తగ్గిపోవడం, అనేక సేవలపై ప్రభావం చూపించింది. వచ్చే ఏడాది మాకు వచ్చే నిధులు ఇంకా తగ్గిపోతాయి. ఇదిలాగే కొనసాగితే శరణార్థుల అవసరాలు, అందుకు అవసరమైన నిధుల మధ్య గ్యాప్ బాగా పెరుగుతుంది" అని ఆయన చెప్పారు."ప్రజల్లో అసహనం పెరిగితే వారు అనూహ్య నిర్ణయాలు తీసుకుంటారు. వాళ్లు ఇక్కడ నుంచి మరెక్కడికైనా వలస వెళ్లవచ్చు. భద్రత, నేరాలకు సంబంధించిన పరిస్థితులు అదుపు తప్పవచ్చు" అని డేవిడ్ చెప్పారు.

ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ఆంటోనియో గ్యుటెరస్ కొన్ని రోజుల కిందట కాక్సస్ బజారును సందర్శించారు. ఆహార సరఫరాల్లో కోతపై స్పందిస్తూ ఇది ఎంత మాత్రం ఆమోదనీయం కాదన్నారు.

"ఈ ఏడాది శరణార్థులకు సాయం అందించాలంటే 93 కోట్ల అమెరికన్ డాలర్ల( సుమారు రూ. 8 వేలకోట్ల) సాయం అవసరం. ఆ నిధుల కోసం మేము త్వరలో ప్రపంచ దేశాలను అభ్యర్థిస్తాం. మేము అడిగితే 60 నుంచి 70శాతం నిధులు వస్తాయి. అయితే ఈ ఏడాది మాకు అంతగా నిధులు అందకపోవచ్చు." అని డేవిడ్ బుగ్డెన్ చెప్పారు.2023లో డేవిడ్‌కు సంబంధించిన సంస్థ 91 కోట్ల అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 7800 కోట్లు) నిధుల కోసం విజ్ఞప్తి చేసింది. ఆ సంస్థకు 57 కోట్ల అమెరికన్ డాలర్ల (సుమారు రూ. 4900) సాయం అందింది. అంతకు ముందు ఏడాది 56 కోట్ల డాలర్లు(సుమారు రూ. 4800 కోట్లు) అందాయి.

అమెరికా ప్రభుత్వ సంస్థ యూఎస్ ఏజన్సీ ఫర్ ఇంటర్నేషనల్ డెవలప్‌మెంట్ (యూఎస్ ఎయిడ్) అందిస్తున్న సాయంతో కాక్సస్ బజారులో అనేక సహాయ కార్యక్రమాలు చేపట్టారు. ట్రంప్ అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ ప్రోగ్రామ్‌లకు అందిస్తున్న నిధులను2024లో రోహింజ్యా శరణార్థులకు అందిన ఆర్థిక సాయం 54.5 కోట్ల డాలర్ల (సుమారు రూ. 4650 కోట్లు)లో 30 కోట్ల డాలర్లు( సుమారు రూ. 2580 కోట్లు ) అమెరికా నుంచే వచ్చాయి.2023లో అమెరికా 24 కోట్ల డాలర్ల( సుమారు 2000 కోట్లు) సాయం అందించింది. అయితే ప్రస్తుతం అమెరికా సాయం అందుతుందా, ఒకవేళ అందితే అది ఎంత వరకు అనే దానిపై సందిగ్ధత ఏర్పడింది."ఈ అంశంలో అమెరికా సహకారం కొనసాగుతుందని ఆశిస్తున్నాను. జపాన్, యూరోపియన్ యూనియన్ దేశాలతో చర్చలు జరుపుతున్నాంరోహింజ్యాలకు అధికంగా సాయం అందిస్తున్న దేశాల జాబితాలో భారత్ లేదు. 2017లో ఆపరేషన్ ఇన్సానియత్ కింద భారత ప్రభుత్వం బంగ్లాదేశ్‌లోని శరణార్థుల కోసం కొంత సహాయ సామగ్రి పంపించింది.2019లో మియన్మార్‌లోని రఖైన్ రాష్ట్రంలో 250 గృహాలను నిర్మించింది. రోహింజ్యా శరణార్థులను బంగ్లాదేశ్ నుంచి మియన్మార్ పంపించాలని భారత్ పదే పదే చెబుతోంది. అనేక మంది శరణార్థులను బీబీసీ ఇదే విషయమై ప్రశ్నించింది. అందరూ తాము వెళ్లిపోవాలని అనుకుంటున్నట్లు చెప్పారు. అయితే, బంగ్లాదేశ్ ప్రభుత్వం చెబుతున్నదాని ప్రకారం చూస్తే మియన్మార్ నుంచి బంగ్లాదేశ్‌కు వలసలు ప్రారంభమైన 2017 నుంచి ఒక్క శరణార్థి కూడా వెనక్కి వెళ్లలేదు."కొన్నేళ్లుగా, మేము అన్ని పరిశీలించిన తర్వాత 8 లక్షల మంది శరణార్థులకు సంబంధించిన సమాచారం మియన్మార్ ప్రభుత్వానికి అందించాం. మియన్మార్ ప్రభుత్వ ప్రతినిధులు కూడా ఇక్కడకు వచ్చి పరిశీలించారు. రోహింజ్యాల నాయకులు కూడా అక్కడకు వెళ్లి వచ్చారు. అయితే ఇంత వరకు ఎలాంటి ఒప్పందం కుదరలేదు" అని బంగ్లాదేశ్ రెఫ్యూజీ రిలీఫ్ అండ్ రిఫార్షియేషన్ కమిషన్ అదనపు కమిషనర్ మొహమ్మద్ షంసుద్ డోజా చెప్పారు."శరణార్థులు స్వచ్ఛందంగా మియన్మార్ వెళ్లాలని మేము కోరుకుంటున్నాం. ప్రస్తుతం రఖైన్ రాష్ట్రంలో హింస, అంతర్యుద్ధం కొనసాగుతున్నాయి. అందుకే వాళ్లను ఇప్పుడు వెనక్కి పంపించడం సరికాదని భావిస్తున్నాం" అని షఫికుల్ ఆలంరోహింజ్యాల మారణహోమం ఆరోపణలు అవాస్తవం.. అంతర్జాతీయ ఫొటో క్యాప్షన్,ఎలాంటి సాయం అందకపోవడంతో ఎన్జీవో ఆఫీసుకు తాళం వేశారు.రోహింజ్యాలు మియన్మార్‌లో నివసించే ఒక ముస్లిం తెగకు చెందిన ప్రజలు. మియన్మార్‌లోని ముస్లింలలో అత్యధిక జనాభా వీరిదే. 2017 ప్రారంభంలో ఆ దేశంలో వీరి సంఖ్య 10 లక్షలు ఉండేది. వీరిలో అత్యధికులు రఖైన్ రాష్ట్రంలో నివసించేవారు.వీరికి ప్రత్యేకమైన భాష, సంస్కృతి ఉంది. వీరిని అరబ్ వ్యాపారుల వారసులుగా చెబుతుంటారు.కానీ, బౌద్ధుల ఆధిపత్యం ఉన్న మియన్మార్ ప్రభుత్వం రోహింజ్యాలను ఆ దేశ పౌరులుగా గుర్తించడం లేదు. 2014 జనాభా లెక్కల సమయంలో వీరిని పరిగణనలోకి తీసుకోలేదు. ఫొటో క్యాప్షన్,మియన్మార్ నుంచి బంగ్లాదేశ్‌కు వలసలు ప్రారంభమైన 2017 నుంచి ఒక్క శరణార్థి కూడా వెనక్కి వెళ్లలేదు.అధికారిక లెక్కల కంటే ఎక్కువ సంఖ్య అని అంచనా1970ల నుంచి రోహింజ్యాలు ఆసియాలోని వివిధ దేశాల్లో చెప్పుకోదగ్గ స్థాయిలో విస్తరించారు. అధికారిక లెక్కల కంటే వారి సంఖ్య ఎప్పుడూ ఎక్కువేనన్నది ఒక అంచనా.తాజా సంక్షోభానికి ముందునుంచే గత కొన్నేళ్లుగా వీరు మియన్మార్‌లో చెలరేగుతున్న మత హింస, భద్రతా దళాల దాడుల నుంచి తప్పించుకోవడానికి గాను ఆ దేశాన్ని వీడడం మొదలుపెట్టారు